www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ప్రకాశం

ఆదివారం 27, ఆగస్టు 2017



ఒంగోలులోని బధిరుల పాఠశాల సమీపంలో కాగితాలతో తయారు చేసిన గణనాథుడు

గణపతి బప్పా మోరియా

- ఘనంగా వినాయక చవితి వేడుకలు
- వాడవాడలా విగ్రహాల ఏర్పాటు
- విభిన్న రూపాల్లో ఆకట్టుకున్న ఆదిదేవుడు

వినాయక చవితిని జిల్లా వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసి వివిధ రూపాల్లో గణనాథుడి ప్రతిమలు నెలకొల్పి పూజలు చేశారు. గతానికి భిన్నంగా ఈ సారి పర్యావరణానికి ప్రాధాన్యం ఇస్తూ తయారు చేసిన విగ్రహాల ఏర్పాటుకు ఆసక్తి చూపారు. : వివరాలు లోపలి పేజీల్లో..



ఒంగోలులోని జక్రయ్య ఆసుపత్రి వద్ద బుట్టలు, చాటలు, విసన కర్రలతో ఏర్పాటు చేసిన వినాయకుడు

పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ఈదర రాజీనామా





- ఆర్‌సీఎస్ వేధింపులపై ఆరోపణలు
- మంత్రులు ఆదినారాయణరెడ్డి, రాఘవరావుకు లేఖలు
- టీడీపీ వర్గీయుల విస్మయం
- సమాచార సేకరణలో గూఢచార శాఖ
- మోహన్‌తో మాట్లాడేందుకు ఎమ్మెల్యే ఆమంచి ప్రయత్నం
- విషయాన్ని పరిశీలిస్తామన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు దామచర్ల

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (పీడీసీసీబీ) చైర్మన్ ఈదర మోహన్‌బాబు తన పదవికి రాజీనామా చేశారు. ఆ మేరకు శనివారం మధ్యాహ్నం రాష్ట్ర సహకార శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి, జిల్లాకు చెందిన అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావులకు లేఖలు పంపారు. బ్యాంకుపై రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ (ఆర్‌సీఎస్) వేధింపులకు నిరసనగా తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ నాయకులు విస్మయానికి గురయ్యారు. కొందరు శాసనసభ్యులు మోహన్‌కు అండగా నిలవాలని నిర్ణయించుకోగా, అసలేం జరిగిందన్న విషయమై సమాచార సేకరణకు గూఢచార శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఆమేరకు వారు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో మాట్లాడినట్లు తెలిసింది.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 2013లో మోహన్ పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో చక్రం తిప్పిన చీరాల శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్, కనిగిరి ఎమ్మెల్యేగా ఉన్న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా పలువురు నాయకులు మోహన్‌కు తోడ్పాటునిచ్చారు. మోహన్ చైర్మన్ అయ్యే సమయానికి బ్యాంకు సుమారు రూ. 25 కోట్ల మేర అప్పుల్లో

మిగతా 15వ పేజీలో

సాగుకు ఊతం



అద్దంకి సమీపంలో వరినాట్లు వేస్తున్న కూలీలు

గుండ్లకమ్మలో నీటి ప్రవాహం

- రెండు రోజుల్లో 50మి.మీ వర్షపాతం
- ఈ ఏడాదిలో ఇదే అధికం
- గుండ్లకమ్మతోపాటు, పలు వనరుల్లో నీటి ప్రవాహం
- పర్చూరు ప్రాంతంలో పంట పొలాల్లోకి నీరు

15 లో

జిల్లావ్యాప్తంగా గురు, శుక్రవారాల్లో కురిసిన భారీ వర్షం ఊరటనిచ్చింది. పంటల సాగుకు ఊతం ఇవ్వడంతోపాటు, ఇప్పటికే వేసిన పైర్లకు మేలు చేకూర్చింది. అదేసమయంలో నీటి వనరులకు జలకళ తెచ్చింది. గుండ్లకమ్మలో ఏడాది తర్వాత ప్రవాహం కన్పించగా, పలు చెరువులు, కుంటలు, వాగుల్లో నీరు చేరింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 107 మి.మీ, కాగా ఇప్పటి వరకు 169.9 మి.మీ నమోదైంది. గురు, శుక్రవారాల్లోనే 50.5 మి.మీ కురిసింది. రెండు రోజుల వ్యవధిలో జిల్లాలో ఇంత సగటు వర్షపాతం నమోదు కావడం ఇటీవల కాలంలో ఇదే ప్రథమం. దీంతో కంది, పత్తి, మినుము, మిర్చి, మొక్కజొన్న, ఆముదం ఇతరత్రా పంటల సాగు ఊపందుకునే అవకాశం ఉంది.



అమ్మకానికి ఐటీడీఏ ఉద్యోగాలు

- ఒక్కో పోస్టుకు రూ. 2లక్షల వరకూ బేరం
- ఉన్నతాధికారులకు ఫిర్యాదుతో నిలిచిపోయిన నియామకాలు

16 లో

తెలుగు తేజానికి ఘన స్వాగతం





ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ

బాణసంచా గోదాంలో పేలుళ్లు

- ఎగసిన మంటలు... రూ. 45 లక్షలు నష్టం అంచనా
- పూర్తిస్థాయిలో దెబ్బతిన్న రెండంతస్తుల భవనం
- మొరాయించిన అగ్నిమాపక వాహనం


తగలబడుతున్న బాణసంచా గోదాం


పేలుళ్ళ ధాటికి రోడ్డు అవతల పడిన షట్టర్లు

పామూరు : బాణసంచా నిల్వచేసిన గోదాంలో పేలుళ్ల ధాటికి మంటలు ఎగిశాయి. రెండంతస్థుల భవనం పూర్తిగా దెబ్బతిని సుమారు రూ. 45లక్షలు నష్టం జరిగింది. ఈ సంఘటన శుక్రవారం పామూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం స్థానిక సత్య ట్రేడర్స్‌కు చెందిన టపాకాయల గోడౌన్ జాతీయ రహదారి బైపాసురోడ్డులో ఉంది. వినాయక చవితి పండుగ సందర్భంగా పెద్దమొత్తంలో మందుగుండు, బాణసంచా సరుకును గోదాంలో నిల్వచేశారు. వినాయచవితి కావడంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు గణపతి విగ్రహాలతోపాటు, బాణా సంచాలను కొనుగోలు చేస్తారని ఆశపడిన ట్రేడర్స్ నిర్వాహకుడు గోడౌన్‌కు ముందువైపు ఉన్న స్థానిక సర్పంచ్ డీవి మనోహర్ సంబంధించిన రెండంతస్థుల కాంప్లెక్స్ కిందిభాగంలో వరుస మూడు గదులను బాడుగలకు తీసుకున్నాడు. సుమారు రూ.10లక్షలు విలువ కలిగిన బాణసంచాను నిల్వచేశారు. శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటు కొని పేలుళ్ళు ప్రారంభం అయ్యాయని కాంప్లెక్స్ ముందుభాగం చిన్న బడ్డి కొట్టు పెట్టుకున్న సత్యం తెలిపాడు. పేలుళ్ల ఉధృతికి మంటలు ఎగిసిపడ్డాయి. సుమారు గంటపాటు పేలుళ్ళు జరగటంతో వాటి ధాటికి కాంప్లెక్స్ ఉన్న షట్టర్లు, కిటికీలు తునాతునకలై రోడ్డుపైకి ఎగిరిపడ్డాయి. ఆదృష్టవశాత్తు పేలుళ్ల సమయంలో రోడ్డుపై వాహనాల రాకపోకలు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సీఐ ఎం. రాజేష్‌కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లారు. ట్రాఫిక్‌ను నియంత్రించి ట్రాక్టర్ ట్యాంకర్ల సహాయంతో నీటిని తెప్పించి మంటలను అదుపుచేసే చర్యలు చేపట్టారు. కనిగిరి నుంచి ఆలస్యంగా వచ్చిన అగ్నిమాపక వాహనం మొరాయించడం మంటలు అదుపుచేసే పనుల్లో జాప్యం జరిగింది. బాణసంచా పేలుళ్ల ధాటికి భవనం పూర్తిగా తగులబడింది. మంటల ఉధృతికి గోడలన్నీ కూలిపోగా కేవలం పిల్లర్లపై భవనం నిలిచి ఉంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

వేటపాలెంలో చిల్లర దొంగల హల్‌చల్

- వారం రోజుల్లో నాలుగు చోట్ల దొంగతనాలు
- పట్టించుకోని పోలీసులు

వేటపాలెం: వేటపాలెంలో పది రోజులుగా రాత్రివేళల్లో చిల్లర దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. వేటపాలెం ఎస్సై అవినీతి ఆరోపణలతో సస్పెండ్ కాగా అప్పటి నుండి ఎస్సై,రూరల్ సీఐ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈపురుపాలెం ఎస్సై ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇదే అసరాగా చిల్లర దొంగలు రెచ్చిపోతున్నారు. పది రోజుల కింద రైల్వే స్టేషన్ రోడ్డులో చిల్లర కొట్టులో దొంగతనం జరిగింది. కొట్టు యజమాని పిర్యాదు చేశారు. రెండు రోజుల క్రిందట నిత్యం రద్దీగా ఉండే గడియార స్థంభం సెంటర్‌లో గల హోటల్‌లో దుండగులు వెనక వైపు తలుపులు పగల గొట్టి లోనికి వెల్ల కొత్త డబ్బు, సామాన్లు దొంగిలించుకెళారు. అదే సెంటర్‌లో మా ర్కెట్ రోడ్డులో గల మరొక బడ్డి కొట్టులో దొంగతం జరిగింది కొట్ట తలుపులు పగలగొట్టి అందులోని నగదు దోచుకెళ్లారు. గడియార స్థంభం సెంటర్‌లో పోలీస్‌లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినపటికి సెంటర్‌లోని చిల్లర దొంగలు దొంగతనాలకు పాల్ప డుతున్నారంటే గ్రామంలో ప్రజలు భయాందో ళ నకు గురవుతున్నారు. వారం రోజుల వ్యవధిలో గ్రామంలో ప్రధాన సెంటర్స్‌లో నాలుగు దొంగ తనాలు జరిగాయి. బాదితులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పిర్యాదులు కాగితాలకే పరిమితం అయ్యాయని బాదితుల ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. దొంగ తనాలు విషయం స్థానిక పోలిసులు కేసులు నమోదు చేయకుండా ఉన్నత అదికారులు దృష్టికి తీసుకెళ్లకుండా జాగ్రత్త పడుతున్నారనే అరోపణలు వినిప్తిసున్నాయి. రాత్రివేళ్లల్లో బీట్‌లు తగ్గించి వేయడంతో దొంగలకు మంచి అవకాశంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్‌ఐ లేని లోటు కనిపిస్తోందని చర్చించుకుంటున్నారు.

జీడిపప్పు షాపులో చోరీకి యత్నం

వేటపాలెం ఓన్‌వేరోడ్డులో మహాలక్ష్మమ్మ చెట్టు దగ్గరలోగల పద్మనాబుని వెంకట నరసింహారావు జీడిపప్పు షాపులో శుక్రవారం అర్ధరాత్రి దుండగులు చోరీకి యత్నించారు. షాపు ముందుగల కిటికి చువ్వలువంచి కర్ర సహాయంతో నగదు బాక్సును బయటికి లాగారు. గతంలో ఇదే షాపులో చోరీకి యత్నించి విఫలమయ్యారు. షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వాసేపల్లిపాడులో మహిళ ఆత్మహత్య

వాసేపల్లిపాడు(టంగుటూరు):మండలంలోని వాసేపల్లిపాడులో మైలవరపు సుబ్బులు(55)శుక్రవారం ఉదయం ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. రిమ్స్‌కు తరలించగా అక్కడ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. సుబ్బులు మూడేళ్లుగా క్యాన్స ర్‌తో బాధప డుతోంది. ఇటీవల శస్త్రచికిత్స కూడా జరిగింది. శుక్రవారం ఉదయం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. దాదాపు 40 నుండి 50శాతం గాయపడింది. రిమ్స్‌కు తరలించగా అదేరోజు సాయంత్రం మృతిచెందింది. శనివారం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు కేసునమోదు చేశారు.

నిందితుల అరెస్ట్ - కోర్టుకు హాజరు

ముండ్లమూరు:మండలంలోని పులిపాడు పంచాయతీ పరిధిలోని బృందావనం తండాకు చెందిన జానవత్తు గోవిందనాయక్ మాన్‌సింగ్‌నాయక్ మధ్య కొంతకాలంగా పొలం వివాదంలో ఉంది. అయితే మాన్‌సింగ్‌నాయక్ ఈనెల 21వ తేదీ అక్రమంగా దున్నతుండడంతో గోవిందనాయక్ వెళ్ళి ప్రశ్నించగా అతనిపై దాడి చేయడంతో ఎస్‌ఐ పి.బాలరంగయ్య మాన్‌సింగ్‌నాయక్ మరో 5 మందిపై కేసు నమోదుచేసి శనివారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరిని దర్శి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

వెంపరాలలో వృద్ధుడి ఆత్మహత్య

అద్దంకి: వెంపరాల ఎస్‌సి కాలనీకి చెందిన మున్నంగి నాగభూషణం(60) నాలుగైదు సంవత్సరాలుగా కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. బాధను తట్టుకోలేక గురువారం అర్ధరాత్రి తరువాత విషగుళికలను మింగాడు. కుటుంబ సభ్యులు గమనించి తొలుత అద్దంకిలోని ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి శుక్రవారం ఒంగోలు రిమ్స్‌కు తరలించగా మృతి చెందాడు. ఎస్‌ఐ సుబ్బరాజు కేసు నమోదు చేశారు.

పోలీసుల అదుపులో చిన్నారి షియోని హంతకుడు?


షియోని కుమారి(ఫైల్‌ఫొటో)

కనిగిరి : జిల్లాలో సంచలనం సృష్టించిన చిన్నారి షియోని కుమారిని కిరాతకంగా హత్యచేసిన కేసులో నిందితుడిని పోలీసులు ఎట్టకేలకు గుంటూరు జిల్లాలో అదుపులోకి తీసుకున్నట్లు శనివారం విశ్వసనీయంగా తెలియవచ్చింది. పెద ఇర్లపాడు గ్రామంలో చిన్నారి హత్యకు గురై నెలకు పైగానే అయ్యింది. ఎస్పీ సత్యఏసుబాబు స్పందించి హంతకుడిని పట్టుకునేవిషయంలో చర్యలకై పోలీసు అధికారులను ఆదేశించి కేసు పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కనిగిరి సీఐ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో హంతకుడి కోసం పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. హంతకుడు పూర్వ దొంగకావటం, సెల్‌ఫోన్ ఉపయోగించకపోవటంతో పోలీసులు హంతకుడు ఆచూకికై తీవ్రంగా గాలింపు జరిపి చివరకు హంతకుడు ఎవరనేది గుర్తించారు. హంతకుడు పోలీసులకు దొరకకుండా కొంతకాలం అటవీ ప్రాంతానికి వెళ్ళి తలదాచుకుంటూ సెల్‌ఫోన్ వినియోగించడం లేదు. సీఐ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలోని పోలీసు బృందం చాకచక్యంగా వ్యవహరించి హంతకుడి బంధువులను గుర్తించి వారి ద్వారా హంతకుడు ఉన్న ప్రాంతాన్ని గుర్తించింది. ఎట్టకేలకు రెండు రోజుల క్రితం హంతకుడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు అందాల్సివుంది. హంతకుడిని అదుపులోకి తీసుకున్న విషయాన్ని పోలీసు వర్గాలు ధృవీకరించలేదు.

వైద్యవిద్యార్థి బలవన్మరణం

- మహబూబ్‌నగర్‌లోని సొంతగ్రామంలో ఘటన
- ఇంట్లోనే ఉరేసుకుని తనువు చాలించిన మెడికో

ఒంగోలు నగరం: ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో ద్వితీయ సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న గుగులోత్ మనోకృష్ణ(20) ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి స్వగ్రామం తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా మరిపెడ. తన ఇంటిలోనే గురువారం ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. సెలవుపై బుధవారం ఇంటికి వెళ్లాడు. మొదటి సంవత్సరంలో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. ద్వితీయ సంవత్సరంలో అన్ని మార్కులు రావేమోనని మదనపడుతున్నాడు. మనోకృష్ణ తండ్రి గు గులోతు నామ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. తల్లి శోభ ఎంపీటీసీ సభ్యు రాలు. ఇంట్లో ఎవరూలేని సమయంలో మనోకృష్ణ ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. మృతుడి అన్నయ్య మనోజ్ నల్గొండ జిల్లా కామినేని వైద్యకళా శాలలో ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. మనోకృష్ణ తన అన్న మనోజ్‌కు సూసైడ్‌నోట్ రాసి చనిపోయాడు. తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని అందులో పేర్కొన్నాడు. పాఠశాల నుంచి సా యంత్రం ఇంటికి వచ్చిన తండ్రి విషయాన్ని భార్యకు తెలియజేశారు. మనోకృష్ణ చదువులో బాగానే ముందుండే వాడని ఒంగోలు రిమ్స్‌లో సహచర విద్యార్థులు చెబుతున్నారు. ఎప్పుడూ చదువు గురించే ఆలోచ నలో ఉండేవాడని, చదువుపై ఉన్న ఆసక్తితో ఎక్కువగా ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మిద్దెకూలి తల్లీకుమారులకు తీవ్ర గాయాలు

కనిగిరి : మండలంలోని పెదగొల్లపల్లి గ్రామంలో వర్షాలకు కాలనీ స్లాబు మిద్దెకూలీ తల్లీకుమారులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. పెదగొల్లపల్లిలో గతంలో నిర్మించిన కాలనీ గృహంలో పేరూరి నాగరత్తమ్మ(65), కుమారుడు పేరూరి వెంకట నారాయణ(34) కాలనీ పంచలో తెల్లవారుజామున నిద్రిస్తుండగా వర్షం కురుస్తుండటంతో ఒక్కసారిగా పంచస్లాబ్ కూలింది. దాంతో తీవ్రగాయాలయ్యాయి. 108లో కనిగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీఆర్వో ఎస్పీ కాశయ్య గ్రామానికి వెళ్ళి పరిశీలించి తహసీల్దార్ చంద్రావతికి నివేదిక అందజేశారు.

మద్యం షాపులో చోరీ - 2.50లక్షలు అపహరణ

పామూరు : పట్టణంలోని స్థానిక సత్యదేవుని ఆలయం పక్కన ఏర్పాటు చేసివున్న అమరావతి మద్యంషాపులో గురువారం ఆర్ధరాత్రి చోరీ జరిగింది. షాపులో ఉన్న రూ. 2.50లక్షలను దుండగులు అపహరించినట్లు షాపు నిర్వాహకుడు పువ్వాడి రామారావు తెలిపారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ ఎం.రాజేష్‌కుమార్ శుక్రవారం చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

గిద్దలూరు టౌన్: మదర్‌థెరిస్సా 107వ జయంతిని స్థానిక సూర్య విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రీడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వైజా సత్యభూపాల్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ డి.జి.బ్రహ్మానందరెడ్డి మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో డి.బలరామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆర్‌సీఎం చర్చి ఆవరణలో మదర్‌థెరిస్సా చిత్రపటానికి బిచ్చపోగు జయరావు, బత్తుల బాబూరావు, రేవా ప్రసన్న, రేవా ఏసురత్నం, ఫ్రాన్సీస్, ఎన్.వసంతరావు, యోగానంద్, ఆర్.మల్లారెడ్డి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు.



కంభం చెరువులో కొద్దిగా ఉన్న నీటిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

కంభం చెరువులో చిన్నవిగ్రహాల నిమజ్జనం

కంభం: వినాయక విగ్రహాల నిమజ్జనానికి కంభం చెరువులో అవసరమేర నీరు లేకపోవడంతో పెద్దకంభం తూము సమీపంలో నిలిచిన కొద్దిపాటి నీటిలో చిన్న విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. దీంతో ఆ ప్రాంతంలో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ప్రతియేటా నిమజ్జనానికి కంభం చెరువుకు పక్క మండలాల నుంచి కూడా విగ్రహాలు వచ్చేవి. ఈ ఏడాది చెరువులో నీరు లేకపోవడంతో రామన్న కతువుకు విగ్రహాలు తరలుతున్నాయి.

కబడ్డీ పోటీల్లో ముండ్లపాడు విద్యార్థుల విజయం

గిద్దలూరు: వినాయక చవితి పర్వదినం సందర్భంగా ముండ్లపాడులో ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. విజేతలకు రూ. 1,116 నగదు బహుమతిని గెలుచుకున్నారు.

పందిళ్ళపల్లె స్కూల్‌కు బెంచీలు బహూకరణ

బేస్తవారపేట: బేస్తవారనపేట మండలంలోని పందిళ్ళపల్లె స్కూల్‌కు రూ.9 వేలు విలువ చేసే బెండీలు ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నర్రా శింగరరెడ్డి, రమణారెడ్డిలు బహుకరించారు. దీంతో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయులను అభినంధించారు.

మదర్ థెరిస్సా లక్షణాలను అలవరచుకోవాలి

కొమరోలు: మదర్‌థెరిస్సా నడిచిన సేవా మార్గంలో నడుస్తూ ఆమె లక్ష్యాలను అలవరచుకోవాలని శ్రీసాయిహర్ష కరస్పాండెంట్ అనీల్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన కొమరోలులోని ఇస్లాంపేటలో ఉన్న శ్రీసాయిహర్ష ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ అనీల్‌కుమార్, చిన్నారులు మదర్ థెరిస్సా చిత్రపటానికి నివాళులు అర్పించారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- వివేకం
వెంకటేశ్వర	- అర్జున్‌రెడ్డి
నటరాజ్	- జయ జానకి నాయక

వైభవంగా వినాయక చవితి వేడుకలు



రామన్నకతువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



గిద్దలూరులో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న వస్త్రవ్యాపారులు



గిద్దలూరులో వినాయక స్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఐవీ రెడ్డి

గిద్దలూరు టౌన్: వినాయక చవితి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. గిద్దలూరు పట్టణంలోనే కాకుండా పలు గ్రామాలలో సుమారు 150 ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే జోరుగా వాన కురవడంతో పలు ప్రాంతాల్లో మండపాల్లో వినాయకులను ఏర్పాటు చేయడం ఆలస్యంగా సాగింది. స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సంజీవరెడ్డినగర్‌లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఐవిరెడ్డి పట్టణంలోని పలు వినాయక మండపాలకు వెళ్లి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం జువ్విళ్ళబావి వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని అన్నా రాంబాబు కార్యాలయంలో శుక్రవారం అన్నా రాంబాబు అభిమానుల ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పట్టణంలోని యాదవ సేవాసమితి కార్యాలయంలో కూడా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

కాగా, ఆదివారం నిమజ్జనం జరుగుతుంది. రాచర్ల మండలం చినగానిపల్లె గ్రామసమీపంలో రామన్నకతువ వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లుచేశారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆ ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు.

రాచర్ల: నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు రామన్నకతువలో నిమజ్జనం చేయాలని, అందుకవసరమైన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి రామన్నకతువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వినాయకచవితి పండుగ రోజు భారీ వర్షాలు కురవడం హర్షించదగ్గ విషయమన్నారు.

కంభం: కంభం మండలంలోని వినాయకచవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కంభం, కందులాపురం పట్టణాల్లో ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటుచేసిన చలువ పందిర్లలో శుక్రవారమే వినాయక విగ్రహాలను భక్తులు ఏర్పాటుచేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం రాత్రి పట్టణంలో ఏర్పాటుచేసిన పలుమండపాలలో పూజలు చేశారు.

కాగా, శనివారం భారీ ఎత్తున గణనాథులు తరలిరావడంతో వాటిని క్రేన్‌ల ద్వారా నిమజ్జనం చేశారు. సోమవారం వరకు గణనాథుల నిమజ్జనానికి వేలసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి భోజనం, నీటి సౌకర్యాలను కల్పించారు.

బేస్తవారపేట: బేస్తవారపేట మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వైభవంగా జరిగింది. పట్టణంలో పలు వీధుల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల శనివారం నిమజ్జనం నిర్వహించారు.

అర్ధవీడు మండంలో పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం ఆ విగ్రహాలను నిమజ్జనం చేశారు.

కొమరోలు: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండలంలోని ఊరూరా గణపతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్ర, శనివారాల్లో మండపాల్లో నిలిపి ఉంచిన గణపతి విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి నిమజ్జనం నిమిత్తం గ్రామోత్సవం నిర్వహించి చెరువులో నిమజ్జనం చేయనున్నారు.

నవవస్త్ర గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే

గిద్దలూరు: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వస్త్రవ్యాపారులు ఏర్పాటు చేసిన నవవస్త్ర గణపతి విగ్రహాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతియేటా భారీస్థాయిలో వినాయక చవితి ఉత్సవాలు ఏర్పాటు చేస్తున్న రెడిమేడ్, వస్త్ర వ్యాపారులను ఆయన అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు.

చెరువులకు జలకళ

వర్షంతో చేరిన నీరు

గిద్దలూరు టౌన్: గిద్దలూరు ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. నల్లమల అటవీ ప్రాంతంలో ఎడతెరపిలేని వర్షం కురవడంతో దిగువ ప్రాంతమైన సగిలేరు నదికి నీరు చేరి ఉధృతంగా ప్రవహించింది. పలు ప్రాంతాల్లోని చెరువులకు, వాగులకు నీరు చేరింది. శుక్రవారం కురిసిన వర్షానికి అన్ని గ్రామాలలో చెరువులకు, వాగులకు నీరు చేరి జలకల కనిపించింది. ఇప్పటికే రైతులు సాగుచేసిన మిరప, టమోటా, పత్తి, చిక్కుడు, కంది పంటలకు ఈ వర్షం ప్రాణం పోసింది.

రాచర్ల: మండలంలో శుక్రవారం తెల్లవారు జాము నుంచి కురుస్తున్న వర్షాలకు చెరువులకు జలకల సంతరించుకుంది. పూర్తిస్థాయిలో కాకపోయినా ఒక మాదిరిగా చెరువులకు నీరు చేరుతున్నది. పుల్లలచెరువు, అనంపల్లె, ఆకవీడు, అనుమలవీడు గ్రామాలలో నిర్మించిన చె క్‌డ్యాంలకు నీరు పూర్తిస్థాయి లో వచ్చి చేరింది. పలు చెరువులను, చెక్‌డ్యాంలను ఇరిగేషన్ డీ ఈ ఆర్.వెంకటేశ్వర్లు పరిశీలించారు. పత్తిపంటకు, మిర్చి పంటకు ఈ వర్షం మేలు చేకూరిందని ఆయన తెలిపారు. రబీ సీజన్‌లో పంటలు సాగు చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడు తెలిపారు.



నల్లమల కొండలో ప్రవహిస్తున్న వర్షపు నీరు

రామన్నకతువకు వరద నీరు



చోళ్ళవీడు సమీపంలోని గుండ్లకమ్మ నుంచి ప్రవహిస్తున్న నీరు

- ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ వాగు
- నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథులు

రాచర్ల: చినగానిపల్లె సమీపంలో రామన్నకతువకు ఒక్కసారిగా వరదపోటు వచ్చింది. శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభమైన వర్షం శనివారం మధ్యాహ్నం వరకు ఏకధాటిగా కురిసింది. దీంతో మండలంలోని అనేక చిన్నపాటి గుంతలు, కుంటలకు నీరు వచ్చి చేరింది. రామన్నకతువ నుంచి చోళ్ళవీడు దగ్గర ఉన్న గుండ్లకమ్మవాగు మీదుగా తురిమెళ్ళ కాలువలను దాటుకుంటూ ఈనీరు కంభం చెరువుకు చేరుతున్నది.

కంభం: నల్లమల అడవుల్లో శుక్రవారం రాత్రి కురిసిన భారీవర్షంతో గుండ్లకమ్మ, జంపలేరు వాగుల నుంచి కంభం చెరువుకు కొద్దిపాటి నీరు చేరుతోంది. ఈ వాగులు ఇలాగే రెండు రోజులు ప్రవహిస్తే చెరువుకు కనీసం అరఅడుగైనా నీరు చేరే అవకాశం ఉంది.



కంభం చెరువుకు చేరుతున్న నీరు

ఇళ్లలోకి వర్షపు నీరు

బేస్తవారపేట: బేస్తవారపేట మేజర్ గ్రామ పంచాయతీలోని బీసీ కాలనీలో డ్రైనేజి సౌకర్యంలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గతరెండు రోజులుగా కురిసిన చిన్న పాటి వర్షాలకు బీసీ కాలనీలోని మసీదు వద్ద బజార్‌లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. ఆ కాలనీలో డ్రైన్లు లేకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిల్వ ఉండటంతో ప్రజల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి. గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కాలనీ సమీపంలోని మసీదు వద్ద గల వీధుల్లో డ్రైనేజి సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

పెండింగ్ అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మీ కోసం, 1100 కాల్ సెంటర్ అర్జీలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. ఆ మేరకు శనివారం జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పెండింగ్ అర్జీలపై ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్‌కాల్ వస్తున్నాయని, అందువల్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏఎంఎస్) కింద జిల్లా పరిషత్, ఎంపీడీవోల వద్ద 28, ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో 24, జిల్లా విద్యాశాఖ పరిధిలో 22, రెవెన్యూ శాఖలో 12, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పరిధిలో 12, మునిసిపాలిటీ, ఎక్సైజ్ శాఖ ఫరిధిలో ఆరు చొప్పున, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఐదు, ఏపీఎస్‌పీడీసీఎల్‌లో నాలుగు, దేవాదాయ, పోలీస్, ఐసీడీఎస్ పరిధిలో మూడు చొప్పున, వ్యవసాయ శాఖ; నీటి పారుదల శాఖ పరిధిలో రెండేసి అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈనెల 28వ తేదీలోపు ఆయా అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నవోదయ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలి

జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం జవహర్ నవోదయ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జవహర్ నవోదయ కళాశాలలో ప్రతి తరగతిలో కూడా విద్యార్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. కళాశాలలో గల ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి భవిష్యత్ పట్ల ప్రత్యేక అవగాహన కల్పించడంతో పాటు గణితం, సోషల్, సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ బోధనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ కళాశాలలో వర్షపు నీరు, వృథా నీరు బయటకు వెళ్లే విధంగా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మినీ స్టేడియం నుంచి కళాశాల వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే కళాశాల ప్రాంగణాన్ని సందర్శించి డ్రైన్స్, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు, బడ్జెట్ అంచనాలతో పది రోజులలో నివేదిక అందజేయాలని మునిసిపల్ ఇంజనీర్, ఏపీఈడబ్ల్యూఏ ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖాధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నవోదయపై విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీతో సమీక్షిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి.ప్రియదర్శిని

ఒంగోలు విద్య : దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టేందకు అందరూ చైతన్యవంతులు కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి.ప్రియదర్శిని పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ పాత సమావేశ మందిరంలో హైస్కూలు ఉపాధ్యాయులకు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మత్తుమందు, మాదక ద్రవ్యాల వినియోగంతో కాపురాలు చిత్తవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో బాటు ఉపాధ్యాయులపై కూడా ఉందని ఆమె సూచించారు. విద్యార్థులు తరచుగా పాఠశాలలకు గైర్హాజరు కావడం, ఎవరితో కలవకుండా ఒంటరిగా ఉండడం, దుందుడుకు స్వభావం కలిగి ఉండడం, కళ్లలో ఎర్ర జీరలు కనిపించడం, కేవలం ఒక వర్గం పిల్లలతోనే కలిసిమెలిసి ఉండడం ఇలాంటి విపరీత లక్షణాలున్న విద్యార్థులను గుర్తించి వారి ప్రవర్తనలో వచ్చే మార్పులు వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఆల్కహాల్, హెరాయిన్, కెఫైన్ వంటి మత్తుపదార్థాలు సేవిస్తే మరణానికి దారి తీస్తుందని తెలిపారు. మత్తు మందు, మాదక ద్రవ్యాలకు సంబంధించి ఉత్పత్తి చేసేవారు, సరఫరాదారులు, విక్రయదారు, వినియోగదారులు ఈ నలుగురు శిక్షార్హులేనని ఆమె స్పష్టం చేశారు. బాధితులకు అండగా ఉండేందుకు, దారి తప్పిన వారిని సన్మార్గంలోకి రప్పించేందుకు పారాలీగల్ వలంటీర్లు, ప్యానల్ లాయర్లు, లీగల్ ఎమర్జెన్సీ క్లినిక్స్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా సేవలందిస్తున్నామన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ.రాజావెంకటాద్రి మాట్లాడుతూ దేశంలో సుమారు 7 కోట్ల మంది మాదక ద్రవ్యాల వినియోగదారులున్నారని వీరిలో 17 శాతం మంది మాదక ద్రవ్యాలకు బానిసలై ఉన్నారన్నారు. దక్షిణ అమెరికాలోని కొలంబియా రాజధాని రొగొట్టాలో అత్యంత ప్రమాదకరమైన మాదకద్రవ్యం స్కాపిలోమైన్ తయారవుతుందని ఇది భారత దేశంలోకి కూడా ప్రవేశించిదన్నారు. మాదక ద్రవ్యాలవినియోగ దారులను కౌన్సిలింగ్ ద్వారా మాన్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వం దీనికి ఎడిక్షన్ సెంటర్లను, రిహాబిలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో బి..విజయభాస్కర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీసుధ తదితరులు డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు, మాదకద్రవ్యాల వినియోగం ఇతర ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ 08592- 233182, వాట్సప్ నెంబరు 9440901058, 08592- 280075 నంబర్లకు పిర్యాదు చేయవచ్చని తెలిపారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి ప్రియదర్శిని

పెరగనున్న మద్యం ధరలు

- వచ్చే నెల నుంచి ప్రీమియం బ్రాండ్‌ల పెంపు
- మీడియం బ్రాండ్‌లు 12 శాతం పెంపు

ఒంగోలు క్రైం : నూతన మద్యం విధానం ద్వారా ఇప్పటికే మద్యం మీడియం బ్రాండ్‌లపై మద్యం 12 శాతం పెంచిన ప్రభుత్వం తిరిగి వచ్చే నెల నుంచి ప్రీమియం బ్రాండ్‌లపై పది శాతం పెంపునకు నిర్ణయం తీసుకుంది. రానున్న పది రోజులలో క్వార్టర్ బాటిల్‌పై రూ.10 నుంచి రూ.15 వరకు పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో నెలకు రూ.70 కోట్ల విలువైన మద్యం విక్రయం జరుగుతుండగా పెరిగిన ధరల మూలంగా మరో రూ.70 లక్షలు అదనంగా ఆదాయం చేకూరుతుంది. ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో మద్యం దుకాణాలకు లైసెన్సు ఫీజు పట్టణ ప్రాంతాలలో రూ11.25 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో రూ.10 లక్షలుగా నిర్ణయించారు. గతంలో లైసెన్సు ఫీజు ద్వారా వచ్చిన ఆదాయం భారీగా పడిపోవడంతో అన్ని మద్యం దుకాణాలకు పర్మిట్ రూంల పేరుతో ఐదు లక్షల లెక్కన వసూలు చేశారు. అప్పటికి లైసెన్సు ఫీజు రూపంలో వచ్చే ఆదాయం తగ్గడంతో మద్యం దుకాణదారుడికి ఇచ్చే కమీషన్ 22 శాతం నుంచి 10 శాతానికి తగ్గించి వచ్చే ఆదాయం ప్రభుత్వ జమ చేసుకుంది. అప్పటికీ అదాయం గతం కన్నా తగ్గడంతో మీడియం, ప్రీమియం బ్రాండ్‌లపై ధరలు పెంచి వసూలు చేసే యోచనలో ఉంది. నెలక్రితమే మీడియం బ్రాండ్‌లపై ధరలు పెంచింది. ఇప్పటికీ ఆ బాటిళ్లపై ఎమ్మార్పీ పాత ధర ఉండడంతో కొనుగోలుదారులకు ఇబ్బందిగా మారింది. ఏసీ ప్రీమియం రూ.120లు, ఇంపీరియల్ బ్లూ రూ.120లు, మెక్‌డోల్ విస్కీ రూ.120లు, అఫీసర్ చాయిస్ రూ.100లకు ధర పెరిగింది. మార్కెట్‌లో ఉన్న బ్లెండడ్ స్పెయిడ్, రాయల్ చాలెంజ్, కైరాన్, బ్లాక్ డాగ్, 100 పైపర్స్ లాంటి ప్రీమియం బ్రాండ్‌లకు 12 శాతం ధర పెంచి విక్రయించాలని ఈ మేరకు ప్రభుత్వ ఆమోదానికి పంపించారు. దీంతో వచ్చే నెల నుంచి అన్ని మద్యం బ్రాండ్‌ల ధరలు పెరగనున్నాయి.

క్రీడలతో మానసికోల్లాసం

- **టెన్నిస్ వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సురేష్**

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ అన్నారు. లీలావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన టెన్నిస్ వాలీబాల్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమితో కుంగిపోకుండా రెట్టించిన విశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడం ద్వారా క్రీడల్లో రాణించవచ్చన్నారు. నగరాలకే పరిమితమైన టెన్నిస్ వాలీబాల్ పోటీలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో లీలావతి ట్రస్టు ముందంజలో ఉండాలని కోరారు. తొలుత ఆయన జాతీయ జెండాను ఎగురవేసి క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడా జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ లీలావతి, వెషయకుమార్, వైసీపీ రైతు విభాగం జిల్లా కన్వీనర్ మారెడ్డి సుబ్బారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ దివి పున్నారావు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సురేష్

ముస్లింల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- **మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ కపిల్ బాషా**

చీమకుర్తి: ముస్లింల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ కపిల్ బాషా అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఆ విషయం నిరూపితమవుతున్నదని తెలిపారు. స్థానిక షాదీఖానాలో శనివారం ముస్లిం యువతీ, యువకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కపిల్‌బాషా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరంచారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ ఈడీ సయ్యద్ షిరాజుల్లా, షేక్ మోమిన్, అహ్మద్‌భాషా, ఖాజా, ఎజ్దానీ, బాషా, గౌస్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కపిల్ బాషా

మెప్మా ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

చీమకుర్తి: ప్రభుత్వం చేపట్టిన పథకాలపై పట్టణాల్లోని మురికివాడల మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం గాంధీనగర్, వీవర్స్ కాలనీల్లో ఈ సదస్సులు నిర్వహించారు. స్త్రీనిధి, చంద్రన్నబీమా, వడ్డీలేని రునాలు, స్వయం ఉపాధి, సామాజిక పథకాలు, స్కాలర్‌షిప్పుల గురించి అధికారులు మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు ఖాజా, చిరంజీవి, అరుణ, రవణమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

కరువు తీరా వర్షం!



తిమ్మాయిపాలెం సమీపంలో పొలాల్లో ఉన్న వర్షపు నీరు

● వాగులు, వంకలలో ప్రవహిస్తున్న నీరు ● వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

అద్దంకి: అద్దంకి ప్రాంతంలో ఎట్టకేలకు కరువు తీరా వర్షం కురిసింది. గుండ్లకమ్మ నది వరద నీటితో ప్రవహిస్తున్నది. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయి. అద్దంకిలో 51.2 మి.మీ., బల్లికురవలో 89.2 మి.మీ., సంతమాగులూరులో 92.44 మి.మీ. వర్షపాతం నమోదు అయ్యింది. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు గుండ్లకమ్మ నదికి శనివారం వేకువజాము నుంచి వరద నీటి ప్రవాహం పెరిగింది. గత రెండేళ్లలో ఈ స్థాయిలో గుండ్లకమ్మ నదికి వరద నీరు రాలేదు. దీంతో గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు కూడా నీటి చేరిక పెరిగింది. అద్దంకి పట్టణంతో పాటు పలు గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే ఊట బావుల వరకు గుండ్లకమ్మ ప్రవాహం చేరింది. నదికి పెద్ద ఎత్తున వరద నీరు రావడంతో ప్రజలు వెళ్లి ఆసక్తిగా చూస్తున్నారు. పలు ఎత్తిపోతల పథకాలకు కూడా నీటి లభ్యత పెరగడంతో పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. నల్లవాగు, భవనాశి వాగులలో కూడా నీరు ప్రవహిస్తున్నది. బల్లికురవ, సంతమాగులూరు, మార్టూరు, పంగులూరు, కొరిశపాడు మండలాల్లో కూడా భారీ వర్షాలతో వాగులకు నీరు చేరింది. పలు వాగులపై ఉన్న చెక్ డ్యామ్‌లు నిండి పొంగి పొర్లుతున్నాయి. బోరు బావుల కింద వరి నాట్లు ముమ్మరమయ్యాయి. పత్తి, మిర్చి పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. గతంలో సాగు చేసిన మెట్ట పంటలు జీవం పోసుకొని కళకళలాడుతున్నాయి. అద్దంకి మండలం తిమ్మాయిపాలెం వద్ద పొలాల్లో వర్షపునీరు పెద్దఎత్తున నిలబడటంతో చెరువును తలపించే విధంగా ఉన్నాయి. నువ్వుసాగు చేసిన రైతులు వర్షంతో ఒకింత ఇబ్బంది పడ్డారు. శుక్రవారం అన్ని చోట్ల వినాయక విగ్రహాల ఏర్పాటుకు వర్షం ఒకింత అడ్డంకిగా మారింది. దీంతో మండపాల వద్ద రెయిన్‌ప్రూఫ్ టెంట్‌లను ఏర్పాటు చేసుకొని వర్షంలోనే పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



నక్కబొక్కలపాడులో పచ్చగా ఉన్న కంది



కొణిదెనలో కళకళలాడుతున్న మిరప



ఇంకొల్లు ప్రాంతంలో చేలల్లో చేరిననీరు

ముమ్మరంగా వరి నాట్లు

అద్దంకి రూరల్: అద్దంకి మండలంలో పలు గ్రామాల్లో వర్షం ఓ మోస్తరుగా కురవడంతో రైతులు వరి నాట్లు ముమ్మరంగా ప్రారంభించారు. నెల రోజుల క్రితం బోర్ల కింద పోసిన నారుమళ్లు సిద్ధంగా కావడం, వారం రోజుల నుంచి మండలంలో అడపాదడపా కురుస్తున్న వర్షాలు అనుకూలించడంతో రైతులు వ్యవసాయానికి సన్నద్ధమయ్యారు. శ్రీనివాసనగర్, గోవాడ, చినకొత్తపల్లి, ధర్మవరం, కొత్తరెడ్డపాలెం, కలవకూరు తదితర గ్రామాలలో బోర్లు ద్వారా నీరు పెట్టుకునే అవకాశమున్న పొలాల రైతులు ట్రాక్టర్లతో దమ్ము చేయించి శుక్రవారం వరినాట్లు ప్రారంభించారు. మరి కొందరు రైతులు దమ్ము చేయించుకొనే పనిలో ఉన్నారు. గత రెండు రోజులు నుంచి కురిసిన వర్షాలకు వాగులపై నిర్మించిన చెక్‌డ్యాంలు నిండిపోయాయి. వాగులపై ఆధార పడ్డ రైతుల సైతం వరినాట్లు వేయనున్నారు.

నిండిన కుంటలు, చెరువులు

బల్లికురవ: బల్లికురవ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం కురిసిన భారీ వర్షంతో రోడ్లన్ని జలమయం అవడంతో పాటు కుంటలు, చెరువులు నిండాయి. గత నాలుగేళ్ల కాలంలో ఇంతటి భారీ వర్షం కురవలేదని రైతులు చెబుతున్నారు. మండలంలోని వి.కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో వర్షపు నీరు భారీగా రావడంతో శనివారం విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేసి సైడు కాల్వలు వేయకపోవడంతో వర్షపు నీరు ఎక్కడ చూసినా రోడ్ల పక్కన భారీగా నిలిచింది. అంబడిపూడి, కొమ్మినేని వారిపాలెం గ్రామాల్లో భారీ వర్షానికి నూగు కుప్పలు దెబ్బతిన్నాయి. కాగా సకాలంలో వర్షాలు కురవడంతో ఖరీఫ్ సాగు రైతులకు ఎంతో కలిసి వచ్చింది. పలు గ్రామాల్లో ఇప్పటికే రైతులు పత్తి, జూట్, కంది, కూరగాయల పంటలను 2వేల హెక్టార్లలో ఖరీఫ్ కింద సాగు చేశారు. గత నెల రోజుల్లో విడతల విడతలుగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు వేసిన పంటలు కళకళలాడుతున్నాయి. ఉప్పుమాగులూరు, కొణిదెన, నక్కబొక్కలపాడు, మల్లాయపాలెం, కొప్పెరపాలెం, సోమవరప్పాడు, పర్చూరు, వెలమవారిపాలెం, చెన్నుపల్లి గ్రామాల్లో మెట్ట పైర్లు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు తెలిపారు. కొందరు రైతులు బోర్లు కింద మాగాణి సాగు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

సంతమాగులూరులో అత్యధిక వర్షపాతం

సంతమాగులూరు: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సంతమాగులూరు మండలంలోని చెరువులన్నీ నిండుకుండల్లా మారాయి. గత నెలరోజులుగా ఆశించిన మేర వర్షాలు పడలేదు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని వెల్లల చెరువు, సంతమాగులూరు, మిన్నెకల్లు, ఏల్చూరు, కొప్పరం, బండివారిపాలెం గ్రామాల్లో గల చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. అయితే శుక్రవారం జిల్లాలోనే అత్యధికంగా సంతమాగులూరు మండలంలో 96.2 మి.మీ వర్షం కురిసింది.

వర్షానికి పొంగిన వాగులు..

చీరాల : గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొర్లాయి. ఇంకొల్లు ,పర్చూరు ప్రాంతాల్లో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ప్రస్తుతం సాగు చేసిన పైర్లలో మిర్చి,పత్తి,మొక్కజొన్న చేలల్లో నీరు నిలిచింది. మిర్చికి (లోతట్టులో ఉన్న) కొంత మేర నష్టం ఉంటుందని రైతులు చెప్తున్నారు. కొమ్మమూరు కాలువకు జలకళ సంతరించుకుంది. కొంతమేర వరినాట్లు వేసేందుకు అనువుగా ఉందంటున్నారు. ఇప్పటికే నారుమళ్లు పోసుకుని ఏతకు సిద్ధం అయిన నార్లను రెండు మూడు రోజుల్లో నాట్లు వేస్తామని రైతులు చెబుతున్నారు. మొత్తం మీద వర్షం కురవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పైర్లుకు మేలు జరుగుతుందంటున్నారు. మరలా పది రోజుల తరువాత వర్షం పడితే అన్నింటికి బాగుంటుందంటున్నారు. కుంటలు, చెరువులు చాలా వరకు నిండటంతో పశువులకు, జీవాలకు కూడా నీటి సమస్య కూడా పరిష్కారమైంది.

ఎంఆర్ వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని నూరుశాతం చేరుకోవాలి

అద్దంకి: జిల్లావ్యాప్తంగా ఎంఆర్ వ్యాక్సినేషన్ నూరుశాతం లక్ష్యాన్ని చేరుకోవాలని డీఐవో డాక్టర్ సరళాదేవి అన్నారు. అద్దంకి సీహెచ్‌సీలో వ్యాక్సినేషన్ స్టోర్సును శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా పరిశీలించారు. సీహెచ్‌సీల నుంచి కూడా ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై ప్రతి రోజు నివేదిక పంపాలని వైద్యాధికారి డాక్టర్ నాగభూషణంకు సూచించారు. మోదేపల్లి సీహెచ్‌సీ ఆధ్వర్యంలో అద్దంకిలో ఉన్న వ్యాక్సినేషన్ గదిని పరిశీలించేందుకు వెళ్లగా సిబ్బంది అందుబాటులో లేరు. జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 6 లక్షల మందికి ఎంఆర్ వ్యాక్సినేషన్ వేశామని, 85 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. ఎంఆర్ వ్యాక్సినేషన్ వేసిన తరువాత చిన్నారులను అర్ధగంట పాటు ఏఎన్ఎంలు తమ సంరక్షణలో ఉంచుకోవాలన్నారు. చిన్నపాటి సమస్య గుర్తించినా తక్షణమే వైద్యులకు సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ శశికాంత్, డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



వ్యాక్సినేషన్ గదిని పరిశీలిస్తున్న సరళాదేవి

విద్యార్థులను మేటి పౌరులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

చీరాల : ఆల్టస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదివే విద్యార్థులను మేటి పౌరులుగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని సీఈసీ, ఆల్టస్ స్కూళ్ళ సంయుక్త కార్యదర్శి తేళ్ళ అశోక్‌కుమార్ అన్నారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆల్టస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమ్మేళనం జరిగింది. ఒంగోలుకు చెందిన డాక్టర్ సందీప్ ముఖ్యఅతిథిగా హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. స్కూల్ డైరక్టర్ ఎం.ఓ.కురియాకోస్, ప్రిన్సిపాల్ సుశీలా కురియాకోస్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు పారదర్శకమైన విద్య, ఉన్నత విలువలు అలవర్చే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవటం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ సందీప్‌ను సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సందీప్‌ను సన్మానిస్తున్న అశోక్‌కుమార్

చంద్రన్న బీమాను రెన్యువల్ చేయించాలి

చీరాలరూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చంద్రన్నబీమాను ప్రతి ఒక్కరూ రెన్యువల్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎం తేళ్ళ మోహన్ అన్నారు. శనివారం చీరాల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన వీవోఏల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఇప్పటికే నమోదు అయి ఉన్న 4,40,137 పాలసీలు రెన్యువల్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ వెంకటశివ పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

అద్దంకి: మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను మదర్‌థెరిస్సా మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐవో సరళాదేవి కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పండ్లు, బ్రెడ్, భోజనాన్ని వైద్యశాల ఫార్మసిస్టు శ్రీనివాసరావు, సిబ్బంది పూర్ణచంద్రరావు, సాయి సమకూర్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగభూషణం, డాక్టర్ శశికాంత్, డాక్టర్ జ్యోతి, ఉమ, మహిళా మండలి సభ్యులు కొమ్ము సులోచన, ఇండ్ల జ్యోతి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

శింగరకొండలో ప్రత్యేక పూజలు

శింగరకొండ(అద్దంకిరూరల్): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి వార్ల దేవాలయాలలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ధ్వజస్తంభం వద్ద కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకొన్నారు. పొంగలి నైవేద్యంతో స్వామివారి దర్శనంకోసం బారులు తీరారు. ఆకుపూజలు చేయించుకున్నారు. 150 మంది భక్తులకు అన్నదానం ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. భక్తుల ఏర్పాట్లను జూనియర్ అసిస్టెంట్ చావా వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

ఈపూరుపాలెం గ్రామ సర్వసభ్య సమావేశం

చీరాలరూరల్ : ఈపూరుపాలెం గ్రామసర్వసభ్య సమావేశం శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. 14వ ఆర్థికసంఘం నిధులతో జరిగే గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సర్పంచ్ గుద్దంటి సరోజని చేసిన ప్రతిపాదనలను వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి టి.బ్రహ్మయ్య, వైస్ సర్పంచ్ షేక్ మెహిబియా, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధిత బాలలను వివక్షతో చూడటం నేరం

మేదరమెట్ల: హెచ్ఐవి బాధిత బాలలను వివక్షతతో చూడటం నేరమని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రామ్ ఆఫీసర్ బీవీ.సాగర్ అన్నారు. శనివారం మేదరమెట్ల సెయింట్‌ఆర్నాల్డ్స్ స్కూలు ఆవరణంలో హెచ్ఐవీ బాధిత బాలల వసతి గృహాన్ని సాగర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నే రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ, ఆప్యాయతతో హెచ్ఐవి బాలల సంరక్షణను చూడాలన్నారు. వారికి మంచి పౌష్టికాహారం, సకాలంలో మందులు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి రాజ వెంకటాద్రి ఆదేశాల మేరకు వసతి గృహంలోని వసతలు పరిశీలించామని సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వై.రమేష్, ఎం.కిశోర్ సెయింట్ విన్సట్ పీటర్ పాల్గొన్నారు.

చిన్నమల్లవరంలో విజయా బ్యాంక్ ఏర్పాటు

పంగులూరు: చిన్నమల్లవరం గ్రామంలో విజయబ్యాంక్ నూతన శాఖ ను శనివారం ఆ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధి కేవీఆర్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా విజయ బ్యాంక్ వంద నూతన శాఖలను ఏర్పాటు చేయగా బెంగళూరు నుంచి కేంద్ర ఆర్థిక మంత్రి అ రుణ్‌జైట్లీ ఈ శాఖలన్నింటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించారని చిన్నమల్లవరం శాఖ బ్రాంచి మేనేజర్ డి.రంగానాయక్ అన్నారు. బ్యాంక్ ద్వారా పంట రుణాలు, బంగారు నగలపై రుణాలు అందజేస్తామని, సోమవారం నుంచి బ్యాంక్ లావాదేవీలు కొనసాగుతాయన్నారు. హెరిటేజ్ సంస్థ ఆర్ఎం బాలిన రామసుబ్బారావు, గాదె బ్రహ్మారెడ్డి, ఆదిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వన్నె తగ్గిన 'బంగారు తల్లి'

రెండున్నర సంవత్సరాలుగా నిలిపివేత

పెద్దదోర్నాల: పుట్టిన ఆడ పిల్ల తల్లిదండ్రులకు భారం కాకూడదని బంగారు తల్లి పుట్టిందన్న భావన కలిగించేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 2013 ఆగస్టులో బంగారు తల్లి పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని అదే సంవత్సరం మే 1 తరువాత పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు వర్తించేలా రూపొందించారు. అనంతరం కొన్ని నెలలకే ఆ పథకం మసకబారిం ది. ఆ పథకంలో పేరు నమోదు చేసుకున్న కొందరికి మొదటి విడత ప్రోత్సాహాన్ని కూడా అందజేసింది. మరి కొందరు పేర్లు నమోదు చేసుకోగా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది.

ఆ తర్వాత అధికారంలోకి తెలుగుదేశం ప్రభుత్వం బంగారు తల్లిని మా ఇంటి మహాలక్ష్మిగా పేరు మార్చి గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి మహిళ శిశు సంక్షేమ శాఖలోకి మారుస్తూ జీవో ఇచ్చింది. అయితే, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు మహిళా శిశు సంక్షేమ శాఖకు మారిందని తల్లిదండ్రులకు చెబుతుండగా మా శాఖకు ఎటువంటి ఉత్తర్వులు అందలేదంటూ శి శు సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు.

పథకం తీరిది

బిడ్డ పుట్టిన వెంటనే ఈ పథకం కింద పేరు నమోదు చేయించాలి. ఆడ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం రూ.2,500 జమ చేస్తుంది. బిడ్డకు రెండేళ్ళు వచ్చే వరకు ఏడాదికి వెయ్యి చొప్పున, 3 నుంచి 5 ఏళ్ళ వరకు ఏడాది రూ.1500 చొప్పున అందజేస్తారు. పాఠశాలలో చేరిన తరువాత 1 నుంచి 5వ తరగతి వరకు ఏటా రూ.2 వేలు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి. 6,7,8 తరగతుల చదివే సమయంలో ఏడాది 2500, 9,10 తరగతులు చదివే సమయంలో ఏటా రూ.3 వేలు ఇస్తారు. ఆ బిడ్డకు 21 ఏళ్ళు పూర్తయ్యే సరికి ఈ పథకం కింద 2 లక్షల 5 వేల రూపాయలు లబ్ధి చేకూరుతుంది.

రెండున్నరేళ్లుగా నిలిపివేత

బంగారు తల్లి పథకం పేరుమారి మా ఇంటి మహాలక్ష్మిగా రూపొందిన తరువాత 2015 మార్చి నుంచి వెబ్‌సైట్ పని చేయటం లేదు. బిడ్డ పుట్టిన 21 రోజుల లోపు పేరు నమోదు చేస్తేనే పథకం మంజూరుకు అర్హత లభిస్తుంది. నేటికి ఆ పథకం వెబ్‌సైటు పని చేయటం లేదు.



కాగా, పెద్దదోర్నాల మండలంలోని బంగారు తల్లి పథకం ప్రారంభించిన ఏడాదిలో నమోదు చేసుకున్న 240 మందికి లబ్ధి చేకూరింది. ఆ తరువాత 80 మంది ఆడ శిశువులు నమోదు చేసుకున్నారు. వెబ్‌సైట్ నిలిచిపోవటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండున్నర ఏళ్లలో 200 మంది ఆడ పిల్లలకు పైగా ఈ పథకాన్ని నష్టపోయారని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పథకం అమలుకు చర్యలు తీసుకోవాలని ఆడపిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చెంచులకు అందని పథకం

అటవీ ప్రాంతంలో నివసించే చెంచు గిరిజనులకు బంగారు తల్లి పథకం ఉన్నందన్న విషయమే తెలియదు. పైగా ప్రభుత్వాలు మారి పథకాలు పేర్లు మార్చటంతో వీరికి ఆ పథకాలు దరి చేరటం లేదు.

'మా ఇంటి మహాలక్ష్మి' సమాచారం లేదు

ఏపీఎం విజయకుమార్

మా ఇంటి మహాలక్ష్మి పథకం మహిళా శిశు సంక్షేమ శాఖకు మారినట్లు సమాచారం. అ యినా ఎటువంటి సమాచారం మా కార్యాలయంలో అందుబాటులో లేదని వెలుగు ఎంపీఎం విజయ కుమార్ తెలిపారు.

పెండింగ్ అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మీ కోసం, 1100 కాల్ సెంటర్ అర్జీలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. ఆ మేరకు శనివారం జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పెండింగ్ అర్జీలపై ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్‌కాల్ వస్తున్నాయని, అందువల్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏఎంఎస్) కింద జిల్లా పరిషత్, ఎంపీడీవోల వద్ద 28, ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో 24, జిల్లా విద్యాశాఖ పరిధిలో 22, రెవెన్యూ శాఖలో 12, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పరిధిలో 12, మునిసిపాలిటీ, ఎక్సైజ్ శాఖ ఫరిధిలో ఆరు చొప్పున, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఐదు, ఏపీఎస్‌పీడీసీఎల్‌లో నాలుగు, దేవాదాయ, పోలీస్, ఐసీడీఎస్ పరిధిలో మూడు చొప్పున, వ్యవసాయ శాఖ; నీటి పారుదల శాఖ పరిధిలో రెండేసి అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈనెల 28వ తేదీలోపు ఆయా అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



నవోదయపై విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీతో సమీక్షిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

నవోదయ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలి

జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం జవహర్ నవోదయ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జవహర్ నవోదయ కళాశాలలో ప్రతి తరగతిలో కూడా విద్యార్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. కళాశాలలో గల ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి భవిష్యత్ పట్ల ప్రత్యేక అవగాహన కల్పించడంతో పాటు గణితం, సోషల్, సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ బోధనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ కళాశాలలో వర్షపు నీరు, వృథా నీరు బయటకు వెళ్లే విధంగా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మినీ స్టేడియం నుంచి కళాశాల వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే కళాశాల ప్రాంగణాన్ని సందర్శించి డ్రైన్స్, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు, బడ్జెట్ అంచనాలతో పది రోజులలో నివేదిక అందజేయాలని మునిసిపల్ ఇంజనీర్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖాధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి.ప్రియదర్శిని

ఒంగోలు విద్య : దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టేందుకు అందరూ చైతన్యవంతులు కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి.ప్రియదర్శిని పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ పాత సమావేశ మందిరంలో హైస్కూలు ఉపాధ్యాయులకు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మత్తుమందు, మాదక ద్రవ్యాల వినియోగంతో కాపురాలు చిత్తవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో బాటు ఉపాధ్యాయులపై కూడా ఉందని ఆమె సూచించారు. విద్యార్థులు తరచుగా పాఠశాలలకు గైర్హాజరు కావడం, ఎవరితో కలవకుండా ఒంటరిగా ఉండడం, దుందుడుకు స్వభావం కలిగి ఉండడం, కళ్లలో ఎర్ర జీరలు కనిపించడం, కేవలం ఒక వర్గం పిల్లలతోనే కలిసిమెలిసి ఉండడం ఇలాంటి విపరీత లక్షణాలున్న విద్యార్థులను గుర్తించి వారి ప్రవర్తనలో వచ్చే మార్పులు వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఆల్కహాల్, హెరాయిన్, కెఫైన్ వంటి మత్తుపదార్థాలు సేవిస్తే మరణానికి దారి తీస్తుందని తెలిపారు. మత్తు మందు, మాదక ద్రవ్యాలకు సంబంధించి ఉత్పత్తి చేసేవారు, సరఫరాదారులు, విక్రయదారు, వినియోగదారులు ఈ నలుగురు శిక్షార్హులేనని ఆమె స్పష్టం చేశారు. బాధితులకు అండగా ఉండేందుకు, దారి తప్పిన వారిని సన్మార్గంలోకి రప్పించేందుకు పారాలీగల్ వలంటీర్లు, ప్యానల్ లాయర్లు, లీగల్ ఎమర్జెన్సీ క్లినిక్స్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా సేవలందిస్తున్నామన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ.రాజావెంకటాద్రి మాట్లాడుతూ దేశంలో సుమారు 7 కోట్ల మంది మాదక ద్రవ్యాల వినియోగదారులున్నారని వీరిలో 17 శాతం మంది మాదక ద్రవ్యాలకు బానిసలై ఉన్నారన్నారు. దక్షిణ అమెరికాలోని కొలంబియా రాజధాని రొగొట్టాలో అత్యంత ప్రమాదకరమైన మాదకద్రవ్యం స్కాపిలోమైన్ తయారవుతుందని ఇది భారత దేశంలోకి కూడా ప్రవేశించిదన్నారు. మాదక ద్రవ్యాలవినియోగ దారులను కౌన్సిలింగ్ ద్వారా మాన్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వం దీనికి ఎడిక్షన్ సెంటర్లను, రిహాబిలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో బి..విజయభాస్కర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీసుధ తదితరులు డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు, మాదకద్రవ్యాల వినియోగం ఇతర ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ 08592- 233182, వాట్సప్ నెంబరు 9440901058, 08592- 280075 నంబర్లకు పిర్యాదు చేయవచ్చని తెలిపారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి ప్రియదర్శిని

పెరగనున్న మద్యం ధరలు

- వచ్చే నెల నుంచి ప్రీమియం బ్రాండ్‌ల పెంపు

- మీడియం బ్రాండ్‌లు 12 శాతం పెంపు

ఒంగోలు క్రైం : నూతన మద్యం విధానం ద్వారా ఇప్పటికే మద్యం మీడియం బ్రాండ్‌లపై మద్యం 12 శాతం పెంచిన ప్రభుత్వం తిరిగి వచ్చే నెల నుంచి ప్రీమియం బ్రాండ్‌లపై పది శాతం పెంపునకు నిర్ణయం తీసుకుంది. రానున్న పది రోజులలో క్వార్టర్ బాటిల్‌పై రూ.10 నుంచి రూ.15 వరకు పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో నెలకు రూ.70 కోట్ల విలువైన మద్యం విక్రయం జరుగుతుండగా పెరిగిన ధరల మూలంగా మరో రూ.70 లక్షలు అదనంగా ఆదాయం చేకూరుతుంది. ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో మద్యం దుకాణాలకు లైసెన్సు ఫీజు పట్టణ ప్రాంతాలలో రూ11.25 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో రూ.10 లక్షలుగా నిర్ణయించారు. గతంలో లైసెన్సు ఫీజు ద్వారా వచ్చిన ఆదాయం భారీగా పడిపోవడంతో అన్ని మద్యం దుకాణాలకు పర్మిట్ రూంల పేరుతో ఐదు లక్షల లెక్కన వసూలు చేశారు. అప్పటికి లైసెన్సు ఫీజు రూపంలో వచ్చే ఆదాయం తగ్గడంతో మద్యం దుకాణదారుడికి ఇచ్చే కమీషన్ 22 శాతం నుంచి 10 శాతానికి తగ్గించి వచ్చే ఆదాయం ప్రభుత్వ జమ చేసుకుంది. అప్పటికీ అదాయం గతం కన్నా తగ్గడంతో మీడియం, ప్రీమియం బ్రాండ్‌లపై ధరలు పెంచి వసూలు చేసే యోచనలో ఉంది. నెలక్రితమే మీడియం బ్రాండ్‌లపై ధరలు పెంచింది. ఇప్పటికీ ఆ బాటిళ్లపై ఎమ్మార్పీ పాత ధర ఉండడంతో కొనుగోలుదారులకు ఇబ్బందిగా మారింది. ఏసీ ప్రీమియం రూ.120లు, ఇంపీరియల్ బ్లూ రూ.120లు, మెక్‌డోల్ విస్కీ రూ.120లు, అఫీసర్ చాయిస్ రూ.100లకు ధర పెరిగింది. మార్కెట్‌లో ఉన్న బ్లెండడ్ స్పెయిడ్, రాయల్ చాలెంజ్, కైరాన్, బ్లాక్ డాగ్, 100 పైపర్స్ లాంటి ప్రీమియం బ్రాండ్‌లకు 12 శాతం ధర పెంచి విక్రయించాలని ఈ మేరకు ప్రభుత్వ ఆమోదానికి పంపించారు. దీంతో వచ్చే నెల నుంచి అన్ని మద్యం బ్రాండ్‌ల ధరలు పెరగనున్నాయి.

రెడ్‌క్రాస్ సేవలను విస్తృతం చేయాలి

కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు నగరం: రెడ్ క్రాస్ సేవలను విస్తృతం చేయాలని కలెక్టర్ వినయ్‌చంద్ కోరారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రకాశం బ్రాంచి చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ గుండవరపు రాఘవ చేత శనివారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాలోని తన చాంబర్‌లో వినయ్‌చంద్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాఘవతో పాటు కొత్తగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి అడహాక్ కమిటీలో సభ్యులుగా ఎన్నికయిన వారితో కూడా ప్రమాణం చేయించారు. వైస్ ఛైర్మన్ దాడి ఆంజనేయులు, కార్యదర్శి స్టేప్ సీఈవో డాక్టర్ బి.రవి, కోశాధికారి పిన్నక హరిబాబు, కమిటీ సభ్యులు కుద్రా భాస్కరరావు, ఎన్.రామకృష్ణ, బి.శ్రీనివాసులు, బుర్రి తిరుమలరావు, డాక్టర్ షేక్ షకీర్, డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, రాచపూడి శ్రీకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు తీసుకున్న కమిటీ రెడ్‌క్రాస్ సేవలను విస్తృతం చేయటం ద్వారా సమాజంలో మంచి పేరు తీసుకురావాలన్నారు. డాక్టర్ రాఘవ మాట్లాడుతూ ఒంగోలులోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు పూర్వ వైభవం తెస్తామన్నారు. రక్త నిల్వలను తగినన్ని అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రానైట్ యజమానుల నుంచి రెడ్‌క్రాస్ అభివృద్ధికి రూ.కోటి విరాళాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ నిధులతో బ్లడ్ బ్యాంకు అభివృద్ధితోపాటు యోగా, మెడిటేషన్, నైపుణ్యాభివృద్ధి సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు యువతకు తగిన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 29, 30,31 తేదీల్లో స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ మహిళా కళాశాలలో, వచ్చే నెల 5,6,7,తేదీల్లో మార్కాపురంలోని ఎస్వీకేపీ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు ఎన్‌సీఆర్ఎంపీ ప్రోగ్రాం కింద జిల్లాలోని తుఫాన్ షెల్టర్ల పరిధిలో యువతకు శిక్షణ ఏర్పాటు చేయబోతున్నట్లు రాఘవ తెలిపారు.



రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న డాక్టర్ గుండవరపు రాఘవ, అడహాక్ కమిటీ సభ్యులు

నెలాఖరులోగా ఎఫ్‌ఏ-2 పరీక్ష పూర్తిచేయాలి

ఒంగోలు విద్య: జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 6నుంచి 10 తరగతివరకు చదువుతున్న విద్యార్థులకు నెలాఖరులోపు నిర్మాణాత్మక మదింపు పరీక్ష (ఎఫ్ఏ-2) నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఆర్.హనుమంతరావులు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ రూపొందించిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సెప్టెంబర్‌లో ఎస్ఏ-1 పరీక్షలో షెడ్యూలు ప్రకారమే జరుగుతాయని వారు తెలిపారు. పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని వారు కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వినాయక చవితి ఉత్సవాల్లో అపశ్రుతి

- **విద్యుదాఘాతంతో యువకుడి మృతి**
- **మరొకరికి తీవ్ర గాయాలు**

తాళ్లూరు : వినాయకచవితి ఉత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతిచెందాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం తాళ్లూరులో రాములవారిమేడ సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద జరిగింది. గోపిశెట్టి నాగేశ్వర రావు కిరాణా షాపు వద్ద ఖాళీ ప్రదేశంలో వినాయక విగ్రహాఏర్పాట్లు చేశారు.విగ్రహంవద్ద మైకులు ఏర్పా టు చేస్తుండగా వైర్లు విద్యుత్ తీగలకు తగిలి షాక్‌కు గురై దాసరి శ్రీనివాసరావు కుమారుడు సుభాష్(16)మృతి చెందాడు. దళితవాడకు చెందిన పులుగు చిన అంజయ్య కుమారుడు రాజేష్(26)కు తీవ్రగాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుం డగా అనుభవం లేని చిన్నపిల్లలు మైకుల ఏర్పాటుకు పూనుకున్నారు. రాములవారిగుడి వెనుకవైపునున్న రాజబాబు రెండతస్తుల డాబాపై మైకులు ఏర్పాటు చేశారు. 33/11 కెవి విద్యుత్ లైన్‌మీదుగా మైకుకు తీగలు ఏర్పాటు చేశారు. ఆ సమయంలో విద్యుత్ ప్రసారంలేదు. విద్యుత్ రాగానే మైకులు పనిచేస్తున్నదీలేనిదీ తెలుసుకునేందుకు రాజేష్, సుభాష్‌తో పాటు మరికొందరు యతిస్తున్నారు. ఆసమయంలో విద్యుత్ రావటంతో 11కెవిపైగల మైకులకు ఏర్పాటు చేసిన వైరు అంటుకుని మైకు తీగలకు విద్యుత్ ప్రసారం జరిగింది. ఆ సమయంలో మౌత్ పట్టుకున్న సుభాష్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. యాంప్లిఫయర్ పట్టుకున్న రాజేష్ షాక్ గురై స్పృహతప్పి పడిపోయాడు. మరికొందరికి స్వల్పగాయాలయ్యాయి. ఇద్దరినీ హుటాహుటిన వైద్యశాలకు తీసుక వెళ్లగా సుభాష్ చనిపోయాడని నిర్ధారించారు. పండుగరోజునఓకయు వకుడు మృతి చెంది, మరొకరు తీవ్రగాయాలపాలవటం తోగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



సుభాష్ మృతదేహం



తీవ్రగాయాలైన రాజేష్

దర్శి సీఐ కె.రాఘవేంద్ర సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు. సుభాష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు

తాళ్లూరులో విదఛాయలు

పండుగవేళ గ్రామంలోని రెండు కుటుంబాల్లో వి షాద ఛాయలు అలముకున్నాయి. సుభాష్‌ది మధ్యతరగతి కుటుంబం. తండ్రి దాసరిశ్రీనివాసరావు చిరుఉద్యోగం చేస్తున్నారు. తల్లి గెదెలను మేపుతూ జీవనం సాగిస్తున్నారు. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు బీటెక్ చేస్తుండగా, రెండోకుమారుడు మృతుడు సుభాష్ ఒంగోలులో ఇంటర్ ప్రథమసంవత్సరం చదువుతున్నాడు. వినాయక చవితి సందర్భంగా గురువారం రాత్రి ఇంటికి వచ్చాడు. స్నేహితులతో కలిసి పూజాకార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపాడు. విద్యుదాఘాతంతో మృతిచెం దడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధిస్తున్నారు. రాజేష్‌ది నిరుపేద కుటుంబం. తల్లీదండ్రులు కూలీనాలీ చేసి కుమారుడిని ఎంబీఏ వరకు చదివించారు. ఉద్యోగం రాకపోవడంతో రాజేష్ సోడాకొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు.

వృద్ధాప్యంలో ఎంత కష్టం!

తల్లిని రోడ్డుపై వదిలి వెళ్లిన కన్నబిడ్డలు

కౌన్సెలింగ్ ఇచ్చి వారివద్దకు పంపిన పోలీసులు

సింగరాయకొండ రూరల్: నవమాసాలు మోసి కని పెంచిన తల్లి వృద్ధాప్యంలో బిడ్డలకు భారమైంది. తను పస్తులుండి బిడ్డలకు కపునిండా పెట్టుకుని గంజి నీళ్లతో సరిపెట్టుకున్న ఆతల్లికి చరమాంకంలో గుప్పె డు మెతుకులు పెట్టడం ఆ బిడ్డలకు కష్టమైంది. భర్త చనిపోతే తన రెక్కల కష్టంతోనే ఇద్దరు బిడ్డలను పెంచి పెద్దచేసి వారిని ప్రయోజకులను చేసిన ఆ తల్లిని వారిద్దరు నిర్దయగా నడిరోడ్డుపై వదిలేసి వెళ్లి పోయారు. ఈ హృదయ విదారక సంఘటన సింగరాయకొండ పట్టణంలో శనివారం జరిగింది. మండలంలోని నర్రావానిపాలెంకు చెందిన 82 ఏళ్ల కొనికి కోటమ్మను కూరగాయల మార్కెట్ సమీపంలో



వృద్ధురాలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తున్న ఎస్ఐ హజరత్తయ్య

స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద మంచంతో సహా తీసుకొచ్చి బిడ్డలు వదిలి వెళ్ళారు. కోటమ్మకు ఒక కొడుకు, ఒక కూతురు. భర్త చనిపోవడంతో కోటమ్మ తన రెక్కల కష్టంతోనే బిడ్డలిద్దరినీ ఉన్నత స్థితికి చేర్చింది. వారికి భారం కాకూడదని ఏడాది క్రితం పొలాల్లో గేదెల పేడను ఒక దిబ్బలా వేసుకొని దానిని రైతులకు అమ్ముకొని జీవనం కొనసాగించింది. ఇటీవల ఆమె ఆరోగ్యం క్షీణించడంతో బిడ్డల ఆసరా కోసం ఎదురు చూసింది. అయితే ఆమె పిల్లలిద్దరు రోడ్డుపై వది లేశారు. ఆమె దయనీయ స్థితిని గమనించి స్థానికులు అల్పాహారం అందించారు. ఆ వృద్ధురాలు ఇప్పటికీ తన బిడ్డల పేర్లను బయటకి చెప్పడం లేదంటే పేగు బంధం అడ్డం వచ్చి నాకు ఏమీ తెలియదని దాటవే సింది. అటువైపుగా వెళ్తున్న తన ఊరి వారు ఆమెను కొనికి కోటమ్మగా గుర్తించారు. అప్పుడు విషయం అడగగా వృద్ధురాలు స్థానికులకు సంఘటన చెప్ప డంతో వారి మనసులు కలచివేసింది.

ఎస్ఐ హజరత్తయ్య తన సిబ్బందితో వచ్చి పోలీస్ స్టేషన్‌కు ఆమెను తీసుకెళ్ళారు. వివరాలు అడగగా తనది నర్రవానిపాలెం అని, ఇద్దరు బిడ్డలు అని చెప్పింది. వెంటనే ఎస్ఐ తన సిబ్బందిని ఆ గ్రామానికి పంపించి ఆము బిడకడలపే పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇటువంటి తప్పులు మరలా పునరావృత్తమైతే సహించేది లేదని బిడ్డల వెంట ఆ తల్లిని పంపించారు.

ఆన్‌లైన్ సమాచారంతో మోసపోయిన ముప్పవరం వాసి

పంగులూరు: మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన శొంటి లక్ష్మీనారాయణ తమ ఫోన్‌కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి శ్యామ్‌సన్ జె 7 నెంబరుగల ఫోన్ లక్కీ డ్రా ద్వారా వచ్చిందని 14 వేల విలువ చేసే ఫోన్‌ను 4 వేలకే ఇస్తామని తమ అ డ్రస్సు తెలపాలని అడగడం జరిగింది. తనకు అందిన సమాచారం నిజమనుకొని లక్ష్మీనారాయణ పూర్తి అ డ్రస్సును తెలియజేశాడు. ఈ అ డ్రస్సుకు శనివారం ఫోన్ పంపిస్తున్నామని పోస్టాఫీసు ద్వారా దీనిని 4 వేలు చెల్లించి తీసుకోవాలని మరలా ఫోన్ చేయగా నిజమనుకొని 4 వేలు చెల్లించి తన అ డ్రస్సుతో వచ్చిన పార్శిల్‌ను తీసుకున్నాడు. తీరా పార్శిల్‌ను తెరిచి చూడగా అందులో ఏటిఎం కార్డులు పెట్టుకునేందుకు వినియోగించే రెండు బాక్సులు, లెదర్ బెల్టు మా త్రమేఉన్నాయి. ఫోన్ వస్తుందని ఆశతో డబ్బులు చెల్లించిన లక్ష్మీనారాయణ అట్ట పెట్టెలో ఉన్న వస్తువులను చూసి విస్తుపోయారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జరుగుమల్లి: అద్దంకి మండలం నాగులపాడుకు చెందిన వాసులు ఉలవపాడు నుంచి వినాయకుని విగ్రహాన్ని తీసుకుని వస్తుండగా వావిలేటిపాడు వద్ద వెనుక నుంచి వస్తున్న స్కార్పియో వాహనం ముందువెళుతున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టరు ట్రక్కుబోల్తా పడటంతో అందులో ఉన్న సృజన కుమార్, బ్రహ్మంలకు గాయాలయ్యాయి. 108లో వారిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ఆటో తిరగబడి ముగ్గురికి గాయాలు

పంగులూరు: మండలంలోని బైట మంజులూరు వద్ద 5వ నెంబరు జాతీయ రహదారిపై డివైడర్లను ఢీకొని ఆ టో తిరగబడ్డ సంఘటన శనివారం జరిగింది. ముప్పవరం నుండి బైటమంజులూరు వైపు వెళ్తున్న ఏపి 27 టిఎస్ 0784 నెంబరు గల ఆ టో ఎదురుగా వస్తున్న ద్విచ క్రవాహనాన్ని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొని తిరగబడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న గ్రామానికి చెందిన ఎస్ రవి, అయ్యప్ప, చిన్న వెంకయ్యలకు గాయాలయ్యాయి. హైవే ఆంబులెన్స్ సిబ్బంది హరిబాబు, చం ద్రశేఖర్, కె శ్రీను క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.


తాగునీటి అవసరాలకు సాగర్ నీటిని విడుదల చేయాలి


ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకొని సాగర్ నుంచి ఐదు టిఎంసిల నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఒంగోలు లోక్‌సభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో 292 తాగునీటి చెరువులు పూర్తిగా ఎండి పోయాయని, పశ్చిమ ప్రాంతంలో ఈ పరిస్థితి మరింత దారు ణంగా ఉందన్నారు. సుమారు 420 అవాస ప్రాంతాల్లో నీరు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. ఈ విషయంపై కలెక్టర్ వినయ్‌చంద్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చెలగాటం అడే విధానాలను ఉపసం హరించుకోకోవాలని, 143జివోను రద్దు చేసి 493 జీవోను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈవిషయంపై కలెక్టర్ వినయ్ చంద్‌తో ఫోన్‌లో శనివారం మాట్లాడారు.

ఉపాధ్యాయురాలికి తీవ్రగాయాలు

చీరాలటౌన్ : పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయురాలు స్కూటీపై నుండి పడి తీవ్రగాయాలపాలైన సంఘటన శనివారం కొత్తపేటలో జరిగింది. చీరాల అవుట్‌పోస్ట్ పోలీసులు వివరాల ప్రకారం పేరాల బాలాజీథియేటర్ సమీపంలో నివాసముండే లావణ్య కొత్తపేటలోని ఒక ప్రవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. శనివారం మధ్యాహ్నం ఇంటి నుండి పాఠశాలకు వెళుతుండగా ఏకెపీ కళాశాల ఎదురు సందులో స్పీడ్‌బ్రేకర్ల వద్ద స్కూటీపై నుండి పడి చేతులు, కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. 108వాహనం ద్వారా చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు రిఫర్‌చేశారు.


చీరాల కొట్లబజారులో ఏర్పాటు చేసిన బాహుబలి వినాయకుడు


మార్కాపురం రాజాజీ వీధిలోకొలువు తీరిన గణనాథుడు


త్రిపురాంతకం బ్రహ్మంగారి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడు



వలేటివారిపాలెంలో ప్రత్యేక అలంకరణలో వినాయకస్వామి


సంతమాగులూరు మండలం కామేపల్లిలో శాకముల వినాయకుడు

ఘనంగా వినాయకచవితి వేడుకలు


అద్దంకి ఎన్ఎస్‌పీ కాలనీలో వినాయక వి గ్రహం వద్ద పూజలు


చీరాలలో శివుని చేతిలో శంఖంపై గణనాథుడు


కంభంలో నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులు

వాడవాడలా వెలసిన పందిళ్లు

ఒంగోలు కల్చరల్: వినాయక చవితి పండుగను శుక్రవారం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఎక్కువ సంఖ్యలో వినాయక మండపాలు వెలిశాయి. ఒక్క ఒంగోలు నగరంలోనే చిన్నా పెద్దా దాదాపు వందకుపైగా విగ్రహాలను నవరాత్రి మండపాలలో ఉంచారు. వీటిలో ఈ సంవత్సరం పర్యావరణాన్ని చాటిచెబుతూ మట్టివినాయక విగ్రహాలు ఎక్కువగా కనిపించాయి. అంతేకాకుండా ప్రజలు ఇళ్లలో పూజించుకోవటానికి దాదాపు పదివేలకుపైగా మట్టి వినాయక ప్రతిమలను వివిధ స్వచ్ఛంద సంస్థలు పంపిణీ చేశాయి. ఇక ఇదే బాటలో కొంత మంది ఔత్సాహికులు వివిధ రకాల విగ్రహాలను నెలకొల్పారు. ఒంగోలు రామ్‌నగర్ బధిరుల పాఠశాల వద్ద పేపరు వినాయకుడు, అంజయ్యరోడ్‌లోని బి.సి.సంక్షేమభవన్‌లో ఇసుకతో తయారుచేసిన సైకత వినాయకుడు, సుజాతనగర్ 8వ లైనులో డ్రైఫ్రూట్స్ వినాయకుడు, జక్రయ్య ఆసుపత్రి వద్ద చాటలు, గంపలు తో ఏర్పాటు చేసిన ఇగ్లూ వినాయకుడు పర్యావరణ ప్రాముఖ్యతను చాటి చెప్పటమే కాకుండా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అటు రంగుతోటలో వందలాది చిన్న మట్టి వినాయక ప్రతిమలతో భారీ వినాయక విగ్రహాన్ని తయారు చేసి పూజిస్తున్నారు. ఒంగోలులో ప్రధాన వాణిజ్య సముదాయమైన బాపూజీ కాంప్లెక్స్‌లో ప్రతి వీధిలో వ్యాపారులు పోటీపడి వినాయక విగ్రహాలను నెలకొల్పారు. గాంధీరోడ్‌లోనూ భారీ వినాయక విగ్రహాలను నెలకొల్పారు.


ఒంగోలు గాంధీరోడ్డులో ఏర్పాటు చేసిన మందిర వినాయకుడు


ఎర్రగొండ పాలెంలో భారీ వినాయకుడికి పూజలు


నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాథులు

కంభం : కంభం, కందులాపురం సెంటర్లలో ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను, కందులాపురం, సైదాపురం, రావిపాడు, చిన్నకంభం, పోరుమామిళ్ళపల్లి, యర్రబాలెం, తురిమెళ్ళ, పెద్దనల్లకాల్వ తదితర గ్రామాలలో మండపాలు ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలను రాచర్ల మండలం చినగానిపల్లెలోని రామన్నకతువకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. కంభంలో నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మార్కాపురం డీఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, పది మంది ఎస్ఐలు, 25 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 200 మంది పోలీసులు, 150 మంది హోంగార్డులు బందోబస్తు నిర్వహించారు.



చీమకుర్తిలో పూజల్లో పాల్గొన్న మంత్రి శిద్దా దంపతులు


దర్శి బస్టాండ్ సెంటర్‌లో వినాయకుడు


చీమకుర్తిలో బాబా పక్కన వినాయకుడు


ఒంగోలు గద్దలగుంటలో ఏర్పాటు చేసిన రథం వినాయకుడు


ఒంగోలు ఆంధ్రజ్యోతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టిగణపతికి పూజలు చేస్తున్న బ్రాంచ్ మేనేజర్ ఐవీ సుబ్బారావు


ఒంగోలు రంగుతోటలో చిన్న వినాయక ప్రతిమలతో ఏర్పాటు చేసిన గణనాథుడు


గిద్దలూరు సంజీవరెడ్డినగర్‌లో గణపతి పూజలో ఎమ్మెల్యే


పర్చూరు తూర్పువీధిలో గణనాథుడు


అద్దంకి వద్ద గుండ్లకమ్మ నదిలో ప్రవహిస్తున్న వర్షపు నీరు


బల్లికురవ మండలం కొప్పెరపాలెంలో పంట పొలాల మీదుగా పారుతున్న వర్షపు నీరు


రాచర్ల మండలం రామన్నకతువ నుంచి ప్రవహిస్తున్న నీరు

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

రెండేళ్లుగా సరైన వర్షాలు లేక వెలవెలబోయిన సాగునీటి వనరులు నేడు వర్షపు నీటితో కళకళలాడుతున్నాయి. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. తూర్పు ప్రాంతంలో ముసురు పట్టి కురియడంతో పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని చోట్ల వేసిన పంటలు నీట మునిగాయి. ఇంకొల్లు, అద్దంకి, మార్టూరు, పర్చూరు , చీరాల, రాచర్ల, త్రిపురాంతకం, కంభం, గిద్దలూరు వద్ద చప్టాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల రాకపోకలు స్తంభించాయి. గుండ్లకమ్మ, సగిలేరు జలకళ సంతరించుకున్నాయి. పశ్చిమ ప్రాంతంలో చెక్‌డ్యాంలు, రాతి కత్తువలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇన్నాళ్లు సాగునీటి కోసం ఇబ్బందులు పడ్డ రైతులు భారీ వర్షాలకు నీటి చేరికతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పంటల సాగు ముమ్మరం కావడంతో పాటు వరి కూడా సాగయ్యే అవకాశం ఏర్పడింది.


అద్దంకి మండలం తిమ్మన్నపాలెం వద్ద చెరువును తలపిస్తున్న పొలాలు


యర్రబాలెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ


ఇంకొల్లు మండలం నాగండ్ల వద్ద పొంగి ప్రవహిస్తున్న వాగు


మార్టూరు వాగులో ఉధృతంగా ప్రవహిస్తున్న


అద్దంకి మండలం చినకొత్తపల్లి వాగులోకి చేరిన వర్షపు నీరు


భారీ వర్షాలకు నీరు రావటంతో నిండిన ఎర్రగొండపాలెం తెల్లగట్ల చెరువు


గిద్దలూరు వద్ద సగిలేరు పరవళ్లు

త్రిపురాంతకంలో పొలాల్లో నిలిచిన నీరు




దొనకొండలో పత్తి చేలో నిలిచిన వర్షపు నీరు



సంతరావూరు బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపు నీరు


ఇంకొల్లులో నీటమునిగిన పొలాల్లో నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపునీరు

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, ఖుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్ర వేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) x = y or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= {}^{10}P_4 = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
$= 150000 \times 5 + 450000 \times 7 =$ ₹ 39,00,000
Total investment made by Lucky
$= 625000 \times 7 =$ ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
$= 3900000 : 4375000 : 500000\,a$
$= 156 : 175 : 20a$
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
$= 108240 - 37440 - 42000$
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరే చర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut


మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

ఆంధ్రజ్యోతి
12
ఎర్రగొండపాలెం
ప్రకాశం • ఆదివారం 27 ఆగస్టు 2017
ఎర్రగొండపాలెం | పుల్లలచెరువు | పెద్ద దోర్నాల | పెద్దారవీడు | త్రిపురాంతకం

విద్యతోనే గ్రామాభివృద్ధి

త్రిపురాంతకం: విద్యతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ ఎన్.సురేష్ అన్నారు. మండలంలోని లేళ్ళపల్లి పంచాయతీలోని దువ్వలి గ్రామంలో వయోజన విద్యాకేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ అక్షరాశ్యులు కావాలని, కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు. మదర్‌థెరీసాలా సేవాదృకృదంతో సమాజసేవ చేయాలని అన్నారు. అనంతరం రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు.



కుంటలు డ్యాంలలో జల కళ

త్రిపురాంతకం: మండలంలోని పలు గ్రామాలలో గురువారం రాత్రి నుండి శుక్రవారం వరకు వర్షాలు కురిశాయి. కొన్ని గ్రామాలలో పంట పొలాల్లో వర్షపు నీరు నిలవగా, పలుచోట్ల పొలాలపై నుండి ప్రవహించింది. ఆయా పొలాలను వ్యవసాయాధికారి డి.బాలాజీనాయక్ పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఉపాధి హామీ, వాటర్‌షెడ్ నిర్మించిన నీటికుంటలు, చెక్‌డ్యాంలకు జలకళ వచ్చింది. త్రిపురాంతకంతోపాటు మిట్టపాలెం, రామసముద్రం, లేళ్ళపల్లి, రాజుపాలెం, వెల్లంపల్లి, టణపవరం, మేడపి, అన్నసముద్రం, వెంగాయపాలెం గ్రామాలలో కురిసిన వర్షాలకు నీటి కుంటలు, చెక్ డ్యాంలు కళకళలాడుతున్నాయి. వెంగాయపాలెంలో వర్షపునీరు నివాసాల్లోకి చేరింది.

భక్తిశ్రద్ధలతో వినాయకచవితి

- వాడవాడలా మొదలైన ఘణేష్ ఉత్సవాలు
- కమిటీల భారీ ఏర్పాట్లు

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయకచవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పలుచోట్ల భారీ వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. పలు మండపాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలకరించారు. కొలుకుల సెంటరులో ఫ్రెండ్స్ యూత్ 16 అడుగుల ఎత్తుగల గణేశుని ప్రతిమను ఏర్పాటు చేశారు. పుల్లలచెరువు సెంటరులో 14 అడుగుల ఎత్తుగుల వినాయకుడిని, వేగినాటికోటయ్య వీధి, స్టేట్ బ్యాంక్ బజారు, అమ్మవారి శాల, అయ్యప్పనగర్ వద్ద వినాయక మండపాలు వెలిశాయి. కొలుకుల సెంటరు, పుల్లలచెరువు సెంటరలో 11రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామని కమిటీ నాయకులు తెలిపారు. శనివారం యధావిధిగా పూజలు నిర్వహించి భక్తతలకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, భకులు& పూజల్లో పాల్గొనాలని కోరారు.


పెద్దారవీడులో పూజలు చేస్తున్న చిన్నారులు



త్రిపురాంతకం: వినాయకచవితి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకునికి పత్రి, పండ్లు, ఉండ్రాళ్ళతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిపురాంతకంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో, బ్రహ్మంగారికాలనీలో, కోదండరామస్వామి ఆలయంలో, తూర్పు, ఉత్తరపుబజార్లలోభారీ గణనాదులను ఏర్పాటు చేశారు. పూజల అనంతరం ఇళ్ళలో ఏర్పాటు చేసిన గణనాదులకు శనివారం పలు ప్రాంతాల్లో నిమజ్జనం నిర్వహించారు.

పెద్దారవీడు : మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం వినాయకచవితిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద జరిగే పూజల్లో మహిళలు, చిన్నారులు పాల్గొంటున్నారు.


త్రిపురాంతకం కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద కొలువుదీరిన వినాయకుడు

పుల్లలచెరువు : వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గాంధిబొమ్మ సెంటర్, కమ్మవారిపాలెంలో, కొత్తూరు, కవలకుంట్ల, ముటుకుల, చాపలమడుగు, ఉమ్మడివరం, మర్రివేముల గ్రామాల్లో పిల్లలు, పెద్దలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

అడవులతోనే జీవకోటి మనుగడ : డా.మన్నె


మాట్లాడుతున్న డా.మన్నె రవీంద్ర

ఎర్రగొండపాలెం: అడవులు దట్టంగా ఉన్నపుడే సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయని, చెట్లు పెంచి పకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు మన్నె రవీంద్ర అన్నారు. శనివారం 68 వన మహోత్సవంలో భాగంగా వనం-మనం కార్యక్రమాన్ని ఎర్రగొండపాలెం అటవీ ప్రాంతం పిల్లికుంట తాండావద్ద విత్తనపు బంతులను విసిరారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మన్నె రవీంద్ర ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమానికి రేంజరు జ్ఞాన ప్రకాశరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవ జీవనం ముడిపడివుందని, చెట్లు ఎక్కువగా ఉన్నప్పుడే ఆక్సిజన్ శాతం పెరుగుతుందని, జీవకోటి ప్రాణాధారమైన వృక్షాలను సంరక్షించడం బాధ్యత అని పేర్కొన్నారు. అడవులు ఉన్నప్పుడే వరాలు పడతాయని, వర్షాలు పడితేనే తాగు, సాగు నీటి సమస్యలు ఉండవని చెప్పారు. అడవులలో చెట్లు నుంచి వచ్చే ఫలసాయంతో గిరిజనులు జీవనం చేయడం ఆదినుంచి ఉన్న సాంప్రదాయం అని అన్నారు. ప్రతి పాఠశాలలో వనం-మనం కార్యక్రమం ద్వారా విద్యార్థులు మొక్కలు నాటి పెంచాలన్నారు. గురుకుల విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటి వనం మనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తెలుగుదేశం ప్రభుత్వం అడవుల అభివృద్ధి, మొక్కల పెంపకం మహాయజ్ఞంలా నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో గంజివారిపల్లె ఫారెస్టు రేంజరు నాగరాజారావు, మిల్లంపల్లి సర్పంచి పెద్ద రాజయ్య, మాజీ సర్పంచి సుబ్బారావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరీసా జయంతి

ఎర్రగొండపాలెం : మదర్ థెరీసా సేవలు, ఆశయాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఉపవిద్యాశాఖాధికారి కాశీ ఈశ్వరరావు అన్నారు. మదర్ జయంతి వేడుకలను స్థానిక యూపీ పాఠశాలలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో ఉన్న మదర్ థెరీసా విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. సేవలతో ఆమె అందరికీ అమ్మ అయ్యారని కీర్తించారు.



త్రిపురాంతకంలో మదర్‌కు నివాళి

కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయలు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మదర్ థెరీసా జయంతి వేడుకను నిర్వహించారు. ప్రిన్సిపాల్ కృష్ణనాయక్ మదర్ సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: మదర్‌థెరీసా జయంతిని త్రిపురాంతకంలోని అంబేద్కర్ కళా ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో మదర్‌థెరీసా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మానవసేవే మాధవసేవగా ఆమె జీవితం అందరికీ ఆదర్శమని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఎంసీహెచ్.నారాయణ, రవి, వెంగళరావు, ఫిలిప్, బాలస్వామి, ప్రభాకర్, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టం అమలుపై సమీక్ష

త్రిపురాంతకం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో అకడమిక్ క్యాలెండర్‌ను నిర్వహించాలని ఎంఈవో కెటి మల్లికార్జుననాయక్ అన్నారు. స్థానిక ఎమ్మార్సీలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో విద్యాహక్కు చట్టం అమలుతీరుపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎంసీ కమిటీ నిర్ణయించిన ఫీజులను వసూలు చేయాలని, ఫైర్ సర్టిఫికెట్లు రెన్యువల్ చేయించుకోవాలని, పాఠ్యపుస్తకాల బరువు విద్యార్థి బరువులో 10 శాతానికి మించకూడదన్నారు. సమావేశంలో సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : బాలల హక్కులపై అవగాహన కలిగివుండాలని మహిళా సమతా సొసైటీ కార్యకర్త నారాయణమ్మ అన్నారు. సుంకేశుల, పాఠశాలలో నిర్వహించిన సదస్సులో బాలల హక్కులపై అవగాహన కలిగియుండాలని, బాల్య వివాహాలు చేసుకొంటే వచ్చే అనర్ధాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన ప్రైవేటు బస్సు

ఎర్రగొండపాలెం : బోయలపల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు మూలమలుపువద్ద అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్లిపోయిన ఘటన శక్రవారం జరిగింది. 40 మందితో హైదరాబాద్ నుంచి వస్తున్న బస్సు అదుపుతప్పిన ఘటనలో ముగ్గురు గాయపడగా, మిగిలనవారు క్షేమంగా బయటపడ్డారు. అలాగే వై.కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో కారు అదుపుతప్పి సమీప పొలాల్లోకి దూసుకువచ్చింది.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

పెద్దారవీడు : మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత ఫాఠశాలలో శనివారం ఉపశిద్యాధికారి కాశీశ్వరరావు ఆకిస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని, తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐసీడబ్ల్యూఏలో జాతీయ ర్యాంక్

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపరం పట్టణంలోని తూర్పువీధికి చెందిన అమ్మిరెడ్డి రవి చంద్రారెడ్డి ఐసీడబ్ల్యూఏలో జాతీయ స్థాయి 18వ ర్యాంకు సాధించాడు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఐసిడబ్లుఎ 2016 చివరి పరీక్షలో విద్యార్థి హాజరై ప్రతిభ చాటాడు. విజయవాడ శాతవాహన కళాశాల కేంద్రంగా జూన్‌లో ఈ పరీక్ష రాశారు. జాతీయ స్థాయిలో మంచిర్యాంకు సాధించడంపై విద్యావేత్తలు, పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రైతులు అభినందించారు.

వైభవంగా వినాయకచవితి ఉత్సవాలు

- వాడవాడలా కొలువుదీరిన గణనాథులు
- భక్తి శ్రద్ధలతో పూజలు


మార్కాపురంవన్‌టౌన్: వినాయక చవితి పర్వదినాన్ని మార్కాపురం పట్టణం, మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా గణేష్‌ను విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఉదయాన్నే తలంటు స్నానాలు చేసి ఇళ్ల వద్ద వినాయకుని విగ్రహాలకు పత్రి సమర్పించి పూజలు నిర్వహించారు. ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. 5వ వార్డు విజయలక్ష్మీ వీధిలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధికా మల్లికార్జున్ దంపతులు, రాజాజీ వీధిలోని వినాయకుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద కూడా కందుల నారాయణరెడ్డి పూజలు నిర్వహించారు. వడ్డేబజారులో చిల్లర నాణాలు 50వేల రూపాయలతో ఏర్పాటు చేసిన విగ్రహం ఆకట్టుకుంది.

పొదిలి : పొదిలి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వనాథపురంలోని కాలేజ్ రోడ్డు, సాయిబాబా గుడి, విరాట్‌నగర్, వైఎస్ఆర్ రెడ్డినగర్, మార్కాపురం అడ్డరోడ్డు, అమ్మవారిశాలవీధి, శివాలయం వీధి, మెయిన్ రోడ్డు, రథం రోడ్డు, పోస్టాఫీసు వీధి, హరికృష్ణ సమీప హాల్, పొదిలిమ్మ గుడి, పెద బస్టాండ్, రామాలయ గుడి, దాసరిగడ్డ, బాలాజీ నగర్, ఆంజనేయస్వామి గుడి, సబ్‌స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మందిరాలు ఏర్పాటు చేశారు. 2వ రోజు శనివారం వినా యక పూజలు నిర్వహించి, భక్తుల తీర్థప్రసాదములు పంపిణీ చేశారు. వరుసగా 9 రోజులు పాటు పూజలు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం, సాయంత్రం నిర్వహించే పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా వాణిజ్య విభాగ మాజీ అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వర రావు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా నాయకులు వాకా వెంకటరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్, జిల్లా టీడీపీ కార్యదర్శులు ఆవులూరి యలమంద, శ్రావణి వెంకటేశ్వర్లు, మండల నాయకులు తెలుగు యువత కార్యదర్శి తానికొండ వెంకట్రావు, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, నాయకులు రమేష్, కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, వెన్నా రామిరెడ్డి, వాకా సుబ్బారెడ్డి, చీమట నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల : మండలంలో పలు గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చినారికట్ల, పెదారికట్ల, ఇరసలగుండం, కొనకనమిట్ల, సిద్దవరం, గొట్లగట్టు, మునగపాడు, నాగరాజుకుంటతోపాటు పలు గ్రామాలలో మండపాలను ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు.


ఎస్టేట్‌లో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల


వడ్డే బజారులో చిల్లర నాణాల వినాయకుడు


అద్దాల మండపం

వాసవీమాత ఆలయంలో అద్దాల మండపం

మార్కాపురంవన్‌టౌన్: శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి రూ.7లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా అద్దాల మండపంను నిర్మించారు. టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు, 6వ వార్డు కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జునరావు శనివారం ప్రారంభించారు. దాత సకలా నరసింహులు ఆర్థిక సహాయంతో అద్దాలమండపం ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి చాటకొండ వరచక్రపాణి, కోశాధికారి చక్కా మధుసూధనరావు, సభ్యులు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అ.వో.పా నాయకులు, వాణిజ్య ప్రముఖులు పాల్గొన్నారు.

నిండిన చెరువులు

పుల్లలచెరువు : గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి మండంలోని చెరువులకు జల కళ వచ్చింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో చెరువుల్లో నీరు చేరింది. సాగులో వున్న కంది, పత్తి, మిరప పంటలకు మేలు జరుగుతుందని రైతులు ఆశిస్తున్నారు. తాటి వీరన్న చెరువుకు సప్లై చానెల్‌కు అడ్డుకట్ట కారణంగా నీరు రాలేదు. వరుసగా కురిసిన వానలకు చాపలమడుగు గ్రామానికి చెందిన బూచిరాజు గురవయ్య పూరిళ్లు కూలిపోయింది

గిరిజన గూడెంలో వైద్య శిబిరం

పుల్లలచెరువు : గిరిజను సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు మందస్తుగా ముటకుల వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శనివారం తెల్లగట్ల గూడెంలో 100 మందికి వైద్య పరిక్షలు నిర్వహించారు. తహసీల్దార్ ఎం.రవికుమార్, డాక్టరు ధర్మ నాయక్, ఏఆర్‌ఐ వీరయ్య ఆధ్వర్యంలో వైద్య పరిక్షలు నిర్వహించి మందులు అందించారు. పలువురికి జ్వరం, దగ్గ ఉన్నట్లు గుర్తించారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి : కందుల


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పెద్దారవీడు : ప్రతిఒక్కరు పర్యావరణాన్ని కాపాడుకోవలని మార్కాపురం మాజీ ఎంఎల్ఎ కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని దేవరాజుగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీఎఫ్‌వో జయచంద్రరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యత దెబ్బతిని సక్రమంగా వర్షాలు పడకపోవడం వలన ప్రభుత్వం వనం-మనం కార్యక్రమం ద్వారా పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందన్నారు. వాటిని ప్రతిఒక్కరు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. డీఎఫ్‌వో మొక్కల పెంపకం, అడవుల ఆవశ్యక్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండ అవరణ, పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటరెడ్డి, హెచ్ఎం వై.సత్యనారాయణరెడ్డి, అటవీశాఖ సిబ్బంది, ఫకృద్దీనన్, ఎఫ్‌డీవో సోమశేఖర్, ఏబీవో అన్వర్‌బాషా, రవికుమార్, ఎం మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని తోకపల్లె గ్రామంలో శనివారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రోహిణికుమారి ఆద్వర్యంలో వనం మనం కార్యక్రమం సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో లక్ష్మీతులసి, ఎంపీయూపీ పాఠశాల హెచ్ఎం బాలునాయక్, ఉపాధ్యాయులు డి.ఎలిజబెత్ రాణి, డి ప్రసాద్‌రెడ్డి, ఎ శ్రీనివాసులు, డి.విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పిల్లల బరువును చూస్తున్న కార్యకర్తలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం చేయాలి

పెద్దారవీడు : గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న అన్న అమృతహస్తం భోజనాన్ని తినాలని మార్కాపురం రూరల్ సీడీపీవో షేక్ రమిజాభాను అన్నారు. శనివారం పెద్దారవీడు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సదర్భంగా చిన్నారుల బరువు, ఎత్తును చూశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఐవీఎన్ కృష్ణవేణి, హేమలత, కార్యకర్తలు సావిత్రి, దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

మార్కాపురం

జగదీశ్వరీ	- జయజానకి నాయక
విజయా	- ఫిదా
శ్రీనివాస	- నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	- ఆనందోబ్రహ్మ
సాయిబాలాజి	- వివేకం
విశ్వేశ్వర	- అర్జున్‌రెడ్డి

పొదిలి

వెంకటేశ్వర	- లై
హరికృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర	- జయ జానకి నాయక

పశ్చిమంలో వరుస దొంగతనాలు

మార్కాపురంటౌన్ : మార్కాపురం డివిజన్‌లోని కొన్ని మండలాల్లో వరుసదొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి. కంభం, కొమరోలు ప్రాంతాల్లో అధికంగా జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈనెల 21 నుంచి వరుసగా చోరీలు జరిగాయి. కొమరోలులోని సాయిబాబా ఆలయంలో చోరీ విషయం తెలిసిందే. ఆలయంలో సీసీ కెమేరాలు పగులగొట్టి హుండీలో నగదును ఎత్తుకుపోయారు. కంభంలో చిన్నచిన్న దొంగతనాలతో పోలీసుల గస్తీని పెంచారు. దీంతో పల్లెలపై దృష్టి సారించారు. ఈనెల 22న కంభం మండలం పోరుమామిళ్లపల్లిలో ఊరు వెళ్లిన మూడు ఇళ్లల్లో నగదు, బంగారు, వెండి ఆభరణాలు అపహరించారు. పోలీసులు కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా పెంచారు. ఈ విషయంపై డీఎస్పీ ఎన్‌వి రామాంజనేయులు మాట్లాడుతూ పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని, త్వరలోనే దొంగలను కూడా పట్టుకుంటామని చెప్పారు.

హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలి

మార్కాపురంవన్‌టౌన్: ప్రతిపౌరుడు హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలని 6వ అదనపు జిల్లా జడ్జి జి రామకృష్ణ అన్నారు. స్థానిక సాయిబాలాజి మోడల్ పాఠశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ దశ నుంచే న్యాయవిజ్ఞానం అవసరమని అన్నారు. న్యాయంపై అవగాహన పెంచుకొని నిరక్షరాస్యులకు సహాయపడాలన్నారు. భారత రాజ్యాంగం న్యాయ సహాయ హక్కు, పోలీసు, కోర్టులు, సమాచార హక్కు చట్టం తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీనివాసనాయక్, పఠాన్ షియాజ్ ఖాన్, బి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ కె రంగయ్య, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి రామకృష్ణ



రంగులు వేయండి

టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి


i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket
brook
cloak
cottage
grandma
hood
hungry
lunch
nightgown
wolf
woods
woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

సాగుకు ఊతం

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లాలో ఏడాదిగా సరైన వర్షం లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్న ప్రజలకు గురు, శుక్రవారాల్లో కురిసిన వర్షం ఊరటనిచ్చింది. రెండు రోజుల్లో సగటున జిల్లాలో 50.5 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది ఇదే భారీ వర్షమని ఆయా ప్రాంతాల ప్రజలు పేర్కొంటున్నారు. తాజా వర్షాలు ఇప్పటికే సాగులో ఉన్న పైర్లకు మేలు చేకూర్చగా, మిగిలిన విస్తీర్ణంలోనూ పంటల సాగు ఊపందుకోనుంది. ఇంచుమించు మూడేళ్లుగా నీటి జాలు లేక ఎండిపోయి ఉన్న గుండ్లకమ్మ ఈ వర్షాలతో జలకళ సంతరించుకుంది. అలాగే అత్యధిక ప్రాంతాల్లో వాగులు, వంకలు, పొలాల్లోని కుంటలతో పాటు అక్కడక్కడా చెరువుల్లోకి నీరు చేరింది. తాజా వర్షాలతో పలు ప్రాంతాలలో వినాయక చవితి వేడుకలకు ఆటంకం ఏర్పడింది.



అద్దంకి ప్రాంతంలో ట్రాక్టర్‌తో దుక్కులు దున్నుతున్న దృశ్యం

ఈ నెలలో 169.9 మి.మీ వర్షపాతం

జిల్లాలో ఆగస్టులో సాధారణ వర్షపాతం 107 మి.మీ, కాగా ఇప్పటి వరకు 169.9 మి.మీ నమోదైంది. అందులో వినాయక చవితి సమయంలో గురు, శుక్రవారాల్లోనే 50.5 మి.మీ. కురిసింది. ఈ రెండు రోజులలో అత్యధికంగా సంతమాగులూరులో 128.6 మి.మీ వర్షపాతం నమోదు కాగా, జె. పంగులూరులో 116.5 మి.మీ, త్రిపురాంతకంలో 115.6, వేటపాలెంలో 102.8, బల్లికురవలో 105.4, కురిచేడులో 98.4, దొనకొండలో 82.2 మి.మీ. నమోదు కాగా పలు ఇతర మండలాల్లోనూ ఒక మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. నల్లమల ఆటవీ ప్రాంతంలో గిద్దలూరుకు ఎగువ ప్రాంతంలోని కర్నూలు జిల్లా సరిహద్దులో భారీగా వర్షం కురవడంతో ఆ ప్రాంతంలోని సగిలేరు, గుండ్లకమ్మలలోకి భారీగా నీరు వచ్చింది. గుండ్లకమ్మ నీటితో రాచర్ల మడలం చినగానిపల్లి వద్ద ఉన్న రామన్న కత్తువ నిండి దిగువనున్న కంభం చెరువుకు కూడా నీరు చేరుతోంది. మరో వైపు త్రిపురాంతకం, కురిచేడు, దర్శి, ముండ్లమూరు, అద్దంకి ప్రాంతాలతో పాటు గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో పడిన వర్షంతో శనివారం గుండ్లకమ్మలో ప్రవాహం పెరిగింది. చాలా కాలం తర్వాత గుండ్లకమ్మ రిజర్వాయర్‌లోకి నీరు వచ్చి చేరుతోంది. దొనకొండ, పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ముసిలోనూ నీరు ప్రవహిస్తోంది. ఆలాగే ఆయా ప్రాంతాల్లోని వాగులు, వంకలు జలకళ సంతరించుకున్నాయి. మరోవైపు జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లోని పొలాల్లో ఇటీవల తవ్విన పంట సంజీవని కుంటలతో పాటు సాధారణంగా పొలాల్లో ఉండే కుంటలు, గ్రామాల్లోని చిన్నపాటి చెరువుల్లోకి కూడా నీరు చేరింది. పర్చూరు ప్రాంతంలో వాగులు, వంకలు వర్షపు నీటితో ఉధృతంగా ప్రవహిస్తూ కొన్ని చోట్ల రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది. పర్చూరు, ఇంకొల్లు పరిసర గ్రామాలలోకి పలు చోట్ల పంట పొలాల్లోకి కూడా నీరు చేరింది.

గత పక్షం రోజులుగా పడుతున్న జల్లులు ఎండుతున్న పంటలకు ఊపిరిపోయగా, తాజా వర్షాలతో పంటల సాగు మరింత ఊపందుకోనుంది. సుమారు లక్షా 18వేల హెక్టార్లలో సాగులో ఉన్న పంటలకు ఈ వర్షాలు వల్ల ఎంతో మేలు చేకూరనుండగా, మిగిలిన విస్తీర్ణంలోనూ ఖరీఫ్ కీలక పంటలైన కంది, పత్తి, మినుము, మిర్చి, మొక్కజొన్న, ఆముదం ఇతరత్రా పంటలు వేసుకునే వీలు కలగనుంది. కొమ్మమూరు ఆయకట్టు రైతులు వరి నాట్లకు సిద్ధమవుతుండగా, పొదిలి, కనిగిరి ప్రాంత రైతులు పొగాకు సాగుకు ఉద్యుక్తులవుతున్నారు. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలు జిల్లాలో వినాయక చవితి వేడుకలకు కాస్తంత ఆటంకం కలిగించాయి.

జిల్లాలో 50 మి.మీ సగటు వర్షపాతం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో గురు, శుక్రవారాల్లో భారీ వర్షం కురిసింది. 50.5 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. ఐదారు మండలాలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో మంచి వర్షమే కురిసింది. జిల్లాలో శుక్రవారం ఉదయానికి (గడిచిన 48 గంటల్లో) నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.

మండలాల వారీ గురు, శుక్రవారాల్లో కురిసిన వర్షపాతం వివరాలు (మి.మీలలో)

మండలం	వర్షపాతం		మండలం	వర్షపాతం	
	గురు	శుక్ర		గురు	శుక్ర
సంతమాగులూరు	96.2	32.4	కొండపి	25.8	1.0
దొనకొండ	76.2	16.0	కనిగిరి	24.6	-
త్రిపురాంతకం	75.0	40.6	కంభం	24.0	30.4
కురిచేడు	69.4	29.0	అర్ధవీడు	23.2	-
రాచర్ల	60.0	18.8	కొరిశపాడు	23.0	21.2
కందుకూరు	60.2	-	పీసీపల్లి	22.4	-
మర్రిపూడి	54.8	-	వలేటివారిపాలెం	22.2	-
సింగరాయకొండ	52.4	-	హెచ్ఎం పాడు	19.8	-
కొనకనమిట్ల	50.4	10.6	సి.ఎస్.పురం	17.2	-
గిద్దలూరు	49.8	15.6	ఇంకొల్లు	17.2	-
పొన్నలూరు	47.6	-	చినగంజాం	11.4	58.2
పొదిలి	47.2	12.6	పర్చూరు	18.2	65.2
జె. పంగులూరు	43.2	73.3	తాళ్లూరు	18.2	21.2
పామూరు	38.8	-	వేటపాలెం	17.0	85.8
కొమరోలు	36.6	-	బల్లికురవ	16.2	89.2
పుల్లలచెరువు	34.6	12.4	కారంచేడు	15.4	51.4
చీరాల	34.6	20.0	మద్దిపాడు	12.2	17.0
ఉలవపాడు	32.6	-	టంగుటూరు	10.6	11.2
సంతనూతలపాడు	30.6	12.4	నాగులుప్పలపాడు	2.2	-
దర్శి	33.6	-	మార్టూరు	-	66.8
ఎర్రగొండపాలెం	34.0	30.6	అద్దంకి		51.2
దర్శి	33.6	14.8	యద్దనపూడి	-	34.4
బేస్తవారిపేట	30.6	24.2	పెద్దారవీడు	-	18.4
ముండ్లమూరు	28.6	22.6	కొత్తపట్నం	-	18.0
లింగసముద్రం	26.8	-	మార్కాపురం	-	11.2
గుడ్లూరు	26.4	-	చీమకుర్తి	-	10.6
ఒంగోలు	25.8	10.0	దోర్నాల	-	10.4

పీడీసీసీబీ చైర్మన్ మోహన్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా మూడేళ్లలో లాభాల బాట పట్టించారు. టర్నోవర్ కూడా రూ. 800 కోట్ల నుంచి రూ 1500 కోట్లకు పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మోహన్ టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేశారు. ఆ తర్వాత చీరాల ఎమ్మెల్యే ఆమంచితో కలిసి అధికారికంగా టీడీపీలో చేరారు. పాలన పరంగా సమర్థుడిగా పేరు తెచ్చుకున్నప్పటికీ నిత్యం వివిధ రకాల అంశాలతో బ్యాంకు వ్యవహారాలు వివాదాస్పదమవుతూ వచ్చాయి. సహకార శాఖకు సంబంధించి ప్రధాన అధికారి అయిన ఆర్‌సీఎస్ మురళి వేధింపుల వలన పాలనాపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సహకార రైతులకు అన్యాయం జరుగుతున్నదని మోహన్ ఆరోపిస్తూ వస్తున్నారు. గతంలో ఆర్‌సీఎస్ తీసుకున్న ఒక నిర్ణయం రైతులకు ఇబ్బందికరంగా ఉందంటూ మోహన్ దీక్షకు కూడా దిగారు. ఆ సందర్భంగా జిల్లాలో రైతులకు మేలు చేకూరింది. తదనంతరం బ్యాంకు వైస్ చైర్మన్‌గా ఉన్న మస్తానయ్య తిరుగుబాటు చేయడంతో సమస్య ఎదురై కొంతకాలం వివాదాస్పదమైంది. ఆతర్వాత నెలకొన్న రాజకీయ పరిణామాల్లో మస్తానయ్య తన వైఖరిని మార్చుకుని ప్రస్తుతం మోహన్‌తో కలిసిమెలిసి సాగుతున్నారు. ఈ నేపథ్యంలో మోహన్ రాజీనామా నిర్ణయం సంచలనమైంది.

ఆర్‌సీఎస్ వేధింపులపై మోహన్ ఆరోపణలు

బ్యాంకు పాలక మండలి పదవీకాలం ఐదారు నెలలు మాత్రమే ఉంది. ప్రస్తుతం పంట రుణాల మంజూరు సమయం. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నెలకొంది. మంత్రులకు పంపిన రాజీనామా లేఖలో ఆర్‌సీఎస్ వేధింపులను మోహన్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. జిల్లాలోని ఇద్దరు సహకార శాఖ ఉద్యోగులు, అధికారుల అసత్య ఆరోపణలను పరిగణలోకి తీసుకుని బ్యాంకుపై ఆర్‌సీఎస్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మోహన్ ఆలేఖలో ఆరోపించారు. మార్కాపురం డివిజనల్ కోఆపరేటివ్ రిజిస్ట్రార్ పి. రాజశేఖర్, ఒంగోలులోని సహకార కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న జి. రవిరాజశేఖర్‌లు గుర్తుతెలియని వ్యక్తుల పేర్లతో ఫిర్యాదులు చేస్తున్నారని, వాటిపై ఆర్‌సీఎస్ వెంటనే స్పందిస్తూ విచారణలంటూ ఇటు పాలక మండలిని, అటు బ్యాంకు సిబ్బందిని వేధిస్తున్నారని మోహన్ ఆరోపించారు. దీంతో బ్యాంకు పాలన సజావుగా సాగడం లేదన్నారు. వారి అక్రమ వ్యవహారాలపై విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని తాను కోరినప్పటికీ ఆర్‌సీఎస్ స్పందించలేదని ఆ లేఖలో పేర్కొన్నారు. బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ మస్తానయ్య గతంలో చేసిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిగిందని మోహన్ ఆ లేఖలో గుర్తు చేశారు. అవే ఆరోపణలు చేస్తూ కొందరు పదేపదే ఫిర్యాదులు చేస్తుంటే విచారణకు ఆర్‌సీఎస్ ఆదేశిస్తున్నారని, ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఒకరిద్దరు సహకార శాఖ అధికారులకు మద్దతుగా ఒక కుల సంఘం పేరుతో వెళ్లిన ఫిర్యాదులపైన కూడా ఆర్‌సీఎస్ విచారణకు ఆదేశించడాన్ని మోహన్ తప్పుపట్టారు. వాటికి తోడు ఇటీవల ఏదో ఒక పేరుతో ఫిర్యాదులు చేస్తుండగా ఆర్‌సీఎస్ మురళి వాటిపైనా విచారణకు ఆదేశించడాన్ని మోహన్ ప్రస్తావించారు. ఇటీవల ఆర్‌సీఎస్ త్రిపురాంతకం వచ్చిన సందర్భంగా వీరభద్రాపురం సింగిల్ విండో చైర్మన్ శ్రీరాములును కారులో ఎక్కించుకుని శ్రీశైలం తీసుకెళ్లారని మోహన్ తన లేఖలో పేర్కొన్నారు. శ్రీరాములు బ్యాంకు పాలకవర్గంపై రాజకీయ కక్ష సాధింపుతో లేనిపోని విషయాలను ఆర్‌సీఎస్‌కు నూరిపోశారని, ఆర్‌సీఎస్ కూడా కొన్ని సూచనలు చేశారని.. ఆతర్వాత గుర్తు తెలియని వ్యక్తుల పేర్లతో ఫిర్యాదు వెళ్లిందని ఆ లేఖలో మోహన్ పేర్కొన్నారు. దాన్ని ఆసరా చేసుకుని మరోసారి విచారణకు ఆదేశించడం ఆర్‌సీఎస్ వేధింపుల్లో భాగమేనని ఆరోపించారు. వీటికితోడు ప్రభుత్వంపై రాజకీయంగా వ్యతిరేక వార్తలు రాసే ఓ పత్రికలో ప్రచురితమైన కథనాలపై కూడా ఆర్‌సీఎస్ విచారణకు ఆదేశించడాన్ని మోహన్ ఆలేఖలో ప్రస్తావించారు. అన్ని విచారణలలో వెల్లడైన అంశాలపై కూడా పదేపదే ఫిర్యాదులు వెళ్తున్నా గతంలో విచారణ చేసిన అధికారుల నివేదికలను పరిగణలోకి తీసుకోకుండా తనను దృష్టిలో ఉంచుకుని విచారణకు ఆదేశిస్తున్నారని ఆయన ఎత్తి చూపారు. వీటన్నింటినీ మీ (సహకార శాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి) దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదని అభిప్రాయపడుతూ రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు మోహన్ పేర్కొన్నారు.

టీడీపీ వర్గీయుల్లో విస్మయం

మోహన్ రాజీనామా విషయం వెల్లడి కావడంతో టీడీపీ వర్గీయులు విస్మయానికి గురయ్యారు. సహకార శాఖలోని ఉద్యోగుల్లో అత్యధికులతోపాటు, బ్యాంకు డైరెక్టర్‌లు, సింగిల్ విండో అధ్యక్షులు, సహకార రైతులు ఆందోళన చెందారు. మోహన్ రాజీనామా తొందర పాటు చర్యగా అభివర్ణిస్తున్నప్పటికీ నష్టాల నుంచి బ్యాంకును లాభాల బాటలోకి పయనింపజేసిన ఆయన పట్ల వారు సానుకూలతను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రితం సింగిల్ విండో అధ్యక్షులతో సమావేశమైన మోహన్ ఆ వెంటనే రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 24న రాజీనామాకు సిద్ధమైన ఆయన వెంటనే ఫోన్ స్విచాఫ్ చేసి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా వెళ్లిపోయారు. అత్యంత సన్నిహితులైన ఒకరిద్దరికి మాత్రం సమాచారం ఇచ్చారు. శనివారం మధ్యాహ్నం మోహన్ రాజీనామా విషయం వెల్లడి కావడంతో ఇటు అధికార పార్టీ నాయకులు, అటు ప్రభుత్వ దూతలు ఆవైపు దృష్టి సారించారు. ముఖ్యమంత్రికి సవివరమైన నివేదికను అందించే ఉద్దేశంతో ప్రభుత్వ గూఢచార శాఖ అధికారులు రంగంలోకి వచ్చి సమాచారాన్ని సేకరించారు. తదనంతరం విజయవాడలోని గూఢచార శాఖ మూడు జిల్లాల అధికారి టీడీపీ జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్‌కు ఫోన్ చేసి సమస్యకు కారణమేంటి? మీ స్పందన ఏమిటి? అని అడిగినట్లు తెలిసింది. ఆయన సమస్యకు కారణాలు తన దృష్టికి రాలేదని, చైర్మన్ మోహన్ టీడీపీలోనే ఉన్నారని, అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు సమాచారం. మరోవైపు టీడీపీలోని కొందరు సీనియర్ నాయకులు, శాసనసభ్యులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. మోహన్‌తో మాట్లాడేందుకు చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌తోపాటు, మరికొందరు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదని తెలిసింది. తొందరపడి ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని, అవసరమైన చర్యలు తీసుకుందామని మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని కొందరు ఎమ్మెల్యేలు నిర్ణయించుకున్నారు.

మోహన్ మా పార్టీ వారే.. విషయాన్ని పరిశీలిస్తాం : దామచర్ల

మోహన్ రాజీనామా విషయమై పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ శనివారం సాయంత్రం వరకు ఈ విషయం తన దృష్టికి రాలేదని, అసలేం జరిగిందన్న విషయాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. చైర్మన్ మోహన్ టీడీపీలోనే ఉన్నారని, ఆయనకు ఇబ్బందులు ఎదురైతే మాకు ఎదురైనట్లేనన్నారు. సమస్యల పరిష్కారానికి పూర్తి చర్యలు తీసుకుంటామన్నారు. అయితే మోహన్ ఇప్పటి వరకూ ఈ సమస్యను తమ దృష్టికి తీసుకురాలేదని, అందువలన స్పందించలేదని చెప్పారు. ఆయనతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దుతానని చెప్పారు.

ఐటీడీఏలో పోస్టుల అమ్మకం?

● మూడుజిల్లాల పరిధిలో 50పోస్టులు ● ఒక్కో పోస్టుకు రూ.2లక్షల వరకు బేరం ● ఉన్నతాధికారులకు ఫిర్యాదుతో నిలిచిన నియామకం

మార్కాపురంటౌన్: సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)లో వివిధ పోస్టులను తాత్కాలిక పద్ధతిపై భర్తీ చేస్తున్నామని పలువురు వసూళ్లకు పూనుకున్నారు. ఇందులో శ్రీశైలంలోని ఐటీడీఏ కార్యాలయంలోని ప్రధాన అధికారి పాత్ర ఉన్నట్లు చెబుతున్నారు. గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల పరిధిలో ఉన్న పలు ఖాళీలను భర్తీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారు. అటెండర్లు, వాచ్‌మెన్‌లు, ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్‌లను నియమించుకునేందుకు కాంట్రాక్ట్ బేసిక్ ద్వారా తీసుకుంటున్నట్లు ప్రచారం చేశారు. దీంతో పలువురు వారివారి పలుకుబడి వినియోగించి ఆయా మండలాల పరిధిలోని గిరిజన పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలుచోట్ల వసూళ్లు మొదలుపెట్టారు. దీనికి కార్యాలయంలోని అధికారి హస్తలాఘవం తోడవటంతో చిన్నపోస్టులైనా రూ.2లక్షలకు తక్కువ కాకుండా తీసుకుంటున్నారని తెలిసింది. కాని ఇవి తాత్కాలికమే అని రెగ్యులర్ ఉద్యోగులు వచ్చిన తరువాత తిరిగి కొత్తవారే వస్తారని చెప్పటంతో ఇంతకన్నా ఎక్కువ ఇచ్చేందుకు ముందుకు రావటం లేదు. ఈ విషయం గిరిజన గూడేలలోని పెద్దలకు తెలియటంతో కొంతమంది గిరిజన నాయకులను శ్రీశైలంలోని కార్యాలయంలోకి పిలిపించుకుని వారి వంతుగా స్థాయిని బట్టి వారికి కొన్ని పోస్టులను కేటాయించి వారి ద్వారా భర్తీ చేస్తామని చెప్పటంతో వారు కూడా వారి ప్రయత్నాలను మొదలుపెట్టారు. ఈక్రమంలో ఎర్రగొండపాలెం, పెద్దారవీడు, దోర్నాల పరిధిలో కొందరికి ఆయా పాఠశాలల్లో నియామకపు ఉత్తర్వులు కూడా ఇచ్చేందుకు అంతా సిద్ధమయ్యారు. కాని ఎక్కువగా గిరిజనులకు అవకాశం ఇవ్వకుండా ఇతరులకు అవకాశం ఇస్తున్నారంటూ కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీనిపై గిరిజనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ స్పందించి వెంటనే ఈ నియామకాలు నిలిపివేయాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో వసూళ్లకు బ్రేక్ పడిందని అధికారులు మల్లగుల్లాలు పడుతుండగా, వసూలు చేసినచోట వారికి ఏమి సమాధానం చెప్పాలని ఆయా వ్యక్తులు హైరానా పడుతున్నారని తెలిసింది. అవకాశం దొరికితే వసూళ్లకు తెరతీసే అక్రమార్కులకు తోడు అధికారులు జతకావటంతో అవినీతి పెచ్చరిల్లుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.

మేదరమెట్ల హైవేలో విరిగిపడ్డ కొండరాళ్లు

త్రుటిలో తప్పించుకున్న వాహనదారులు ● పొంచి ఉన్న ప్రమాదం



కొండచరియలు విరిగి రోడ్డుపై పడ్డ రాళ్లు, పడటానికి సిద్ధంగా ఉన్న రాళ్లు (ఇన్‌సెట్లో)

మేదరమెట్ల: మేదరమెట్ల జాతీయ రహదారిలోని ఫ్లైఓవర్ పక్కన ఉన్న అద్దంకి వెళ్లే రోడ్డులో వర్షానికి కొండ చరియలు జారి పడ్డాయి. శుక్రవారం మధ్యాహ్నం ఉదయం నుంచి కురుస్తున్న వర్షంతో కొండపై ఉన్న రాళ్లు జారి నడి రోడ్డుపై పడ్డాయి. అప్పుడే రెండు లారీలు దాటి వెళ్లి ప్రమాదం తప్పించుకున్నాయి. రాళ్లు రోడ్డుపై పడటంతో ఒక్క వాహనం వెళ్లడానికి మాత్రమే దారి మిగిలింది. జాతీయరహదారిలో నుంచి అద్దంకి రోడ్డులోకి వెళ్లడానికి మార్గంలో కొండ ములుపు ఉండటం, కిందకు వేగంగా వాహనాలు రావడానికి వంపు ఎక్కువగా ఉండటంతో వాహనాలు వేగంగా వస్తున్నాయి. అదేవిధంగా వాహనాలు దగ్గరకు వచ్చే వరకు రాళ్లు కనిపించక పోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆంధ్రజ్యోతి స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వారు స్పందించి రోడ్డుకు అడ్డంగా పడ్డ రాళ్లను ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. అయినా కొండతో ప్రమాదం పొంచే ఉంది. కొండపైన రాళ్లు దొర్లి పడటానికి సిద్ధంగా ఉన్నాయి. వర్షం కురిసినపుడు, వేగంగా గాలులు వీచినప్పుడు మట్టి జారడంతో ఈ రాళ్లు జారి పడే ప్రమాదం ఉంది. వాహనాలు రాకపోకల సమయంలో పైన ఉన్న పెద్దపెద్ద రాళ్లు జారిపడితే భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. జాతీయ రహదారి అధికారులు తక్షణమ స్పందించి రాళ్లను తొలగించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

కాగా వర్షాలు పడితే కొండ రాళ్లు జారి పడతాయని రెండు నెలల క్రితం ఈ ప్రాంతాన్ని తొలగించడానికి రోడ్డు నిర్మాణ సంస్థ బీఎస్‌సీబీఎల్, జాతీయ రహదారుల అధికారులు స్థానిక తహసీల్దార్‌తో కలసి కొండ వద్దకు వచ్చారు. కొండ సొంత పట్టా భూమి కావడంతో పరిహారం చెల్లించకుండా తొలగించడానికి వీలులేదని పట్టాదారులు అడ్డు చెప్పారు. దీంతో కొండను తొలగించే పనులు ఆగిపోయాయి. అధికారులు సత్వరమే స్పందించి పట్టాదారులతో మాట్లాడి కొండ చరియలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

అద్దంకిలో నక్షత్ర తాబేలు ప్రత్యక్షం

అద్దంకిటౌన్ : అద్దంకి పట్టణంలో నక్షత్ర తాబేలు ప్రజలకు చిక్కింది. ఎక్కడో అడవులలో ఉంటూ అరుదుగా కనిపించే ఈ తాబేలు శనివారం స్థానిక భవానీ సెంటర్‌లోని సింగరకొండరోడ్డులో గల పెయింట్ షాపు వద్ద కారు కింద దాగి ఉంది. దీనిని గమనించిన స్థానికులు పట్టుకున్నారు. అరుదుగా కనిపించే ఈ నక్షత్ర జాతి తాబేలును స్థానికులు భద్రపరిచి ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. ఈ తాబేలును చూసేందుకు అధికసంఖ్యలో స్థానికులు ఆసక్తి చూపారు.



తాబేలును ఆసక్తిగా చూస్తున్న స్థానికులు

విజయనగరం, శ్రీకాకుళం మ్యాచ్ డ్రా

ఒంగోలు కార్పొరేషన్ : ఒంగోలు శర్మాకళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న అంతర్ జిల్లాల అండర్-16 గ్రూప్ మ్యాచ్‌లో విజయనగరం మరో విజయం సాధించింది. గతంలో గుంటూరుపై విజయాన్ని దక్కించుకున్న జట్టు ఈసారి శ్రీకాకుళంపై గెలుపు కైవసం చేసుకుంది. గడచిన మూడు రోజులుగా శ్రీకాకుళం, విజయనగరం జట్లు తలపడ్డాయి. విజయనగరం తొలి ఇన్నింగ్స్‌లో 196 పరుగులు సాధించగా, శ్రీకాకుళం 72.3 ఓవర్లకు 114 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌కు వర్షం వల్ల అంతరాయం ఏర్పడింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో విజయనగరం ఆధిక్యత ఉండటంతో అంపైర్లు 3 పాయింట్‌లు కేటాయించి డ్రాగా ప్రకటించారు. ఈ సందర్భంగా పీడీసీఏ ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ ఆదివారం నుంచి అనంతపురం, కర్నూలు జట్ల మ్యాచ్ జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జరిగిన అండర్ 16 గ్రూప్‌మ్యాచ్‌లో అనంతపురం 21+ పాయింట్‌లతో ఉండగా, విజయనగరం 18, ప్రకాశం 17, కడప 15+ పాయింట్‌లతో నిలిచినట్లు ఆయన చెప్పారు.

తీరప్రాంతంలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

కొత్తపట్నం(ఒంగోలునగరం): వినాయక విగ్రహ నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఎస్పీ సత్యఏసుబాబు శనివారం కొత్తపట్నం సముద్రతీరాన్ని పరిశీలించారు. నిమజ్జనం సజావుగా సాగేందుకు తీరంలో ఉన్న ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. కొత్తపట్నంతో పాటు మడనూరులో ఉన్న సముద్రతీరాన్ని కూడా ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జనం కార్యక్రమాలకు అవసరమైన పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, ఎక్కడా ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. తీరంలో నిమజ్జనం కోసం ప్రత్యేకంగా, భక్తులు స్నానాలు ఆచరించేందుకు వేరుగా ప్రాంతాలను కేటాయించాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ వాహనాలు వస్తే ముందుగానే వాటిని ఆపేసి, ఒక్కోక్క విగ్రహాన్ని నిమజ్జనం కోసం అనుమతించాలని ఆయన సూచించారు. తీరం వద్ద ఏర్పాట్లలో లోపం లేకుండా చూడాలన్నారు. భక్తులు సముద్రంలో లోతుకు వెళ్లి స్నానం చేయకుండా చూడాలని, పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని, ఇందుకోసం గ్రామస్థులు సహకారం కూడా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ సీఐ దేవ ప్రభాకర్, కొత్తపట్నం ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.



కొత్తపట్నం తీరాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సత్యఏసుబాబు తదితరులు

చీరాల సీఐకి జడ్జిల ప్రశంసలు

చీరాలఅర్బన్: జాతీయలోక్ అదాలత్‌లో అత్యధికంగా కేసులు పరిష్కరించేందుకు చీరాల వన్‌టౌన్ సీఐ సూర్యనారాయణ చేసిన కృషి అభినందనీయమని సీనియర్‌సివిల్‌జడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి ప్రశంసించారు. శనివారం చీరాల కోర్టులో పోలీసు అధికారులతో జరిగన సమీక్షలో సీఐ సూర్యనారాయణ కృషిని ప్రశంసిస్తూ సీనియర్‌సివిల్‌జడ్జి కృష్ణన్‌కుట్టి, అడిషనల్ జూనియర్‌సివిల్‌జడ్జి ఎస్.శ్రీనివాస్‌తో కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణన్‌కుట్టి మాట్లాడుతూ లోక్‌అదాలత్ కేసుల పరిష్కారంలో డీఎస్పీ ప్రేమ్‌కాజల్ ఎంతో కృషి చేశారని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్‌సివిల్‌జడ్జి సీ.హెచ్.వి.ఎన్. శ్రీనివాసరావు, ఎస్ఐలు పున్నారావు, రాంబాబు, సురేష్, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



సీఐ సూర్యనారాయణకు జ్ఞాపికను అందజేస్తున్న జడ్జిలు

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

ఒంగోలు వ్యవసాయం: విద్యుత్ వినియోగదారులు ఆదివారం కూడా అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో చెల్లించవచ్చునని ఎస్ఈ సుబ్బరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం విద్యుత్ బిల్లులు చెల్లించు కేంద్రాలైన మీ సేవా, ఈ సేవల్లో కూడా బిల్లులు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు

- ముఖ్యమంత్రి, మంత్రితో దామచర్ల చర్చలు
- గుండ్లకమ్మ నుంచి అత్యవసర నీటి కోసం ప్రయత్నాలు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

జిల్లా కేంద్రమైన ఒంగోలులో తారస్థాయికి చేరిన తాగునీటి సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ సమస్యపై అటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇటు జలవనరుల శాఖ మంత్రి ఉమామహేశ్వరరావుతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడారు. అందుకు సంబంధించిన విషయాలను శనివారం జనార్దన్ ఆంధ్రజ్యోతికి తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, స్థానికంగా అవసరమైన పరిష్కార మార్గాలను తాము అన్వేషిస్తున్నామని తెలిపారు. అటు కర్ణాటక, తెలంగాణలతో ఎదురవుతున్న ఇబ్బందుల వలన సమస్య పెరిగిపోయిందని, అయినప్పటికీ ప్రజలకు అండగా నిలిచేందకు సకల చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి దేవినేని ఈ నెలాఖరుకు శ్రీశైలం నుంచి తాగునీటి కోసం ఎంతో కొంత నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారని తెలిపారు. అయితే సమస్య ఎంత వరకు పరిష్కారం అవుతుందనేది చెప్పలేమని, అందుకోసం స్థానికంగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించామని చెప్పారు. గుండ్లకమ్మ నుంచి నేరుగా ఏడుగుండ్లపాడు చెరువుకు నీటి తరలింపు అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక రిటైర్డ్ ఇంజనీర్ అధ్వర్యంలో నడిచే సంస్థ ముందుకు వచ్చిందన్నారు. యుద్ధప్రాతిపదికన గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి ఏడుగుండ్లపాడు చెరువుకు నీటిని మళ్లించేందుకు ఆ సంస్థ ద్వారా ప్రణాళికను రూపొందించనున్నట్లు చెప్పారు. అక్కడి నుంచి ఇప్పటికే ఉన్న పైపులైన్ ద్వారా రంగారాయుడు చెరువుకు నీరు రప్పిస్తే సుమారు 36 డివిజన్‌లకు నీటి సరఫరాను పూర్తి స్థాయిలో మెరుగుపర్చవచ్చని దామచర్ల చెప్పారు. తద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులోని నీటిని ఇతర ప్రాంతాలను వినియోగించి పరిస్థితిని అదుపులోకి తెచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఆ సంస్థ ప్రతిపాదనలపై అధికారికంగా నిర్ధారించేందుకు ఆదివారం సాయంత్రం ప్రత్యేక పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. గత మూడేళ్లలో అనుకున్న దానికంటే ఎక్కువగా ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేశామని, సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక పథకాలను చేపట్టామని ఆయన చెప్తూ ప్రకృతి వైపరీత్యాలతో ప్రస్తుతం ఎదురైన నీటి ఇక్కట్లను అధిగమించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసేందుకు మా వంతు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అన్ని రకాల ప్రత్యామ్నాయాలతో పాటు, ఎక్కువ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాపై దృష్టి సారించామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

తపాలాశాఖలో ఆధార్ మార్పులు, చేర్పులు

ఒంగోలు వ్యవసాయం: ఆధార్‌కార్డులో ఏవైనా లోపాలు ఉన్నా లేదా చిరునామాలు మారినా సరైన పత్రాన్ని సమర్పించి సరిచేసుకోవాల్సిందిగా తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టు మాస్టర్ టి.వి.ఎ.శర్మ అన్నారు.



ఆధార్ తప్పుల సవరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీనియర్ సూపరింటెండెంట్ శర్మ

ప్రధాన తపాలా కార్యాలయంలో శనివారం ఆధార్ కార్డుల అప్‌డేట్స్ కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఒక తప్పు, ఏదైనా మార్పులు, చేర్పులు చేసేందుకు లావాదేవీకి రూ.25లు చెల్లించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఒంగోలు ప్రధాన తపాలా కార్యాలయంతో పాటుగా, కందుకూరు, చీరాల, పొదిలి తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన తపాలా కార్యాలయ పోస్టుమాస్టర్ పిడూరి వెంకటేశ్వరరావు, డిప్యూటీ పోస్టు మాస్టర్ ఆర్.శ్రీరామ్మూర్తి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టుమాస్టర్ మధువాణి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు ఫాతిమా, రవికిషోర్లు, యూనియన్ నాయకులు కె.వెంకటేశ్వర్లు, కె.వీరాస్వామిరెడ్డి, ఎస్.కె.మస్తాన్‌వలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు టెలిఫోన్ వినియోగదారుల సదస్సులు

ఒంగోలు వ్యవసాయం: అద్దంకి, పర్చూరు, సింగరాయకొండ, దర్శి టెలిఫోన్ ఎక్స్ఛేంజిల ఆవరణలో ఈ నెల 28న ఉదయం 11.00 గంటలకు టెలిఫోన్ వినియోగదారుల సదస్సు జరుగుతుందని టెలికం జిల్లా జనరల్ మేనేజర్ బి.చంద్రసేన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు ఒంగోలులోని ఎర్రన భవన్‌లో వినియోగదారుల సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

నేడు ఈవోఆర్‌డీల సమావేశం

ఒంగోలు రూరల్ : మండల పరిషత్ సమావేశపు భవనంలో ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరు, నెల్లూరు జిల్లాల ఈవోఆర్‌డీల సమావేశం జరుగుతుందని మూడో జోన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజశేఖర్, ఎ.బాలచెన్నయ్యలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజశేఖర్, ఎ.బాలచెన్నయ్యలు మాట్లాడుతూ ఈవోఆర్‌డీల సమస్యలపై ప్రధానంగా చర్చించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం కార్యవర్గ ప్రత్యేకంగా సమావేశం అవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి గుంటూరు, నెల్లూరు జిల్లాల ఈవోఆర్‌డీలు పాల్గొనాలని కోరారు.

వినాయకుడికి వినతిపత్రం

ఒంగోలు కలెక్టరేట్ : ముఖ్యమంత్రి చంద్రబాబు మనసు మార్చాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం 60 అడుగుల రోడ్డులోని వినాయక విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డైఫీ జిల్లా కార్యదర్శి పి.కిరణ్ మాట్లాడుతూ 2014 ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగులకు ఇంటికో ఉద్యోగం లేదా నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేశారని, తర్వాత అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.ఎఫ్.బాబు, జిల్లా కమిటీ సభ్యులు పి.రాంబాబు, సిహెచ్. సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్న చెరువులో అక్రమ తవ్వకాలను ఆపాలి

కొత్తపట్నం(ఒంగోలు నగరం): అన్న చెరువులో అక్రమ తవ్వకాలను ఆపాలని కోరుతూ రైతులు శనివారం కొత్తపట్నం తహసీల్దార్ సుబ్బారావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై తహసీల్దార్ సుబ్బారావు స్పందించారు. వెంటనే తవ్వకాలను ఆపాలని ఎస్సై ఆంజనేయులను కోరారు. దీంతో ఎస్సై తవ్వకాలు జరుపుతున్న వారిని పిలిపించి మాట్లాడారు. తవ్వకాలను నిలుపుదల చేయించారు.

రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడిని నియమించాలి

ఒంగోలు కల్చరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు వెంటనే అధ్యక్షుడిని నియమించాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు అధ్యక్షుడిని నియమించకపోవటంతో గ్రంథాల కొనుగోలు మొదలైన అంశాలు మూలనబడ్డాయని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు రావాల్సిన నిధులు రావటంలేదని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, కార్యదర్శి పొన్నూరి వెంకట శ్రీనివాసులు అన్నారు.ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

మానసిక శాస్త్రంలో 'మూడమంచు'కు డాక్టరేట్

ఒంగోలు కల్చరల్: రెవెన్యూ శాఖలో మండల రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న మూడమంచు వెంకటేశ్వర్లుకు అమెరికాలోని ప్రతిష్ఠాత్మకమైన హార్వెస్ట్ బైబిల్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన గతంలో ఒంగోలు తహసీల్దారుగా కూడా పనిచేశారు. శుక్రవారం విజయవాడలోని హోటల్ మనోరమలో జరిగిన ఒక కార్యక్రమంలో విశ్వవిద్యాలయం జాతీయ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్‌శర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ప్రస్తుతం ప్రోగ్రెసివ్ సైకాలజిస్టుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడిగా ఉన్న మూడమంచు వెంకటేశ్వర్లు కౌన్సెలింగ్ సైకాలజీలో చేసిన కృషికి ఈ గౌరవ డాక్టరేట్‌ను హార్వెస్ట్ విశ్వవిద్యాలయం ప్రదానం చేసింది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ, మానసిక ఆందోళనల నివారణ, డిప్రెషన్ సైకాలజీ వంటివాటిలో ప్రోగ్రెసివ్ సైకాలజిస్టుల సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నో కమలాకర్ నేతృత్వంలో ఆయన చేసిన పరిశోధనలకు డాక్టరేట్ లభించింది.



డాక్టరేట్ అందుకుంటున్న మూడమంచు

ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.హనుమారెడ్డి, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, జిల్లా ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్, పద్య సారస్వత పరిషత్ జిల్లా అధ్యక్షుడు మాగంటి శ్రీరామమూర్తి, ఎర్రన సాహిత్య పరిషత్ కన్వీనర్ మైనంపాటి సాయికుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఫారెస్టు అధికారికి గాయాలు

ఒంగోలు క్రైమ్: మోటారుసైకిల్ అదుపు తప్పి ఫారెస్టు అధికారికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన శని వారం రాత్రి జాతీయరహదారిపై వాత్సల్య ఆసుపత్రి వద్ద జరిగింది. కనిగిరిలో ఫారెస్టు అధికారిగా పనిచేస్తున్న నరసింహారావు సుజాతనగర్‌లో ఉంటున్నాడు. మోటారుసైకిల్‌పై ఒంగోలు వస్తూ మార్గమధ్యలో అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయాలైన ఆయన అపస్మారక స్థితికి చేరుకున్నాడు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఎంపీ వైవీ రాక

ఒంగోలు కలెక్టరేట్ : ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఆదివారం ఉదయం ఒంగోలు చేరుకుంటారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలో వైపీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అద్దంకి మండలం సింగరకొండలో రూ.5 లక్షలతో ఎంపీ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తారు. తర్వాత అద్దంకిలో జరిగే నవరత్నాల సదస్సులో పాల్గొంటారు. రాత్రి ఏడు గంటలకు ఒంగోలులో జరిగే మదర్ థెరిస్సా 107వ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఒంగోలు క్రైం : ఆటోను కారు ఢీకొట్టడంతో ముగ్గురకు గాయాలయ్యాయి. ఈ ఘటన కొత్తపట్నం రోడ్డులోని జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద శనివారం జరిగింది. ఆటోడ్రైవర్ బడుగు సుబ్బారావు, ఆయన భార్య రజనితో పాటు మరో మోటారుసైక్లిస్టుకు కూడా గాయాలయ్యాయి. ఇందిరా కాలనీలో నివాసం ఉంటు న్న సుబ్బారావు తన భార్య రజనీ, కుమారుడు సునీ ల్‌ను ఆటోలో ఎక్కించుకుని ఇంటికి వెళుతున్నాడు. ఒంగోలు మార్కెట్ కమిటీ చైర్మన్ శింగరాజు రాంబాబుకు సంబంధించిన కారు డ్రైవర్ అతివేగంగా నడుపుతూ ఆటోను ఢీకొట్టాడు. మరలా ఆ పక్కనే ఉన్న మోటారుసైక్లిస్టును ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయాడు. ఈ మేరకు తాలూకా ఎస్సై దాసరి రాజారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలి

ఒంగోలు రూరల్: గ్రామాలలో జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. ఒంగోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఒంగోలు, కొత్తపట్నం మండస్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో గ్రామాలలో జ్వరాలను నివారించడానికి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపీడీవో ఇందురేఖ, పీఆర్ ఏఈ శివ ప్రసాదు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్‌చంద్ర, జొన్నలగడ్డ కాలేషా, డాక్టర్ వాణి, పశువైద్యాధికారి వై.భూపాల్‌రెడ్డి, ఈవోఆర్‌డీ పి.అజిత, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. చివరిగా పాల్గొన్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి అన్నపూర్ణ మండలస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు ఇచ్చారు.

ఎస్సీ,ఎస్టీ ఫైళ్లకు కొర్రీ వేయకుండా చర్యలు తీసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ ఫైళ్లకు కొర్రీలు వేస్తూ డీఆర్వో పెండింగ్‌లో ఉంచుతున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. శనివారం కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ అట్రాసి టీ బాధితులకు ఇచ్చే రిలీఫ్ మంజూరులో వ్యతిరేక చూపుతున్నారన్నారు. డీఆర్వోను ప్రభుత్వానికి సరెండర్ చేసి రిలీఫ్ పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమూరి ప్రకాష్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, బహుజన విద్యార్థి సంఘ నాయకుడు ఎం.ఆదినారాయణ, దళిత చైతన్య నాయకులు మేకల హరిబాబు, దళిత బహుజన ఫ్రంట్ కన్వీనర్ దార్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు నూర్‌బాషాల సభ, వివాహ పరిచయ వేదిక

అద్దంకిటౌన్ : అద్దంకి పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద గల షాదీఖానాలో ఆదివారం ఉదయం ఏపీనూర్ బాషా, దూదేకుల, బీసీ, ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూర్‌బాషా ప్రతిభా ప్రోత్సాహక అభినందన సభ ఉచిత వివాహ పరిచయ వేదిక జరుగుతుందని నిర్వాహకులు నూర్‌బాషా ఖాశీం శనివారం ప్రకటనలో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవికుమార్, దక్షిణభారత దేశం నూర్ బాషా సంఘం గౌరవాధ్యక్షుడు అనంతపురం జడ్పీచైర్మన్ చమన్‌సాబ్, రాష్ట్ర అధ్యక్షుడు కెనాగూర్‌మీరా, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్‌జహాన్ తదితరులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.


అద్దంకిలో సినీనటుడు సంపూర్ణేష్‌బాబుకు సత్కారం


పంగులూరులో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


కాకానిపాలెం మండపంలో కొలువుదీరిన గణేష్


బృందావన కాలనీలోని యాదవ బజార్‌లో ఆకట్టుకుంటున్న మండపం

ఘనంగా వినాయక చవితి వేడుకలు

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు ● భక్తుల ప్రత్యేక పూజలు ● అద్దంకిలో సినీ హీరో సంపూర్ణేష్‌బాబు సందడి ● విద్యుత్ వెలుగుల్లో మండపాలు

అద్దంకి: వినాయక చవితి వేడుకలు అద్దంకి నియోజకవర్గంలో ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలా మండపాలను ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం వర్షం పడుతున్నప్పటికి మండపాలకు వాటర్‌ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహాల వద్ద శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. అద్దంకి పట్టణంలోని రామాటాకీసు బజారులో అద్దంకి బులియన్ మర్చంట్స్ అసోసియేషన్, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వి గ్రహం వద్ద శనివారం సినీహీరో సంపూర్ణేష్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి చెన్నయ్ వెళ్తూ అద్దంకిలో తన స్నేహితుడు, బీజేపీ నాయకుడు బంగారుబాబు విజ్ఞప్తి మేరకు ఆయన ఆగారు. అనంతరం సంపూర్ణేష్‌బాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మోతుకూరి గోపాలకృష్ణ, కొత్తమాసు రవి, బంగారుబాబు, పఠాన్ ఫజుల్లాఖాన్, వరాలు, తమ్మన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్‌పీకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం ఈఈ శ్రీనివాసులు, డీఈ చంద్రమౌళి, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి లడ్డూకు వేలం పాట నిర్వహించగా అద్దంకి సబ్ డివిజన్ ఉద్యోగులు రూ.21,500లకు పాడి దక్కించుకున్నారు. ఆదివారం నిమజ్జనం నిర్వహించనున్నట్లు తెలిపారు. కళామందిర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలోని కాకానిపాలెం, పోతురాజుగండి, ఎన్‌టీఆర్‌నగర్, దామావారిపాలెం, ఆర్అండ్‌బీ బంగ్లా రోడ్డు, రామ్‌నగర్, నర్రావారిపాలెం, అభ్యుదయనగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద స్థానికులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా చేపడుతున్నారు.

నాగులపాడులో పోటాపోటీగా..

నాగులపాడులో వినాయక చవితి ఉత్సవాలకు ఇరు వర్గీయులు ప్రతి ఏటా పోటాపోటీగా భారీవిగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలు రకాల ప్రసాదాల పంపిణీ చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా ఎమ్మెల్యే రవికుమార్ వర్గీయులు, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి వర్గీయులు పోటాపోటీగా విగ్రహాల ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం నాగులపాడుకు చెందిన కరణం వర్గీయులు ఉలవపాడు నుంచి విగ్రహం తీసుకు వచ్చే క్రమంలో టంగుటూరు సమీపంలో బ్రిడ్జి వద్ద ప్రమాదానికి గురై ఆరుగురికి గాయాలు అయ్యాయి. వారిని ఒంగోలులోని వైద్యశాలలో చేర్పించి చికిత్సలు అందించారు. ప్రమాదంలో విగ్రహం కూడా దెబ్బతినడంతో మరొక విగ్రహాన్ని తీసుకొని వచ్చి శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నిమజ్జన కార్యక్రమాలు ఆదివారం నుంచి జరిగే అవకాశం ఉండటంతో ఎస్ఐ సుబ్బరాజు అవసరమైన ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. భవనాశిలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉండటంతో అద్దంకి ప్రాంతంలోని విగ్రహాలు అత్యధిక శాతం గుండ్లకమ్మలో అవకాశమున్న ప్రాంతాన్ని గుర్తించి పరిసరాలను శుభ్రం చేయించారు. అద్దంకి-తిమ్మాయిపాలెం మధ్య ఉన్న పాత దారి(పడవలరేవు) వద్ద నిమజ్జనంకు అనువుగా ఉంటుందని గుర్తించి ఏర్పాట్లు చేశారు. గుండ్లకమ్మ నదికి వరద ప్రవాహం ఎక్కువగా ఉండి నీరు కూడా సమృద్ధిగా ఉండటంతో నిమజ్జనానికి కూడా ఇబ్బందులు తొలగాయి. కాగా ఇళ్లలో ఏర్పాటుచేసుకున్న చిన్న వినాయక విగ్రహాలను శనివారం ఉదయం అద్దంకి సమీపంలోని గుండ్లకమ్మ నదిలో నిమజ్జనం చేశారు.

అద్దంకిటౌన్ : అద్దంకి పట్టణంలోని చవితి సందర్భంగా వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథుడు కొలువుదీరారు.స్వామి వారి మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరణతో అందంగా తీర్చి దిద్దారు. ఆ ప్రాంతంలో రోడ్లు వెంబడి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి అందంగా మార్చారు.

సంతమాగులూరు: సంతమాగులూరు మండలంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెల్లలచెరువులోని తిరుమల డైరిలో 5.5 అడుగుల మట్టి గణపతిని ఏర్పాటు చేశారు. అడవిపాలెంలో పార్టీలకతీతంగా ఒకే వినాయకుడిని ఏర్పాటు చేశారు. వాతావరణం సహకరించక పోవటంతో కొన్ని చోట్ల మండపాలు ఏర్పాటు చేసిన భక్తులు కొంతఇబ్బంది పడ్డారు. కామేపల్లిలో వినాయకుడిని శాకాంబరి అలంకరణ లో అలంకరించారు. గ్రామాల్లో ఇన్‌చార్జి ఎస్ఐ అనూక్ ప్రత్యేక నిఘా, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.


కళామందిర్ సమీపంలోని మండపంలో కొలువుదీరిన వినాయకుడు

బల్లికురవ: బల్లికురవ మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు వినాయక చవితి సందర్భంగా 45 విగ్రహాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ బల్బులతో పందిళ్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

పంగులూరు: పంగులూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పందిళ్లలో కొలువుదీరిన గణనాథులకు శుక్ర, శనివారాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పందిళ్లకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో ఆయా ప్రాంతాల్లో నూతన శోభ సంతరించుకొంది.

1న నగర పంచాయతీ సాధారణ సమావేశం

అద్దంకి: అద్దంకి నగర పంచాయతీ సాధారణ సమావేశం సెప్టెంబర్ 1న ఉదయం కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ పరిమి దయామణి అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ నారాయణరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా 54 అంశాలకు సంబంధించి చర్చ జరుగుతుందన్నారు.

ఎమ్మార్పీఎస్ కన్వీనర్‌గా కృష్టాపర్

అద్దంకిటౌన్ : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అద్దంకి నియోజకవర్గ కన్వీనర్‌గా తిమ్మాయపాలెంకు చెందిన జడ కృష్ణాఫర్ మాదిగను నియమించారు. ఈమేరకు నియామకపత్రం అందినట్లు కృష్టాఫర్ శనివారం ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని మండలాలల్లో పర్యటించి మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు సృజన వార్షికోత్సవం

అద్దంకిటౌన్ : అద్దంకిలోని గీతామందర్‌లో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు సృజన 21వ వార్షికోత్సవాలు జరగనున్నట్లు సృజన అధ్యక్ష, కార్యదర్శులు నారాయణం బాలసుబ్రహ్మణ్యం, కె.అనీలకుమారసూరి శనివారం ప్రకటనలో తెలిపారు. పండరంగని అద్దంకి పద్యశాసన ప్రతికృతి ఆవిష్కరణ వార్షికోత్సవం, వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య) సమర్పిత సృజన సాహిత్య పురస్కార సభ జరుగుతాయన్నారు. కవి సమ్మేళనంతో పాటు ప్రఖ్యాత కవి, అవధాని ఆచార్య బేతవోలు రామబ్రహ్మంను పురస్కారం అందజేసి సన్మానించనున్నట్లు తెలిపారు. సాహితి ప్రియులందరు హాజరుకావాలని కోరారు.

వసతి గృహాల విద్యార్థులకు అన్నదానం

అద్దంకి: అద్దంకి పట్టణం ఎన్ఎస్‌పీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం రాత్రి బీసీ సంక్షేమ శాఖ పాఠశాల, కళాశాలల వసతి గృహాల బాలికలకు, చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్‌పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ వజ్రోత్సవాలకు ఏర్పాట్లు

మేదరమెట్ల: నవంబర్‌లో జరిగే గ్రంథాలయ 50వ వార్షికోత్సవ సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించినట్లు కొరిశపాడు గ్రంథపాలకుడు సుగుణరావు శనివారం తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్‌లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

అద్దంకి: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఏపీ తెలుగునాడు అంగన్‌వాడి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం గుంటూరులో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధి అనంతలక్ష్మి మాట్లాడుతూ ఇన్‌చార్జి సూపర్‌వైజర్‌ల నియామకంలో 45 సంవత్సరాల వయో పరిమితిని సడలించాలని, మూడు నెలల గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, బిల్లులను బ్యాంక్ అంకౌంట్‌లో జమ చేయాలని, రేషన్ షాపుల నుంచి అయ్యే రవాణా ఖర్చు పెంచాలని, అమృతహస్తం పథకంలో అందించే ఆహార సరఫరా ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు.

పోలేరమ్మ కొలుపులు ప్రారంభం

అద్దంకి: అద్దంకి పట్టణం కాకానిపాలెంకు చెందిన పలు కుటుంబాలు ఆధ్వర్యంలో శనివారం పోలేరమ్మ కొలుపులు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం పులగాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాలికా విద్యను అందరూ ప్రోత్సహించాలి

మేదరమెట్ల: సమాజంలో బాలికా విద్యను అందరూ ప్రోత్సహించాలని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షురాలు జాగర్లమూడి శ్రీలక్ష్మి తెలిపారు శనివారం కొరిశపాడులోని దండు రామకృష్ణారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.6 వేల విలువైన నోట్ పుస్తకాలను క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్.వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాది యర్రమోతు రమేష్, ట్రెజరర్ బాషా, నారాయణ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

నేటి వైసీపీ ప్లీనరీని జయప్రదం చేయండి

సంతమాగులూరు: అద్దంకిలో ఆదివారం జరిగే వైసీపీ ప్లీనరీని పురస్కరించుకుని మధ్యాహ్నం పుట్టావారిపాలెం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందని మండల సమన్వయకర్త యర్రంరెడ్డి బ్రహ్మారెడ్డి శనివారం తెలిపారు. కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

రేపు ఛలో విద్యుత్‌భవన్

అద్దంకిటౌన్ : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఈ నెల 28న ఛలో విద్యుత్ భవన్ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు పాల్గొనాలని రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.పాపారావు, వై.వి.ఎస్.నరేష్‌బాబు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.పూర్ణచంద్రరావు, బి.హరిబాబు శనివారం కోరారు. ఒంగోలు కర్నూలురోడ్డులోని సబ్‌స్టేషన్ నుంచి ర్యాలీ జరుగుతుందని, అనంతరం సమ్మె నోటీస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

సినిమా గైడ్

అద్దంకి

కళామందిర్ - జయ జానికీ నాయక
శ్రీరామ - అర్జున్‌రెడ్డి
వీఎన్‌ఎస్- వివేకం
మినీవిఎన్‌ఎస్ - నేనేరాజు-నేనేమంత్రి

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - లై

నేటి నుంచి ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం : డీఎం

చీరాల : ఇప్పటి వరకు ఏఎన్ఎల్ వారు పార్శిల్ సర్వీసు ద్వారా సేవలు పొందుతున్న వినియోగదారులు ఆదివారం నుంచి ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలని చీరాల ఆర్టీసీ డీఎం శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. శనివారం రాత్రితో ఏఎన్ఎల్ పార్శిల్‌సర్వీస్ సేవలు ఆగుతాయన్నారు. ఆ స్థానంలో ఆర్టీసీ కార్గో సేవలను ఆదివారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు.

ఘనంగా వినాయక చవితి

● ప్రత్యేక మండపాల్లో కొలువుదీరిన గణనాథులు ● ఎమ్మెల్యే ఆమంచి పూజలు



చీరాలలో రథసారథిగా ఆకట్టుకుంటున్న గణనాథుడు



వేటపాలెం కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం

చీరాల : వినాయకచవితి పండగను శుక్రవారం నియోజకవర్గంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గృహాలతో పాటు పందిళ్లలో భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. చీరాల ఎంజీసీ మార్కెట్ వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు గణనాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. వినాయక ప్రతిమను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని యువకులు ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్.ఆర్‌రోడ్డు, టిఫన్‌ప్లాజా తదితర చోట్ల ఏర్పాటు చేసిన వినాయక పందిళ్లలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే ఆమంచి, చైర్మన్ రమేష్‌బాబు, కౌన్సిలర్లు జంజనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కొట్లబజారులో ఏర్పాటు చేసిన బాహుబలి వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒక వైపు వర్షం పడుతూనే ఉన్నా భక్తులు వినాయక పూజా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.

చీరాలరూరల్ : వినాయక చవితి వేడుకలు భక్తులు కన్నులపండువగా జరుపుకుంటున్నారు. వివిధ ఆకృతులలో గణనాథులు ఆయా పందిర్లులో కొలువై భక్తుల పూజలు అందుకుంటున్నాడు. అలాగే కొందరు భక్తులు గణనాథుడిని భారీ ఊరేగింపుతో కనకతప్పెట్లతో రంగులు చల్లుకుంటూ నిమజ్జనానికి తరలించారు.

వేటపాలెం: వినాయక చవితి పండుగను శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాడవాడలా వీధుల్లోని ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి వివిధ ఆకృతులతో తయారు చేసిన గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వేటపాలెం, దేశాయిపేట, రామన్నపేట దేవస్థానాల వద్ద ప్రత్యేక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పందిళ్లపల్లి, చల్లారెడ్డిపాలెం, కొత్తపేటలోని శివపార్వతుల నాగలింగేశ్వర ఆలయాల ప్రాంగణాల్లో, పాపాయిపాలెం, అక్కాయిపాలెం గ్రామాల్లో ప్రత్యేక పందిళ్లను ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేశారు.



ఎంజీసీ మార్కెట్‌లో వినాయక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆమంచి



చీరాలలో నిమజ్జనానికి బయలుదేరిన విఘ్నేశ్వరుడు

ఆహారపదార్థాల్లో కల్తీని సహించే ప్రసక్తే లేదు

సీనియర్ సివిల్‌జడ్జి కృష్ణన్‌కుట్టి

చీరాలఅర్బన్ : ఆహార పదార్థాల్లో కల్తీ వల్ల ప్రజల ఆరోగ్యానికి నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడితే సహించే ప్రసక్తే లేదని సీనియర్ సివిల్‌జడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి స్పష్టం చేశారు. ఫోరం ఫర్ సొసైటీ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించి కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జరిగిన ఆహార భద్రతా అధికారుల తనిఖీలపై చీరాల కోర్టులో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జికృష్ణన్‌కుట్టి సొసైటీ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యాపారస్తులందరికి ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు. దీనికి సీనియర్ సివిల్‌జడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి సీహెచ్‌వీఎస్.శ్రీనివాసరావు, అడిషనల్ జూనియర్‌సివిల్‌జడ్జి ఎస్.శ్రీనివాస్‌లు అంగీకరించి అధికారులతో కలిసి హాజరవుతామన్నారు. కార్యక్రమంలో సొసైటీప్రతినిధులు సీ.హెచ్.మస్తాన్‌రావు, చుక్కపల్లి రామకోటయ్య, గుంటి ఆదినారాయణ, కాకరపర్తి వెంకటేశ్వర్లు, మేడా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అదాలతను జయప్రదం చేయాలి

వచ్చే నెల తొమ్మిదోతేదీన చీరాల కోర్టు ఆవరణలో జరగనున్న జాతీయలోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి అన్నారు. సీనియర్ సివిల్‌జడ్జి సీహెచ్‌వీఎస్.శ్రీనివాసరావు, అడిషనల్ జూనియర్‌సివిల్‌జడ్జి ఎస్.శ్రీనివాస్‌లు చీరాల కోర్టులో శనివారం పోలీసు అధికారులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులతోను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జాతీయలోక్ అదాలత్‌లో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మినహా మిగిలిన పోలీస్‌స్టేషన్‌ల అధికారుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాలేదన్నారు. రాజీపడదగిన కేసులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం చేయించటం బాధ్యత అన్న విషయాన్ని ఎస్ఐలు గుర్తించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని, అలాంటివారిపై ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయా సమావేశాల్లో డీఎస్పీ ప్రేమ్‌కాజల్, సీఐ సూర్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లయ్యనాయుడు, కొమ్మనబోయిన నాగేశ్వరరావు, ఎంవీ.చలపతిరావు, న్యాయవాదులు శ్రీకాంత్‌రాగూర్, జి.రమేష్‌బాబు, ఎం.జ్ఞానేశ్వరరావు, ఎం.అశోక్‌కుమార్, రామకృష్ణ, సురేష్, కస్తూరి తదితరులు, ఎస్ఐలు ప్రసాద్, పున్నారావు, సురేష్ పాల్గొన్నారు.

ఎన్ఆర్‌జీఏస్ రికార్డుల తనిఖీ చేసిన ఏపీడీ

వేటపాలెం: వేటపాలెంలోని ఎన్ఆర్‌జీఎస్ కార్యాలయాన్ని డ్వామా ఏపీడీ ఐకాచ్ఛాయినీ, ఏవో సీహెచ్.విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు. 2015నుంచి 2017 సంవత్సరం వరకు జరిగిన వివిధ పనులకు సంబంధించి ఆరా తీశారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీవో సంతోషం పాల్గొన్నారు.

పేద విద్యార్థులు చదువుల్లో రాణించాలి

వేటపాలెం: పేద విద్యార్థులు చదువుల్లో రాణించాలని పూర్వ విద్యార్థి సంఘం నాయకుడు బీరక సురేంద్ర సూచించారు. శనివారం పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 1993-94 సంవత్సరం పదోతరగతి పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో తిరుమల శ్రీహరి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నున్నా వెంకట సుబ్బారావు, వంకా రుషి, పేరిశెట్ల పూర్ణచంద్రరావు, పేరకం వెంకట్రావు, బొడ్డు వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న ఏవీ.నాగేశ్వరరావు తదితరులు

చీరాలఅర్బన్ : కార్మికుల హక్కుల పరిరక్షణ ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టీడీ వర్కర్స్(సీఐటీయూ)కే సాధ్యమని, సెప్టెంబరు 6న జరగనున్న గుర్తింపు సంఘ ఎన్నికలలో జోడుకుల గుర్తుకే ఓటెయ్యాలని ఫెడరేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎ.వి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం చీరాలలోని సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఉన్న గుర్తింపు సంఘం కార్మికుల ప్రయోజనాలను గాలికొదిలేసి యాజమాన్యంకు తొత్తులుగా వ్యవహరిస్తూ హక్కులను హరించి వేశారని ఆరోపించారు. గుర్తింపుసంఘం గడువు అయిపోయినా యాజమాన్యంతో కుమ్మక్కై, గుర్తింపు ఎన్నికలు జరగకుండా తాత్సారం చేయటమే కాకుండా వేతన ఒప్పందం చేయటం దారుణమన్నారు. యాజమాన్యంకు అనుకూలంగా చీరాల ఐఎల్‌టీడీలో 164మందిని, కనపర్తిలో 60మంది కార్మికులను తొలగించి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేశారని, మరో 500మంది కార్మికులకు పని లేకుండా చేశారని ఆయన ఆరోపణలు చేశారు. సీఐటీయూ అనుబంధ ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టీడీ వర్కర్స్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. సమావేశంలో ఫెడరేషన్ చీరాల బ్రాంచి గౌరవాధ్యక్షులు, సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.శివరాజు, జి.సుధాకర్, సహాయ కార్యదర్శి ఎస్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



నివాళులర్పిస్తున్న యడం బాలాజీ తదితరులు

చీరాల : మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తోటివారి పట్ల సేవాదృక్పథంతో మెలగాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యడం బాలాజీ పేర్కొన్నారు. శనివారం మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా చీరాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి వైసీపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్‌వైస్ చైర్మన్ కొరబండ సురేష్, ఫ్లోర్‌లీడర్ బుర దగుంట ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు. మదర్‌థెరిస్సా ఆరోగ్యమే మహాభాగ్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆర్.శ్రీనివాసులుమాట్లాడుతూ సేవ, శాంతి, సహనం, ప్రేమకు మదర్‌థెరిస్సా ప్రతిరూపమని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జంగం భరత్, రిటైర్డ్ ఏసీపీ కట్టారాజ్‌వినయ్‌కుమార్, కట్టా నాగేశ్వరిభాస్కర్, వేమా శ్రీనివాసరావు, కె.రమేష్‌బాబు, సుబ్రహ్మణ్యం, ఖాశిం, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

రేపు బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

వేటపాలెం: వేటపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 2017-18 సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరుకు సోమవారం ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో నేతాజీ శనివారం తెలిపారు. అభ్యర్థులు హాజరుకావాలని ఆయన కోరారు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	జయ జానకి నాయకా
సంగం	లై
సాయిప్యాలెస్	వివేకం
శాంతి	నేనే రాజు-నేనే మంత్రి

నైతిక విలువలు నేర్పాలి

తూర్పు వెంకటాపురం (దర్శి) : విద్యార్థులకు చదువులతోపాటు నైతిక విలువలు నేర్పాలని జిల్లా జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు సూచించారు. మండలంలోని తూర్పు వెంకటాపురం, పోతవరం జడ్పీ ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన సందర్శించి పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో కె.రఘురామయ్య, ప్రధానోపాధ్యాయుడు జోసఫ్, ఉపాధ్యా యుడు చంద్రమోహన్ పాల్గొన్నారు.

వైభవంగా వినాయకచవితి వేడుకలు

- **వాడవాడలా విగ్రహాల ఏర్పాటు**

దర్శి : మండలంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. వాడవాడలా గణేషుని విగ్రహాలను ఏర్పాటుచేశారు. గృహాల్లో వినాయక ప్రతిమలకు పత్రి, పండ్లు, పిండి వంటలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, కాకతీయ కమ్మ సేవా సంఘం, రెడ్డి సంక్షేమ సంఘం, కాపు సంఘం, ఫ్రూట్స్ అసోసియేషన్ తదితర సంఘాల ఆధ్వర్యంలో విగ్రహాలు నెలకొల్పారు. రోటరీ క్లబ్, లయిన్స్ క్లబ్ తదితర స్వచ్ఛంద సంస్థలు, పలు విద్యాసంస్థలు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.



కురిచేడులోని వాసవీ ఆలయంలో కొలువుతీరిన గణనాథుడు

తాళ్లూరు : మండలంలోని అన్నిగ్రా మాల్లో దాదాపు 50 వినాయక విగ్రహాలను ఏర్పాటుచేశారు. విద్యార్థులు, మహిళలు పెందల కడ నిద్రలేని తలంటు స్నానాలు చేసి వినాయకుని పూజకు పత్రి తీసుక వచ్చి ఎలాంటి విఘ్నాలు జరుగకుండా అంతా మంచి జరగాలని వేడుకున్నారు. గ్రామాల్లో కులమతాలకు అతీతంగా విగ్రహాలు ఏర్పాటు చేయగా, కొన్నిగ్రామాల్లో పార్టీలను అనుగుణంగా పోటాపోటీ గా విగ్రహాలను నెలకొల్పి పందిళ్లు వేశారు. వర్షం కురవడంతో పూజలకు కాసేపు ఆటంకం కలిగింది. విగ్రహాలు తడకుండా ప్రత్యేక పట్టలను ఏర్పాటు చేశారు. స్థానిక పోలీస్‌లు గ్రామాల్లో ముందుస్తుగా చర్యలు తీసుకోవడంతో ఎలాంటి ఘర్షణలు జరగలేదు.



దర్శి-పొదిలి రోడ్డులో ఏర్పాటుచేసిన విగ్రహం

కురిచేడు : మండలంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్దా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మట్టి వినాయకులు, పత్రి కొనుగోలు కోసం క్యూ కట్టారు. మండలంలో 50 విగ్రహాలను నెలకొల్పారు. ఈ సంవత్సరం విగ్రహాల సంఖ్య పెరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్క కురిచేడులోనే దాదాపు 10 విగ్రహాలను ఏర్పాటు చేశారు. పాత పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం అన్నదానం నిర్వహించారు.



తాళ్లూరులో విద్యుత్ వెలుగుల మధ్య విఘ్నేశ్వరుడు

ముండ్లమూరు : మండలంలో శుక్రవారం వినాయకచవితి వైభవంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో వీధివీధిలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి, పూజలు నిర్వహించారు.



వేములలో పూజలు చేస్తున్న భక్తులు

శంకరాపురంలో 4 విగ్రహాలు, వేములలో 4, మారెళ్ళలో 6 విగ్రహాలు, ఉమామహేశ్వరపురం అగ్రహారంలో 8 విగ్రహాలు మిగతా గ్రామాల్లో 2 చొప్పున విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఆయా గ్రామాల్లో టీడీపీ, వైసీపీ వర్గీయుల ఆధ్వర్యంలో విగ్రహాలను నెలకొల్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రతి వీధిలో సామాజిక వర్గాల వారీగా వేడుకలను జరపడం విశేషం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బాలరంగయ్య కమిటీ నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంఈవో తదితరులు

దర్శి : మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను శనివారం దర్శిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఆమె చిత్రపటానికి ఎంఈవో రఘురామయ్య, నియోజకవర్గ వయోజన విద్యా సూపర్‌వైజర్ వై.చౌడిరెడ్డి, కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అరుణ తదితరులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్‌థెరిస్సా సేవలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లంకోజనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. రాఘవరావు, ఉపాధ్యాయులు శ్రీను, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరం

తూర్పు వెంకటాపురం (దర్శి) : మండలంలోని తూర్పు వెంకటాపురంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ నందకిషోర్ నేతృత్వంలో 176 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. 10 మందిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించాలని సూచించారు. వారికి కిమ్స్ హాస్పిటల్స్‌లో ఉచితవైద్యం అందిస్తామని డాక్టర్ నందకిషోర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎ.ఆదిలక్ష్మి, బాశం పిచ్చయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

కూలి కోసం.. కూటి కోసం..

- **వలసబాట పడుతున్న గ్రామీణ పేద కుటుంబాలు**
- **ఆదరువు ఇవ్వని ఉపాధి పనులు**
- **వెళ్లినా సక్రమంగా అందని కూలి**

దొనకొండ : కూటి కోసం, కూలికోసం నమ్ముకున్నోళ్ల ఆకలి బాధలు తీర్చడం కోసం మండలంలోని పలు గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలు కుటుంబ పోషణకు వలసబాట పడుతున్నారు.

గ్రామాల్లో ఉపాధి పనులకు వెళ్లినా నెలల తరబడి వేతనాలు అందక పూటగడవటం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. మండలంలోని కట్టకిందపల్లె, రుద్రసముద్రం, మల్లంపేట మరికొన్ని గ్రామాల్లో పనులు లేక ఏడాదిలో రెండు నెలలు మాత్రమే ఇళ్ల వద్ద ఉంటూ మిగిలిన నెలల్లో సీజన్‌ను బట్టి వలసలను కొనసాగిస్తున్నారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు గుంటూరు, తెనాలి ప్రాంతాల్లో నాట్లు పనులకు, అనంతరం కోతల పనులకు, వేసవిలో విజయవాడ, చిత్తూరు మరికొన్ని ప్రదేశాల్లో మామిడికాయల పనులకు పరిపాటిగా వెళ్తుంటారు. ఈ వలస ప్రయాణంలో రోడ్డు ప్రమాదాలకు గురై గతంలో కొందరు కూలీలు ప్రాణాలు కొల్పోయిన సంఘటన ఉన్నాయి. ఇటీవల తెనాలి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై కొందరు కూలీలు ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లినా కూలి గిట్టుబాటు కాకపోవడం ఒక సమస్య అయితే నెలల తరబడి బిల్లులు రాకపోవడం మరో అవస్థగా మారడంతో తమకు వలసలు తప్పడం లేదంటున్నారు.

తల్లితండ్రులు ఒక చోట వృధ్ధులు, పిల్లలు మరో చోట జీవించాల్సిన దుస్థితిలో గ్రామాల్లో పేద కుటుంబాలు నలిగిపోతున్నాయి. మండలంలోని కొచ్చర్లకోట పంచాయతీ కట్టకిందపల్లె ఎస్సీ కాలనీ దాదాపు 150 కుటుంబాలకు గాను దాదాపు 100 కుటుంబాలు వలసబాట పట్టగా వారి పిల్లలు హాస్టళ్లలో, వృద్ధులు, చిన్నారులు గ్రామంలో మిగిలారు. సంపాదించిన వాటితో పండుగలకు గ్రామాలు చేరుకోవడం, ఖర్చు చేసుకోవడం తిరిగి వలసలకు సిద్ధమవడం.. ఇదీ పలు గ్రామాల్లోని పేద కుటుంబాల్లో కొనసాగుతున్న దయనీయ దుస్థితి. బేల్దారి మేస్త్రీ, కూలి పనులు చేసుకునే కుటుంబాలు మూటలు సర్దుకొని హైదరాబాద్, నిజామాబాద్, బెంగళూర్ తదితర ముఖ్య పట్టణాలకు రైళ్లలో తరలివెళ్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలంలోని గ్రామాల్లోని పేదకుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు నివారించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రైళ్లో వెళ్లేందుకు స్టేషన్‌లో కూలీల కుటుంబాలు



వలసలతో బోసిపోయిన కట్టకిందపల్లె ఎస్సీ కాలనీ

పిల్లలు, ముసలి వాళ్లు మిగిలారు..



పనులు లేక, పూట గడవక ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ కుటుంబాలు వలసలు వెళ్లడంతో గ్రామం నిర్మానుష్యంగా మారింది. ప్రస్తుతం చాలా ఇళ్లల్లో వృద్ధులు, పిల్లలు మాత్రమే మిగిలారు.

- కాటే బాలచెన్నయ్య, కట్టకిందపల్లె

తప్పనిసరై వలసలు..



ఉపాధి పనులకు వెళ్లినా కూలి సరిపోకపోవడం, సకాలంలో వేతనం రాకపోవడంతో పస్తులుండాల్సి వస్తుంది. దీంతో చేసేది లేక తప్పనిసరై జీవనోపాధికి వలసలు పోవాల్సి వస్తోంది.

- కోటేసు, కట్టకిందపల్లె

ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..



కుటుంబాలు వలసలు వెళ్లడంతో వారి పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. ప్రభుత్వం పేద కుటుంబాల ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

చింతంగుంట్ల బాబు,
మైనార్టీ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి

సినిమాలు

దర్శి

వెంకటేశ్వర	ఫిదా
శ్రీనివాస	లై
శివశంకర్	జయ జానికి నాయక
భాస్కర్	నేనే రాజు నేనే మంత్రి

పెద రావిపాడులో కొండచిలువ సంచారం

పెద రావిపాడు (ముండ్లమూరు) : మండలంలోని నాయుడుపాలెం పంచాయతీ పెద రావిపాడు పొలాల్లో 2 రోజులుగా భారీ కొండచిలువ సంచరిస్తూ గ్రామస్థులకు కనిపిస్తుంది. దీంతో పొలం పనులకు వెళ్లేందుకు రైతులు కూలీలు భయపడుతున్నారు. రాత్రి వేళ గ్రామంలోకి వస్తుందేమోనని ఆందోళన చెందుతుతున్నారు. ఫారెస్ట్ అధికారులు కొండచిలువను పట్టుకొని అడవుల్లో వదిలిపెట్టాలని వారు కోరుతున్నారు.

రక్షిత మంచినీటి పంపిణీని బాధ్యతగా తీసుకోవాలి

- అధికారులు, ప్రజాప్రతినిధులకు జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు సూచన



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ హరిబాబు

దర్శి : ప్రజలకు రక్షిత మంచినీరు అందించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు పేర్కొన్నారు. రక్షిత మంచినీటి పథకాలు సక్రమంగా పనిచేసేందుకు శనివారం నియోజకవర్గ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో మంచినీటి వాడకానికి సంబంధించి మీటర్లు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. గ్రామాల అవసరాల మేరకు మంచినీటిని సరఫరా చేసే విధానం అమల్లోకి వస్తుందన్నారు. జిల్లాలో 49 సీపీడబ్ల్యూయూ మంచినీటి పథకాలు ఉన్నాయని, నిబద్ధతగా పనిచేసేందుకు కమిటీలు నియమిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నీటి చుక్కనూ పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో తాగునీటి ఇక్కట్లు అధికమయ్యే సూచనలు కనిపిస్తున్నాయన్నారు.

వృక్షసంపద తరిగిపోవడం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. దేశ జనాభా విపరీతంగా పెరగడం, వనరులు తగ్గిపోవడం వల్ల నీటిసమస్య భవిష్యత్‌లో తీవ్రమై యుద్ధాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. భారతదేశంలో ప్రస్తుతం 125 కోట్ల జనాభా ఉండగా భూవైశాల్యం ప్రకారం ఒక్కొక్కరికి 58 సెంట్లు మాత్రమే వస్తుందన్నారు. నదులు, అడవులు, పర్వతాలు, తొలగిస్తే సాగుభూములు 30 సెంట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని గుర్తించి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి పెంచాల్సిన బాధ్యతపై అందరిపై ఉందన్నారు. వర్షపునీరు వృథా కాకుండా పూరిగా సద్వినియోగం చేసుకున్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.

ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్ళూరు, ముండ్లమూరు మండలాల మంచినీటి పథకాలకు నూతన కమిటీలను నియమించారు. ఈ పథకాలకు జడ్పీ చైర్మన్ అధ్యక్షునిగా, సంబంధిత మండల జడ్పీటీసీ సభ్యులు ఉపాధ్యక్షులుగా, ప్రతి మండలంలో ఐదుగురు సర్పంచులు, 8 మంది స్వయం సహాయక బృందాలు సభ్యులుగా పనిచేస్తారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ బి.మల్లిఖార్జునరావు, ముండ్లమూరు ఎంపీపీ మందలపు వెంకట్రావు, దర్శి, ముండ్లమూరు, తాళ్ళూరు జడ్పీటీసీ సభ్యులు జి.స్టీవెన్, కె.నాగరాజు, మారం వెంకటరెడ్డి, దర్శి, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్ళూరు ఎంపీడీవోలు, ఆంజనేయశాస్త్రి, శ్రీనివాసరావు, రాజేంద్ర, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎల్లయ్య పలు గ్రామాల సర్పంచులు ఎన్‌ఎపీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

దర్శి : విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన అవసరమని దర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎస్.రమణయ్య సూచించారు. స్థానిక లయోలా కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులను విద్యార్థులు గమనించి అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని కోరారు. క్రమశిక్షణ, మంచి నడవడికతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎ.గోపాల్, బి.చెన్నకేశవులు, పరిటాల సురేష్, సీహెచ్ చైతన్య, సంఘసేవకుడు జీవీ రత్నం, లయోలా కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆడిట్ పూర్తి

ముండ్లమూరు : మండల సమాఖ్య పరిధిలోని 47 గ్రామసంఘాలగాను, 40 సంఘాలకు ఆడిట్ పూర్తి చేసినట్లు ఆడిట్ అధికారి హెచ్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. 2016-17 సంవత్సరానికి గాను గ్రామ సంఘాలకు ఆడిట్ నిర్వహించామన్నారు. అద్దంకి కస్టర్ ఏరియా-కోర్డినేటర్ బి.వెంకట్రావు ఆడిట్ బాగా చేశారని అభినందించారు.

చంద్రన్న బీమా పేదలకు వరం

ముండ్లమూరు : చంద్రన్న భీమా యోజన పథకం పేద కుటుంబాలకు గొప్ప వరమని ఎంపీపీ మందలపు వెంకట్రావు అన్నారు. మండలంలోని నూజిళ్ళపల్లి గ్రామానికి చెందిన వెంగళశెట్టి శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. నామినీ అయిన భార్య శేషమ్మకు చంద్రన్న బీమా యోజన పథకం ద్వారా రూ.5లక్షలు మంజూరు కాగా మొదటిగా రూ.70 వేల చెక్కును ఎంపీపీ శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చంద్రన్న బీమా పథకంలో సభ్యులందరూ రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. లకార్యక్రమంలో ఎంపీడీవో ఎం.వెంకటరెడ్డి, ఇన్సూరెన్స్ డీపీఎం నరసింహారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు మానం వరలక్ష్మీ, మానం నాగేశ్వరరావు, సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరంతో మహిళ మృతి

పోలవరం (ముండ్లమూరు) : మండలంలోని పోలవరం హరిజనవాడకు చెందిన సంగం బుల్లెమ్మ(65) శనివారం విషజ్వరంతో బాధపడుతూ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈమె వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ అద్దంకిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ ఇంటికి వచ్చింది. మళ్లీ జ్వరం తిరబెట్టడంతో వచ్చి మృతిచెందింది.

వైద్యపరీక్షలు

కురిచేడు : విజయవాడకు చెందిన హెల్ప్ వైద్యశాలకు చెందిన వెద్యులు స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహించారు. తెల్ల రేషన్ కార్డుదారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యుడు అశోక్ తెలిపారు. మొత్తం 80 మంది రోగులకు పరీక్షలు చేశామన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి విజయవాడలోని తమ వైద్యశాలలో వైద్యం చేస్తామని ఆయన తెలిపారు. ఈ వైద్య పరీక్షలను సర్పంచ్ పోతిరెడ్డి నాగిరెడ్డి ప్రారంభించారు.

చంద్రన్న బీమా సభ్యత్వం రెన్యూవల్ చేయించుకోవాలి

ముండ్లమూరు : చంద్రన్న బీమా యోజన పథకంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒకరూ సెప్టెంబర్ 1 నుంచి రెన్యువల్ చేయించాలని జిల్లా వెలుగు పథకం ఇన్సూరెన్స్ డీపీఎం నరసింహారావు అన్నారు. శనివారం మండల సమాఖ్య సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు మానం వరలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో చంద్రన్న భీమా యోజన పథకం కింద 28 వేల మంది సభ్యత్వం తీసుకున్నారని వారందరి చేత రెన్యువల్ చేయించాలని సూచించారు. సమావేశంలో ఏపీఎం జ్యోతిప్రసాద్‌బాబు, సీసీలు వి.కోటేశ్వరి, ఎస్.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల సందర్శన

ముండ్లమూరు : రాష్ట్ర మానిటరింగ్ బృందం స్థానిక ఆదర్శ పాఠశాలను శనివారం సందర్శించింది. పాఠశాల అసెంబ్లీ సమయంలో అధికారులు ఫెరిడ్‌ను పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధన తీరు పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలను అభినందించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఏడీ శ్రీనివాసరావు, ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీరామచంద్రమూర్తి, శైలజ, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన దొండ పందిళ్లు

- లక్షల్లో నష్టపోయిన రైతులు
- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

బోదనంపాడు (కురిచేడు) : రుతుపవనాల ప్రభావంతో మండలంలో రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు రైతులు నష్టపోయారు. ప్రత్యేకంగా కూరగాయలు పండించే బోదనంపాడు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గతంలో సాగుచేసిన విధానానికి భిన్నంగా నూతన పద్ధతులు పాటిస్తూ కూరగాయల సాగును చేపట్టారు. దొండ కాయలను పండించడానికి లక్షల రూపాయల ఖర్చుతో పందిర్లు వేశారు. వర్షాలకు అవి కాస్తా కూలిపోయి నషాన్ని మిగిల్చాయి. పందిర్లు వేసినందుకు అయిన ఖర్చుతో పాటుగా ఈ సంవత్సరం పంటను కూడా కోల్పోయారు. దీంతో పెట్టుబడులు కూడా రావని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికంగా వర్షం కురవడంతో నేల నాని పందిర్లు వేయడానికి వినియోగించిన స్తంభాలు కూలిపోయాయి. పంట బాగా రావడంతో లాభాలు వస్తానుకున్న రైతులకు నష్టం రావడంతో దిగాలు చెందుతున్నారు. దొండ పంట బాగా ఎదిగి పందిరిపై అల్లుకుపోవడంతో బరువు బాగా అధకమై వర్షం వల్ల వచ్చిన గాలికి పడిపోయి ఉంటాయని రైతులు అంటున్నారు. పడిపోయిపన పందిర్లు లేపాలన్నా సాధ్యం కాదని, స్తంభాలు, వాటికి కట్టిన వైర్లు తీయాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని అని వాపోతున్నారు. ప్రభుత్వం ఏదో ఒక రకంగా తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



కూలిన దొండ పందిరి

పెట్టుబడి కూడా వచ్చేలా లేదు..



దొండపంట సాగుకు లక్షల రూపాయల ఖర్చు చేశాం. ఎకరన్నర భూమిలో పందిరికి లక్షన్నర దాకా వెచ్చించాం. దిగుబడితో రూ. 3 లక్షలు రావాల్సి ఉంది. లాభం రాకపోగా పెట్టుబడి ఖర్చు కూడా వచ్చేలా లేదు. **- వేమా నాసరయ్య, రైతు, బోదనంపాడు**

ప్రభుత్వమే ఆదుకోవాలి...



తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలి. వర్షాలు లేవనుకుని ఇబ్బందులు పడుతున్న తరుణంలో అధికంగా పడిన వర్షాలు మా దొండ పంటను నేలవాల్చి నష్టాలు మిగిల్చాయి.
- వేమా నరసింహులు రైతు, బోదనంపాడు

ముండ్లమూరు మండలంలో భారీవర్షం

- చిలకలేరు, గుండ్లకమ్మకు చేరిన నీరు

ముండ్లమూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు మండలంలో భారీవర్షం కురిసింది. ఈ వర్షానికి మండలంలోని చిలకలేరు, గుండ్లకమ్మ, వేముల వాగు, పెద ఉల్లగల్లు, ఈదర, మారెళ్ళ వాగులకు నీరు చేరింది. మూడేళ్ల నుంచి వర్షాలు పడక వాగుల్లో చుక్కనీరు లేక ఎండిపోయాయి. ఎట్టకేలకు వరుణుడు కరుణించడంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పారాయి. దీంతో రైతులు ఆనందంతో ఉన్నారు. భారీ వర్షం ధాటికి మండలంలోని పెద ఉల్లగల్లు, రెడ్డినగర్, కెల్లంపల్లి, పసుపుగల్లు, వేముల, కమ్మవారిపాలెం, అయోధ్యనగర్, ఈదర, బొప్పూడివారిపాలెం, మారెళ్ళ, నాయుడుపాలెం, సుంకరవారిపాలెం, నూజిళ్ళపల్లి, తూర్పుకంభంపాడు గ్రామాల్లో రైతులు సాగు చేసిన కంది, పత్తి, జొన్న, పెసర, పొలాల్లో వర్షపునీరు నిలబడింది. గ్రామాల్లో వీధుల్లో సైతం నీరు చేరింది. మొత్తం మీద మండలంలో మూడేళ్ల తరువాత భారీవర్షం కురవడం, చెరువులకు, వాగులకు, వంకలు నీరు చేరడంతో భూగర్భజలాలు పెరుగుతాయనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. మూగజీవాలకూ దాహార్తి తీరినట్లు అయింది.



చిలకలేరుకు వచ్చిన వర్షపు నీరు

కురిచేడులో వర్షం

కురిచేడు : మండలంలో రెండు రోజుల నుంచి 10 సెం.మీకు పైగా వర్షం కురిసినట్లు రెవెన్యూ అధికారులు లెక్కించారు. మూడు సంవత్సరాల నుంచి ఈ మాత్రం వర్షపాతం మండలంలో నమోదు కాలేదు. ఈ వర్షానికి చేలల్లో నీరు నిలచింది. నీటి కుంటలకు నీరు చేరింది. గుండ్లకమ్మ నదిలో నీరు ప్రవహిస్తే మండలంలో కల్లూరు, ఆవులమంద, ముష్ట గంగవరం గ్రామాల పంట పొలాలకు నీరు చేరినట్లే. దీంతో ఆయా గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



గుండ్లకమ్మ నదిలో ప్రవహిస్తున్న వర్షపు నీరు

ఆంధ్రజ్యోతి
4
కందుకూరు
ప్రకాశం ● ఆదివారం 27 ఆగస్టు 2017
కందుకూరు | లింగసముద్రం | గుడ్లూరు | ఉలవపాడు | వలేటివారిపాలెం

మాలకొండ ఆదాయం 3,78,881 రూపాయలు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుండి 3,78,881 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, దేవస్థానం ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.



కందుకూరు కాళిదాసువారి వీధిలో



ప్రకాశం కాలేజీలో...



కరేడులోని చైతన్యనగర్‌లో..



కరేడు బస్టాండ్ సెంటర్‌లో...

వైభవంగా వినాయకచవితి వేడుకలు

కందుకూరు: వినాయక చవితి పర్వదినాన్ని కందుకూరు పట్టణం, పరిసర ప్రాంతాలలో ప్రజలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇంటింటా గణేషుని ప్రతిమలకు పత్రి, నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించటంతో పాటు గ్రామ గ్రామాన వాడవాడలా నిలువెత్తు గణనాథుని విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఓ వైపు వర్షం మరోవైపు ఐదారేళ్లుగా పంటలు లేక ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ విఘ్నాలను తొలగించి గణాధిపతికి పూజలు చేసేందుకు ప్రజలు పోటీలుపడ్డారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది కందుకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన నవరాత్రి విగ్రహాలు గణనీయంగా తగ్గినప్పటికీ గ్రామాలలో పోటాపోటీగా విగ్రహాలు ఏర్పాటు చేశారు.

కందుకూరు పట్టణంలో గత సంవత్సరం కన్నా సగానికి సగం విగ్రహాలు తగ్గాయని, విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట కూడా చిన్న చిన్న విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకు న్నారు. ప్రతి ఏటా లక్షల రూపాయల వ్యయంతో సినీ సెట్టింగ్‌లతో ప్రజలంతా ఆసక్తిగా తిలకించే విధంగా గణేషుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి వాసవీ గ్రంధాలయంలో కూడా ఈ ఏడాది సాదాసీదాగా గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేయటం విశేషం. అయితే నవరాత్రి విగ్రహాలు వద్ద రెండు పూటలా ఉభయాలు, ప్రత్యేక పూజలతో ప్రజలు భక్తి శ్రద్ధ లతో పాల్గొంటూ వేడుకలను ఘనంగా నిర్వహి స్తున్నారు. పట్టణంలోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేశా రు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యా ర్థులతో పాటు ఎయిర్‌టెల్ కాల్‌సెంటర్ సిబ్బంది ప్రత్యేక పూజలలో పాల్గొంటున్నారు. శనివారం కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, విజయ్‌శ్రీనివాస్, శ్రీకాంత్‌లు ఇక్కడ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని 23 పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. దీంతో ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మండల కేంద్రమైన గుడ్లూరులో జెండా చెట్టు వద్ద సినిమా హాల్ సెంటర్ వద్ద, స్థానిక కమ్మపాలెంలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వినాయకుని పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లింగసముద్రం: వినాయక చవితి పండుగ వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈపండుగ సందర్భంగా మండలంలో వాడవాడలా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహాల నిర్వాహకులు గృహాలను విద్యుత్ దీపాలతో, పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా పూజలలో పాల్గొంటున్నారు. గణపతి బప్ప మోరియా అంటూ నినాదాలు చేస్తూ అలరిస్తున్నారు. విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో మండలంలో ఆదివారం నుండి ప్రారంభమయ్యే అవకాశముందని భక్తులు తెలియజేస్తున్నారు.

ఉలవపాడు (కందుకూరు): మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం వినాయకచవితి పండుగను పిల్లలు, పెద్దలు ఉదయాన్నే స్నానాలు ఆచరించి గ్రామంలో ఉన్న పెరటి తోటలలో పత్రిలు తెచ్చుకొని వినాయకచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో 5 వినాయకుని ప్రతిమలకు తగ్గకుండా పెట్టడంతో గ్రామాలలో సందడి నెలకొంది. కరేడు పంచాయతీలోని చైతన్యనగర్ కాలనీలో హైదరాబాద్ నుంచి తీసుకొచ్చిన వినాయకుని విగ్రహం భక్తులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ విగ్రహల వద్ద పోటాపోటీగా ప్రసాద వినిమయ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ విగ్రహాలకు సుమారు 11 రోజుల పాటు పూజలు నిర్వహించి సముద్ర తీరంలో నిమర్జనం చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

వలేటివారిపాలెం: మండలంలోని అన్ని గ్రామా లలో వినాయకచవితి పండుగ సందర్భంగా శుక్రవారం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. 9 రోజుల పాటు జరగనున్న నవరాత్రి మహోత్సవాలకు వినాయకుని విగ్రహాలను రకరకాల పూలతో అలంకరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.



ఉలవపాడులో



రాళ్ళపాడులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



వాల్‌పోస్టరును ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ మల్లిఖార్జునరావు, సీపీఎస్ ఉద్యోగులు

సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్‌విధానం అమలు చేయాలి

కందుకూరు : రాష్ట్రంలోని లక్షా 80వేల మందికి పైగా ఉన్న సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఎపి సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించతలపెట్టిన శాంతి ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు. ఈ ఆందోళన విజయవంతానికై మిలీనియం మార్చ్ పేరుతో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రూపొందించిన గోడపత్రికను శనివారం కందుకూరు ఆర్డీఓ జి. మల్లిఖార్జునరావుచే ఉద్యోగ సంఘ నాయకులు ఆవిష్కరింపజేశారు. సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ జేజినారాయణ మాట్లాడుతూ విజయ వాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ హజరత్తయ్య స్కూల్ వరకు జరిగే శాంతియుతర్యాలీకి సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఎపిసిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు అశోక్‌రెడ్డి, రవి, గుళ్లా మధు, కోటయ్య, శివన్నారాయణ, భగత్‌సింగ్, రాజు, తిరుపాలు, అశోక్‌బాబు, విజయ భాస్కర్, శ్రీహరి, ఖాదర్, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.



వర్షాలకు బురదమయమైన రాళ్ళపాడు కుడికాలువ రోడ్డు

రాళ్ళపాడు కుడికాలువ రోడ్డు బురదమయం

లింగసముద్రం: రాళ్ళపాడు ప్రాజెక్టు కుడికాలువ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వాన్నంగా తయారైంది. గడిచిన వారం పదిరోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై వర్షపు నీరు నిలబడి బురదమయం కావడంతో వాహనదారులు ప్రయాణించేందుకు ఇక్కట్లు పడుతున్నారు. ఏడాది క్రితం ఈ రోడ్డును అడ్డంగా పగులగొట్టి కొత్తపేట గ్రామానికి నీటిని సరఫరా చేసేందుకు అధికారులు మంచినీటి సిమెంటు పైపులు ఏర్పాటు చేశారు. అయితే ఈ గుంతలను సరిగా పూడ్చకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారి రోడ్డు అధ్వాన్నంగా తయారవుతుంది. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

పోతుల యువ సేన ఆర్థికసాయం

లింగసముద్రం: లింగసముద్రం గ్రామంలో శుక్రవారం మృతి చెందిన గుజ్జల లక్ష్మమ్మ(48)దహన సంస్కారాల కోసం మండల పోతుల యువ సేన అధ్యక్షులు బట్టరుశెట్టి రాఘవనాయుడు 5వేల రూపాయలను ఉచి తంగా శనివారం అందజేశారు. నిరుపేదరాలైన లక్ష్మమ్మ కుటుంబానికి చంద్రన్నభీమా పథకంలో లేకపోవడంతో ఆమెకు ఈ పథకం కింద దహనసంస్కారాలకు పరిహారం అంద లేదని చెప్పారు. విషయం తెలిసిన రాఘవనాయుడు లక్ష్మమ్మ కు మార్తెలకు 5వేలు రూపాయలు అందజేశారు. మండల టిడిపి ఉపాధ్యక్షుడు అడపా నరసయ్య, టిడిపి నాయకులు రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.



నగదును అందజేస్తున్న రాఘవనాయుడు

● సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- ఆనంతోబ్రహ్మ
ప్రశాంతి	- వీఐపీ-2
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- వివేకం
రాఘవ స్క్రీన్-2	- అర్జున్‌రెడ్డి

మరమ్మతులకు గురైన చెరువు తూము షట్టరు

లింగసముద్రం: మండలంలోని చినపవని సాగునీటి చెరువు 4వ నెంబర్(గుడ్డితూము) షట్టర్ రంధ్రాలు పడి అధ్వానంగా తయారైంది. వర్షాలు కురిసి చెరువులోకి నీరు చేరితే రంధ్రాలు పడిన తూము నుంచి నీరు వృధాగా పోయే ప్రమాదముంది. గడిచిన రెండుమూడు సంవత్సరాల నుంచి వర్షాలు లేకపోవడంతో చెరువులోకి నీరు రాక పంటలు పండలేదు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మత్తుకు గురైన తూము షట్టరును బాగు చేయించాలని సాగునీటి సంఘం ప్రతినిధులు, ఆయకట్టు రైతులు అధికారులకు తెలియజేసినా వారు స్పందించలేదని ఆందోళన చెందుతున్నారు.



రంధ్రాలు పడిన 4వ నెంబర్ తూము షట్టరు

11వ వార్డులో సహాయ పొదుపు సమాఖ్య మహాసభ

కందుకూరు : పట్టణంలోని 11వ వార్డు గోకరాజుపాలెంలోని బిస్మిల్లా మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు సమాఖ్య మహాసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్యకు అధ్యక్షురాలిగా ఎస్‌కె ఖాదర్‌బీ, కార్యదర్శిగా షేక్ రషీదా, కోశాధికారిగా దండే సులోచనలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మెప్మా టిఎంసి ఆర్. సురేంద్ర పాల్గొని మెప్మా కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి స్వయం సహాయక మహిళకు సలహాలు, సూచనలు అందించారు.

ప్రతినెలా 30న విధిగా ఓ ఎస్సీ కాలనీలో సమావేశం నిర్వహించాలి

● **ఆర్డీఓ మల్లిఖార్జునరావు**

కందుకూరు: మండలస్థాయి అధికారులంతా ప్రతినెలా 30వ తేదిన ఒక ఎస్‌సి కాలనీని సందర్శించి అక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కందుకూరు ఆర్డీఓ, ఎస్‌సి ఎస్‌టి మానిటరింగ్ కమిటీ ఛైర్మన్ జి. మల్లిఖార్జునరావు ఆదేశించారు. తహసిల్దార్ నేతృత్వంలో ఎస్‌ఐ, ఇతర మండల స్థాయి అధికారులంతా ఈ కార్యక్రమానికి విధిగా హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. కందుకూరు డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శనివారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగింది. కందుకూరు డిఎస్‌పి కె.ప్రకాశరావు, సహాయ సాంఘిక సంక్షేమాధికారి కాకి కృపారావు, వివిధ మండలాల తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు హాజరైన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆర్డీఓ మాట్లాడుతూ 30వ తేది సెలవు వస్తే ముందు రోజే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ మల్లిఖార్జునరావు, పక్కన డీఎస్పీ ప్రకాశరావు

ఎస్‌సి ఎస్‌టి కాలనీల సందర్శనపై ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గనిర్ధేశం ఉన్నప్పటికీ ఒక్క దర్శి మండలంలో తప్ప ఎక్కడా సక్రమంగా అమలు కావటం లేదన్నారు. ఇక నుండి ఉపేక్షించేది లేదని తహసిల్ధార్‌లు బాధ్యత తీసుకుని అందరు మండల స్థాయి అధికారులు హాజరయ్యేలా చూసుకుని ప్రతినెలా ఒక కాలనీని సందర్శించాలని చెప్పారు. పొదిలి ఎంపీపీ నరసింహారావు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా పదినెలలు గడిచాక సమావేశం ఏర్పాటు చేశారని ఇక ముందు అలా జరగకుండా చూడాలని కోరారు. పొదిలి మండలం కంభాలపాడు పంచాయతీ జాపులాపురం ఎస్‌టి కాలనీవాసులు దారుణమైన ఫ్లోరిన్ నీటిని తాగునీరుగా ఉపయోగిస్తున్నందున ఆ గ్రామంలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాళ్లూరు మండలం సోమవరప్పాడులో ఎస్‌సిలకు భూముల పంపిణీకి చర్యలు తీసుకోవాలని కోరారు. జరుగుమల్లి మండలం పాలేటిపాడు పంచాయితీ సాధు వారిపాలెం ఎస్‌సిలకు స్మశానానికి కేటాయించిన భూమికి హద్దులు చూయించాలని ఆ గ్రామస్తులు ఈ సమావేశంలో కోరారు. 2016 అక్టోబరులో జరిగిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలోను, గత ఏడాది డిసెంబరు 2న ఎస్‌సి ఎస్‌టిలకు ప్రత్యేకంగా నిర్వహించిన గ్రీవెన్స్‌లోను వచ్చిన వివిధ ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఆర్డీఓ వివరించారు. ప్రతి మూడు నెలలకు సమావేశం ఏర్పాట య్యేలా, డివిజన్ స్థాయి అధికారులంతా హాజరయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత సహాయ సాంఘిక సంక్షేమాధికారిదేనని ఎఎస్‌డబ్ల్యుఓ కాకి కృపారావుని ఆదేశించారు. కందుకూరు డిఎస్‌పి కె.ప్రకాశరావు మాట్లాడుతూ కందుకూరు సబ్ డివిజన్‌లో ఎస్‌సిల వివక్షకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులొచ్చినా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశంలో జనార్ధన స్వామి దేవాలయ ఇఓ నారాయణ రెడ్డి, ఆర్డీఓ కార్యాలయ అధికారులు చంద్రశే ఖర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశానికి 30న మూడో విడత కౌన్సెలింగ్

కందుకూరు : స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో వివిధ కోర్సులలో ప్రవేశానికి ఈనెల 30న మూడవ విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి. సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, కోఫా ట్రేడులలో మొదటి, ద్వితీయ విడతల కౌన్సిలింగ్ అనంతరం ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కోసం మూడో విడత కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో ప్రవేశానికి అర్హులని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 28 సాయంత్రం 5 గంటలలోగా 10 రూపాయలు చెల్లించి దరఖాస్తు ఫారాన్ని పొందాలని, అదే రోజు పూర్తి చేసిన దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని తెలిపారు. కళాశాల ఆవరణలో 30న ఉదయం పదిన్నరకు జరిగే కౌన్సిలింగ్‌కి అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని కోరారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న కంచర్ల రామయ్య, శ్రీకాంత్

గుండె జబ్బు బాలుడికి 'ప్రకాశం' విద్యార్థుల వితరణ

కందుకూరు : ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటంలో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరోసారి ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన షేక్ యాసిన్ అనే బాలుడు గుండె జబ్బు నివారణకు వేలాదిరూపాయలు వెచ్చించినా పూర్తిగా కోలుకోలేకపోయాడు. గ్రామస్తులు అందించిన ఆర్థిక తోడ్పాటు, ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రెండు సార్లు ఆ చిన్నారి గుండెకి శస్త్ర చికిత్స చేశారు.అయితే శస్త్రచికిత్స అనంతర వైద్య ఖర్చులకు కూడా రోజువారి కూలీతో కుటుంబాన్ని పోషించుకునే బాలుడి తండ్రి మీరయ్యకు లేకపోగా శనివారం ఆయన కందుకూరు జడ్‌పిటిసి కంచర్ల శ్రీకాంత్ చౌదరిని కలిసి తమ పరిస్థితిని వివరించగా ఆయన కళాశాల విద్యార్థులను పిలిపించి పిఇసి ఫౌండేషన్ ద్వారా గంటలో 35వేలు సేకరించి యాసిన్‌కి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

కోటకట్ట వద్ద పెద్ద కాలువను అభివృద్ధి చేయాలి

కందుకూరు : పట్టణంలోని కోటకట్ట వీధిలోని ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న పెద్ద మురుగుకాలువలో నీటి ప్రవాహం సరిలేక దుర్గంధం వెదజల్లుతున్నందున మున్సిపల్ అధికారులు తగినచర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ షేక్ జమీల్ బాషా విజ్ఞప్తి చేశారు. కోటకట్ట వద్ద ఉన్నది పెద్ద మురుగుకాలువ అయినప్పటికీ తగిన అభివృద్ధికి నోచుకోక ఇరువైపులా కాలువగట్లుపై చిల్లచెట్లు పెరిగి ఇళ్లలోకి చిల్లకంప వస్తూ రాకపోకలకు కూడా ఇబ్బందిగా మారిందని ఇళ్లలోకి పాములు, ఇతర విషపురుగులు వస్తూ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమీషనర్ శ్రీనివాసన్‌కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగు

లింగసముద్రం: మండలంలోని విఆర్‌కోట గ్రామంలో మురుగు రోడ్లపైనే ప్రవహిస్తోంది. సైడు కాలువలు లేకపోవడంతో మురుగు పలు చోట్ల అక్కడికక్కడే నిలుస్తోంది. మరికొన్ని చోట్ల రోడ్లపైనే ప్రవహిస్తుండడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ప్రధాన రహదారులతో పాటు రామాలయం నుంచి తూనుగుంటకు వెళ్లే రోడ్డులో కూడా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చినా వారు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

పామూరు రోడ్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

కందుకూరు: కందుకూరు మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం పామూరు రోడ్డు జంక్షన్ నుండి మాచవరం రోడ్డుకి ఇరువైపులా మున్సిపాలిటీ సరిహద్దు వరకు డ్రైనేజి కాలువల్లో పూడికతొలగించటం, రోడ్డు మార్జిన్లలో పిచ్చిచెట్లు తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ ।నివాసన్ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహి ంచారు. 14వ వార్డులో కూడా మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందిచే గ్యాంగ్‌వర్క్ నిర్వహించామని 4,5,6 వార్డులలో ఫాగింగ్ నిర్వహించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు శానిటరీ ఇన్స్‌పెక్టర్ కొండయ్య, మేస్త్రీలు పర్యవేక్షించారు.

డీఎస్పీని సత్కరించిన ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

కందుకూరు : ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పోలీస్ అవార్డు పొందిన కందుకూరు డిఎస్‌పి కె. ప్రకాశరావుని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. శనివారం అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పసుపులేటి పాపారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి నల్లమోతు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు మన్నం మాధవరావు తదితరులు డిఎస్‌పిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు దుశ్శాలువా, పూలబొకేతో ఆయనను సత్కరించారు.

కార్డుదారుని నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

వలేటివారిపాలెం: కార్డుదారుని నుండి ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు చేపడతానని తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆహార సలహాకమిటీ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ డీలర్లు సమయపాలన పాటించాలని సూచించారు. రేషన్‌కార్డు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. పాత పద్దతిలోనే రేషన్‌షాపులలో చక్కెర, కిరోసిన్ కూడా పంపిణీ చేయాలని కమిటీ సభ్యులు కోరారు. రేషన్‌షాపులపై అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆహార సలహా కమిటీ సభ్యులు వలేటి నరసింహం, మాదాల వెంకట రమణయ్య, కళ్ళగుంట కొండయ్య, గుత్తా జ్యోతి, పంది లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయండి

లింగసముద్రం: ఇటీవల ఉపాధ్యాయ బదిలీలలో పాఠశాలలను ఎంచుకొని రిలీవర్ లేక రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయుఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు ప్రసాద్‌లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. గతంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు వారు పనిచేసిన పాఠశాలల్లోనే మూడు సంవత్సరాలపైనే రిలీవ్‌కాకుండా ఉన్నారని, ఈ విషయంలో స్పౌజ్ ఉపయోగించిన ప్రయోజనం లేకుండా పోయిం దన్నారు. ఈనెల 29న ఒంగోలులోని ప్రకాశం భవనం వద్ద జరిగే సిపిఎస్ రద్దు ధర్నా కార్యక్రమానికి ఎస్టీయు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే సెప్టెంబర్ 1న విజయవాడలో సిపిఎస్ రద్దు కొరకు జరిగే మిలినియన్ మార్చ్‌లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

గౌరవ వేతనాన్ని అందజేసిన సర్పంచ్

లింగసముద్రం: మండలంలోని పెదపవని గ్రామంలో మసీదులో పనిచేస్తున్న మతగురువులకు, సిబ్బందికి ప్రభుత్వం విడుదల చేసిన గౌరవవేతనాలను గ్రామ సర్పంచ్ సయ్యద్ నాయబ్‌రసూల్ అందించారు. మసీదులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రభుత్వం నాలుగు నెలలకు విడుదల చేసిన సుమారు 32 వేల రూపాయలను ఆయన వారికి అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల సంక్షేమానికి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ముస్లింల ఉన్నతికి చేస్తున్న కృషిని కొనియాడారు.


బహుమతులు అందజేస్తున్న ఫణికుమార్

విలాసాలకు అలవాటుపడితే భవిష్యత్తు అధోగతే

● **సీనియర్ సివిల్ జడ్జి మహేంద్ర ఫణికుమార్**

కందుకూరు : విద్యార్థులు ప్రాపంచిక ఆకర్షణలకు లోనై విలాసాలకు అలవాటుపడితే భవిష్యత్తు అధోగతి అవుతుందని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి మహేంద్ర ఫణికుమార్ పేర్కొన్నారు. విద్యార్థి దశలో చదువు, ఆటలు, భవిష్యత్తు లక్ష్యాలపైనే దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మహిళా సాధికారతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు శనివారం సాయంత్రం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మహేంద్ర ఫణికుమార్ బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విలాసాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, సెల్‌ఫోన్‌లు ఫేస్‌బుక్‌ల మోజులో పడి విద్యను నిర్లక్ష్యం చేయటం ద్వారా తమ ఉజ్వల భవిష్యత్తుని తామే కాలరాసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితి రాకుండా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.అనూరాధ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.హరికోటేశ్వరరావు, ఎన్‌సిసి ఆఫీసర్ కేశినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

వలేటివారిపాలెం: పశుపోషకులు గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక సహాయ సంచాలకులు బ్రహ్మయ్య తెలిపారు. వలేటివారిపాలెం పశువైద్యశాలలో శనివారం పశువైద్యశిబిరం జరిగింది. ఆ శిబిరంలో ఏడిఏ బ్రహ్మయ్య మాట్లాడుతూ శనివారం నుండి సెప్టెంబర్ 25వ తేదీ వరకు వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లోని అన్నీ గ్రామాలలో పశువులకు టీకాలు వేయనున్నట్లు చెప్పారు. పోకూరు పశువైద్యాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

12

కొండపి

ప్రకాశం • ఆదివారం 27 ఆగస్టు 2017

కొండపి । టంగుటూరు । జరుగుమల్లి । సింగరాయకొండ । పొన్నలూరు । మర్రిపూడి


కొండపిలో వినాయకుడికి చిన్నారుల పూజలు

గణనాథుడికి ఘనంగా పూజలు


సింగరాయకొండలో మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు


పొన్నలూరులో కొలువుదీరిన వినాయకుడు


జరుగుమల్లిలో గణపతికి పూజలు

కొండపి: గణనాథుడికి వాడవాడలా చవితి సందర్భంగా భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వర్షంకారణంగా శుక్రవారంనాడు మధ్యాహ్నం వరకు ఆటంకం ఏర్పడ్డా, మధ్యాహ్నానికి వర్షం తెరిపి ఇవ్వడంతో మండపాల నిర్వాహకులు సంతోషపడ్డారు. వాడవాడలా మండపాల్లో వినాయకుడి విగ్రహాలు నిలిపి ఘనంగా పూజలు నిర్వహించారు. మండపాలను టెంకాయ ఆకులు, షామియనాలతో ఏర్పాటు చేసి పూలు, పత్రి ఉంచి పూజలు కొనసాగిస్తున్నారు. మండపాల వద్ద అన్నదానాలు, నిత్య పూజలు అర్చకులు నిర్వహిస్తున్నారు.

కట్టావారిపాలెంలో టీడీపీ ఆధ్వర్యంలో దాదాపు 13 అడుగుల ఎత్తు, ఆరు అడుగుల వరకు వెడల్పు గల లంబోదరుడు ఆకర్షణీయంగా నిలిచి పూజలు అందుకుంటున్నాడు. కొండపిలో కమ్మపాలెం, జెండాచెట్టు సెంటర్, పాత కుమ్మరిపాలెం, కొత్త కమ్మరిపాలెం లలో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు కొనసాగిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీల వారీగా, కులాలు, వీధులు వారీగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి గణనాథులకు పూజలు నిర్వహిస్తున్నారు.

సింగరాయకొండ రూరల్: వినాయక చవితిని మండలంలోని గ్రామాల వారీగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఓ బొజ్జగణపయ్య నీబంటు నేనయ్య అంటూ ఆదిదేవునికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా పల్లెపల్లెల ఆధ్వర్యంలో వివిధ రూపాలలో కొలువుదీరిన విగ్రహాలు ఆకట్టుకున్నాయి. చిన్న చిన్న మట్టి వినాయక విగ్రహాలతో పాటు 5 అడుగుల నుంచి 13 అడుగుల వినాయకుని ప్రతిమలను ఏర్పాటు చేశారు. స్థానిక రైల్వే రోడ్డు సెంటర్ ఆర్యవైశ్య యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాథునితో పాటు పొట్టి ।రాముల పార్కులో శివుడు మరియు శివలింగాల ప్రదర్శనలు ఎంతగానో అకట్టుకున్నాయి.అలాగే జీవీఆర్‌రోడ్డు సెంటర్‌లలో విద్యుత్ అలంకరణ, పాటకచేరీలతో పాటు డ్యాన్స్‌డ్యాన్స్ బేబీలు కూడా నిర్వహించారు. చలువ పందిర్లు వేసి రకరకాల రంగు కాగితాలు, పూలు, పూలదండలతో మందిరాన్ని అలంకరించారు. వినాయక మండపాల్లో భజనలు నిర్వహించి ప్రసాదాలు పంచారు. మండలం మొత్తం పరిధిలో సుమారు 40 విగ్రహాలకు పైగా పెట్టారు. స్థానిక మూలగుంటపాడులో వినాయకచవితి సందర్భంగా శనివారం శ్రీకృష్ణ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలకు బహుమతులను అందజేశారు.

పొన్నలూరు: మండలంలోని ప్రతి గ్రామంలో వినాయకచవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. గ్రామాలలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించి ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథులు కొలువుదీరారు. సేవించే భక్తులు ప్రత్యేక పూజలు చేసి గణనాథునికి సంప్రదాయ బద్ధమైన వంటకాలు, కుడుములు, ఉండ్రాళ్లు, పాయసం, చక్కెరపొంగళి మొదలైన ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల్లో పూజలు నిర్వహించి, వినాయక వ్రత కథను విన్పించారు. అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మండలంలో సుమారు 75 విగ్రహాల వరకు భక్తులు ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. పలువురు భక్తులు ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు పొందారు.

జరుగుమల్లి: మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నపిల్లలు సైతం పలు చోట్ల మండపాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది పార్టీలకు అతీతంగా గ్రామాల్లో వినాయక ఉత్సవాలను చిన్నా, పెద్దా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల కమిటీలుగా విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. వినాయకచవితి వర్షాలు కురవడంతో కొన్ని గ్రామాల్లో పూజలకు ఆటంకం కలిగింది. మధ్యాహ్నానికి వర్షం ఆగిపోవటం మధ్యాహ్నం నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకొని పూజలు నిర్వహించుకున్నారు.


ఏపుగా పెరిగిన నువ్వుపంట

ఆశాజనకంగా నువ్వు పంట

కొండపి: గత పక్షం రోజులుగా అడపాదడపా పడుతున్న వర్షాలు నువ్వు పంటకు మేలు చేశాయి. మండలంలో దాదాపు మూడు వేల ఎకరాలకు పైగా నువ్వు పంట వేశారు. తక్కువ ఖర్చుతో నువ్వుపంట ఈసీజన్‌లో పండుతుంది. జూన్ చివరి వారం, జూలై మొదటి వారంలో వేసిన నువ్వుకు వర్షం పడటం ఎంతో మేలు చేకూర్చింది. ఇక వర్షాలు పడకుండా బెట్ట పెడితే పూత, పిందె ఏర్పడుతుందని, ఇప్పటికి పడ్డ వర్షం నువ్వుకు మేలు చేకూర్చినట్టేనని నువ్వు రైతులు తెలిపారు.

కమలకుమారి సేవలు ఆదర్శప్రాయం

టంగుటూరు: వరుసగా 12 ఏళ్ల అంబేడ్కర్ గ్రామ సంఘానికి అధ్యక్షురాలిగా ఉన్న దమ్మాల కమలకుమారి సంఘాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటునందించారని, ఆమె సేవలు ఆదర్శప్రాయమని వెలుగు ఏపీఎం తూమాటి రాజారావు ఆమె కొనియాడారు.

టంగుటూరు అంబేడ్కర్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో శనివారం డ్వాక్రా సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా సంఘాల సభ్యులు, వెలుగు సిబ్బంది కమలమ్మను ఘనంగా సన్మానించారు. సంఘాల ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు ఆమె ఎంతగానో సేవలందించారని, ఆమె న్యాయకత్వంలో సంఘం ఎంతో ముందుకు సాగిందన్నారు. టంగుటూరులోని గ్రామ సంఘాలన్నింటిలో కమలమ్మ సారథ్యంలోని అంబేద్కర్ గ్రామ సంఘం ముందు నిలిచి ఎన్నో ఉత్తమ అవార్డులు దక్కించుకుందన్నారు. కార్యక్రమంలో వెలుగు సీసీ వెంకట్రావు,నూతన అద్యక్షురాలు కసుకుర్తి భారతి,కసుకుర్తి సునీత, కారుమంచి పద్మ, అరుణ, వసంత, జ్యోతి పాల్గొన్నారు.


సన్మాన గ్రహీత కమలకుమారి

సరుకులు సక్రమంగా అందించాలి : ఎంపీపీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

జరుగుమల్లి: చౌక దుకాణాల ద్వారా వినియోగదారులుకు సరుకులు సక్రమంగా అందేలా చూడాలని ఎంపీపీ పోటు పద్మావతి సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోటు పద్మావతి అధ్యక్షతన అహార సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆహార సలహా సంఘం ద్వారా ప్రజలకు మేలు జరగాలని సూచించారు. సరుకుల పంపిణీలో సమయపాలన పాటించాలన్నారు. వేలిముద్రల ద్వారా బియ్యం పంపిణీలు చేస్తున్నప్పటికీ మండలంలో 6ఎ కేసులు నమోదు కావడం శోచనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కేసులు పునరావృతం కా కుండా చూడాలన్నారు. కార్యక్ర మంలో రేషన్ దుకాణాలు తప్పకుండా తని ఖీ చేయాలని అధికారులకు సూచించారు. పంచదార, కిరోసిన్ తిరిగి పంపిణీ చేస్తే మంచిదని ఎంపీపీ అభిప్రాయపడ్డారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ కిషోర్ మాట్లాడుతూ రేషన్ కార్డులులేని వారిని గుర్తించాలని, రేషన్ షాపుల ద్వారా అక్రమంగా బియ్యం జరుగుతుంటే ఈ కమిటీ గుర్తించటమేకాకుండా వాటిని పట్టి పోలీసులకు లేదా రెవిన్యూ అధికారులకు సమాచారం అందించవచ్చున్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పోటు పద్మావతి, కొనూరి యానాదిరావు, నరాల సో మయ్య, దగ్గుమాటి సుబ్బారెడ్డి, డీలర్ల సంఘ కార్యదర్శి రావి పాపారావు, డీలర్లు పాల్గొన్నారు.

థెరీసాకు నివాళి

జరుగుమల్లి: ప్రాథమిక జనరల్ పాఠశాలలో మదర్ థెరీసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈవో బి.నాగేంద్రవదన్ మాట్లాడు తూ మదర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ముందుగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమం లో హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు వసంతరావు, రాఘవ, మాధవి, శ్రీదేవీ, సీఆర్పీలు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

జమ్ములపాలెం(టంగుటూరు): పిల్లలంతా విద్యార్థి దశ నుంచే సేవాదృక్పథాన్ని అలవరచుకోవాలని మండలంలోని జమ్ము లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి అన్నపూర్ణ విద్యార్థులకు సూచించారు.


మాట్లాడుతున్న ఇన్‌చార్జి అన్నపూర్ణ

మదర్‌థెరీసా జయంతి వేడుకలు జ మ్ముల పాలెం హైస్కూ ల్లో శనివారం నిర్వహించారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి అన్నపూర్ణ మాట్లాడుతూ మదర్ థెరీసా జీవితం అందరికీ ఆదర్శం కావాలన్నారు. దయ, ప్రేమ, కరుణ, ఆదరణ కలిగిన ఆ మహనీయురాలు ఎందరికో ఉన్నత సేవలు అందించారని గుర్తు చేశారు. ఆమె ప్రేమకు ప్రతిరూపం అని అన్నారు. మానవ జీవితానికి ఆమె అర్థం, పరమార్థమని, ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి తోటి వారి సుఖం, సంతోషం కోసం పాటుపడాలన్నారు. సాటి మనిషి సౌభాగ్యం కోసం కృషి చేసిన ఆమె మానవజాతి ఉన్నంత వరకు చిరంజీవిగా అందరి మనస్సులో నిలచిపోతారని, ఆమె జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నపూర్ణ మదర్ సేవలను కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీటర్‌సన్, ప్రకాష్, విద్యార్థులు, తదితరులు పాల్గొని ఉపన్యసించారు.

తహసీల్దార్‌కు తప్పిన ప్రమాదం

మర్రిపూడి : టంగుటూరి-పొదిలి రహదారిలో గుండ్లసముద్రం చెరువు అలుగు వాగు వద్ద శనివారం కారు, ఆటో ఢీ కొన్న సంఘటన జరిగింది. పొదిలి నుంచి మర్రిపూడి వైపు వెళ్తున్న తహసీల్దార్ సుబ్బారావు కారు జువ్వికుంట నుంచి పొదిలి వైపు ప్రయాణికులతో వస్తున్న ఆటో పరస్పరం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో తహసీల్దార్ కారు ముందుభాగం నుజ్జునుజ్జు అయింది. టైర్ పగిలిపోయి అదుపు తప్పింది. ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ప్రమాదం నుంచి తహసీల్దార్ సుబ్బారావు తృటిలో తప్పించుకున్నారు. రోడ్డు మార్జిన్ దెబ్బతినడం వల్ల ప్రమాదం జరిగనట్లు తెలుస్తుంది.

పాలేటి కాజ్‌వే దుస్థితి పట్టదా?


గత ఏడాది వరద సమయంలో దెబ్బతిన్న కాజ్‌వేపై ప్రయాణికులు

- బ్రిడ్జి నిర్మాణంపై నిర్లక్ష్యం
- ఇంకెన్నాళ్లీ వరద కష్టాలు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు

టంగుటూరు: పాలేటికి వరద ఆపై కాజ్‌వేకు ముంచెత్తుతున్న వరద నీరు, పలు చోట్ల గండ్లుపడి టంగుటూరు-పాలక మధ్య నిలిచిపోతున్న రాకపోకలు, చిన్నిచిన్ని మరమ్మతులతో రాకపోకల పునరుద్ధరణ ఇదీ గత ఆరేళ్లుగా వానాకాలంలో కాజ్‌వేతో ఏర్పడుతున్న కష్టాలు. పాలేటి కాజ్‌వే దుస్థితి ఎవ్వరికీ పట్టదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

టంగుటూరు నుంచి పాకల మార్గంలో పాలేరు ఉంది. ఇది టంగుటూరుకు కేవలం కిలో మీటర్ దూరంలోనే కేంద్రీకృతం అయింది. టంగుటూరు దాటి కిలో మీటర్ వెళ్లగానే పాలేరు. అదిదాటగానే తూర్పునకు వెళ్తే పసుకుదురు. నేరుగా దక్షిణంగా వెళ్తే వయా రావివారిపాలెం మీదుగా పాకల చేరుకోవచ్చు. ఇదే మార్గంలో రావివారిపాలెం తర్వాత జాతీయ రహదారిలో ఉండే బిట్రగుంటకు ఒక రోడ్డు ఉంది. లింకు రోడ్లు వ్యవస్థ తీవ్ర ఆధ్వానంగా మారి పక్కనే కనిపించే గ్రామానికి సైతం 10 కిలోమీటర్లు దాటిపోవాల్సిన ప్రస్తుత పరిస్థితుల్లో ఇదో అద్భుతమైన లింకు రోడ్డు అని చెప్పక తప్పదు.గత సుమారు దశాబ్ద కాలం క్రితం జాతీయ రహదారిలో పాలేటి బ్రిడ్జి కొద్ది భాగం దెబ్బతిన్నప్పుడు ఇదే రోడ్డు మార్గాన్ని కొంత కాలం బైపాస్‌గా వినియోగించారు. టంగుటూరు నుండి పాకల అలాగే బిట్రగుంటను కలిపే ఈరోడ్డు మార్గానికి ప్రధాన జీవం టంగుటూరు- రావివారిపాలెం మధ్యంలో పాలేటిపై ఉన్న కాజ్‌వే. ఈకాజ్‌వే మీదుగా వెళ్తేనే ఈమార్గంలో గమ్యం స్థానాలకు చేరుకోగలుగుతాము

కాజ్‌వే నిర్మాణంతో తొలగిన నీటి అడ్డంకులు

గతంలో నిత్యం పాలేటిలో ఇదే కాజ్‌వే నిరాణ ప్రాంతంలో నీరు ఉధృతంగా ప్రవహించేంది. టంగుటూరు నుంచి పాలేరు సుమారు 5కి.మీ ప్రయాణించి సముద్రంలో కలుస్తుంది. అందుకే టంగుటూరు ప్రాంతంలో పాలేరు విశాలంగా, బాగా లోతుగా దర్శనం ఇస్తుంది. ఇక్కడ ఏటిలో దిగి నడిచే పరిస్థితి ఇప్పుడు లేదు. అప్పట్లో రావివారిపాలెం, పాకల, పసుకుదురు వెళ్లే వారంతా ఏటిలో దిగి అటుఇటు నడిచి వెళ్లేవారు. వరదల సమయంలో ఏటిలో దిగేందుకు అవకాశం ఉండేది కాదు. అలాంటి సమయాల్లో పాలేటి బ్రిడ్జి మీదుగా జాతీయ రహదారి చుట్టూ తిరిగి ఈ గ్రామాలకు చేరుకునే వారు. ఇలాంటి పరిస్థితిలో అటువైపు పొలాలున్న రైతులకు సైతం అటుఇటు వెళ్లే వీలు ఉండేది కాదు. దీంతో కసుకుర్తి ఆదెన్న సంతనూతలపాడు ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో ఆయన కృషి ఫలితంగా టంగుటూరు-రావివారిపాలెం మధ్యన పాలేటిపై కాజ్‌వే నిర్మాణం జరిగింది. దీనిని 1988, జులైలో అప్పటి జిల్లా పరిషత్ ఛైర్మన్ గుత్తా వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. అప్పటి నుంచి వరదల సమయంలో మినహా ఇతర సమయాల్లో ఎలాంటి అడ్డంకి లేకుండా పెద్ద వాహనాలు ఈకాజ్‌వేపై ప్రయాణిస్తున్నాయి. ఆయా గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కాజ్‌వేతో తొలగిపోయా యి.

శిథిలావస్థలో కాజ్‌వే

కాజ్‌వే శిథిలావస్థకు చేరింది. గత 4ఏళ్ల క్రితం పంచాయతీ సర్పంచ్‌గా పుట్టా వెంకట్రావు ఉండగానే కాజ్‌వేపై ఇబ్బందులు ప్రారంభం అయ్యాయి. వరద సమయంలో కాజ్‌వే ఉత్తరం వైపున కొద్దిబాగం కొట్టుకపోయింది. వరద తీయగానే కొట్టుకపోయిన మార్గంలో నీరు ఉధృతంగా ప్రవహించసాగింది. దీంతో కొట్టుకుపోయిన దగ్గర ఇసుకవేసి తాత్కాలికంగా అప్పట్లో సర్పంచ్ ఆధ్వర్యంలో నెట్టుకొచ్చారు. గత ఏడాది వరదకు కాజ్‌వే దక్షణం వైపు చాలా వరకు దెబ్బదిన్నది. అదే వరదకు కాజ్‌వే మధ్యంలో కూడా పూర్తిగా దెబ్బతిన్నది. నడిచి వెళ్లే వారు దెబ్బతిన్న చోట మెల్లగా తప్పించుకొని వెళ్లగా కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లే అవకాశం లేకుండా పోయింది. కాజ్‌వే పలు చోట్ల పూర్తిగా దెబ్బతినడంతో టంగుటూరు నుంచి పాకల, బిట్రగుంటకు రాకపోకలు నిలచిపోయాయి. రావివారిపాలెం సమీపాన గత రెండు దశాబ్దాలుగా రొయ్యల సాగు విస్తృతంగా కొనసాగుతుంది. వందలాది హెక్టార్లలో రొయ్యలు పండిస్తున్నారు. పాలేటి కాజ్‌వేపై రాకపోకలు నిలచిన ప్రతి సారీ రొయ్యల రైతులు గుండె చిక్కపట్టుకొని ఉంటున్నారు. గత ఏడాది దెబ్బతిన్న కాజ్‌వేను రావివారిపాలెం రైతులు, రొయ్యల రైతులు ఇసుక పోసి నెట్టుకొచ్చారు. గతంలో లాగా ప్రతి ఏటా పాలేటికి వరదలు రానందున కాలం గడచిపోతుంది. చిన్న వరద వచ్చినా కొద్దోగొప్పో కాజ్‌వే కొట్టుకుపోతూనే ఉంది.

కాజ్‌వే దుస్థితిని పట్టించుకునేది ఎవరు?

మళ్లీ వర్షాకాలం వచ్చేసింది. వర్షాలు జోరందుకుంటున్నాయి. వరద అంటూ వస్తే మళ్లీ అదే పరిస్థితి తలెత్తగలదు. గతంలో ఇసుక పోసి తాత్కాలిక మరమ్మతులు చేసిన చోట మళ్లీ సమస్య వస్తుంది. కాజ్‌వేపై మరికొన్ని చోట్ల కొత్త సమస్యలూ రాగలవు. ఏడాది కాలంగా కాజ్‌వై వైపు కన్నెత్తి చూసిన అధికారి లేరు. ఇప్పుడు సమస్య వచ్చినా మళ్లీ తాత్కాలిక మరమ్మతులతో కాలం వెళ్లదీయాల్సిందే. ఈవిధంగా ఎంత కాలం గడుపుతారు. దీనికి శాశ్వత పరిష్కారం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దెబ్బతిన్న ప్రతిసారీ అధికారులు త్వరలోనే కాజ్‌వే నిర్మాణం ఉందని చెప్పడం, జనం వినడం మామూలే. అధికారుల ప్రకటనలు ఆచరణ రూపం దాల్చింది లేదని జనం విమర్శిస్తున్నారు.

ఢిల్లీలో ఫైల్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కాజ్‌వే స్థానంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.11.50 కోట్లతో అంచనాలు రూపొందించాం. సంబంధిత ఫైల్ ప్రస్తుతం ఢిల్లీలోని అధికారుల వద్ద పెండింగ్‌లో ఉంది. జిల్లాలో నిర్మించతలపెట్టిన హైలెవవ్ బ్రిడ్జిలకు చెందిన ఫైల్స్ అనేకం ఇలాగే టెక్నికల్ అప్రూల్‌కు ఎదురు చూస్తున్నాయి.

- పాలపర్తి జడ్సన్‌బాబు, ఏఈ, పంచాయతీరాజ్

ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలి

మర్రిపూడి : ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మండలస్థాయి ఆహార సలహా సంఘం సమావేశంలో పలువురు సూచించారు. డీలర్లు ప్రతినెల క్రమం తప్పకుండా నిత్యవసర సరుకులను లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేయాలన్నారు. సమయపాలన విధిగా పాటించాలని కోరారు. యాక్టివేషన్‌లో లేని కార్డులను పునరుద్ధరించేందుకు డీలర్లు చొరవ చూపాలని పలువురు కోరారు. శివారు గ్రామాల్లో రేషన్‌షాపులను కొత్తగా ఏర్పాటు చేయవలసి అవసరం ఉందని సహకార సంఘం అధ్యక్షులు ఎర్రమోతు శ్రీనివాసులు కోరారు. అన్ని గ్రామాల్లో త్వరలో చౌకధరల దుకాణాలను మినీ సూపర్‌బజార్లుగా మార్చనున్నట్లు తహసీల్దార్ సుబ్బారావు చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు కె. నరసింహారావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శివరాజ్ లక్ష్మీనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంతు హనుమారెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్

వల్లూరమ్మ సన్నిధిలో చిత్ర షూటింగ్

వల్లూరు(టంగుటూరు) : యూ అండ్ మీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్ర ప్రారంభోత్సవం శనివారం మండలంలోని వల్లూరులో గల వల్లూరమ్మ దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వల్లూరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు.తొలి ముహూర్తపు షాట్‌కు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కెమేరా స్విచ్చాన్ చేయగా సంతనూతలపాడు తహసీల్దార్ ప్రభాకరరావు క్లాప్ కొట్టారు. జనార్దన్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నిర్మాత రమణారెడ్డి మాట్లాడుతూ ఒంగోలు పరిసర ప్రాంతాల్లోనే చిత్ర నిర్మాణం శరవేగంగా కొనసాగిస్తాం అన్నారు. నటీనటుల సహకారంతో త్వరగానే చిత్ర నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జనార్దన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు రమణారెడ్డితోపాటు మరో నిర్మాత తనికొండ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ రమణారెడ్డి, హీరో, హీరోయిన్స్ శివ హరీష్, సుమయా, కవిత పాల్గొన్నారు.

ఈసినిమాకు కెమేరా ముజీర్, మ్యూజిక్ డైరెక్టర్ సైదాల బాపు, కో డైరెక్టర్ మేడిపల్లి రఘు తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.


కెమేరా స్విచ్చాన్ చేస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

చిల్లచెట్లను తొలగించాలి

సింగరాయకొండ రూరల్: సింగరాయకొండ నుంచి పాకలకు వెళ్లే రోడ్డులో రాకపోకలకు చిల్లచెట్లు పెరిగి వాహనదారులకు, కూలీలకు ఇబ్బందిగా మారాయి. పాకల గ్రామాలకు వెళ్లే రహదారిపై కూలీలు, విద్యార్థులు, పాదచారులు, వాహన చోదకులు ప్రయాణాలు సాగిస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా దట్టంగా చిల్లచెట్లు పెరగడం వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలినడకన వెళ్లే వారికి ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. వాహనాలు ఎదురౌతున్న ప్పుడు ఆటోవాలాలు, ద్విచక్రవాహన చోదకుల పరిస్థితి ఘోరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ల స్థలం లేక పోవడంతో రోడ్డుకు ముందువైపు వచ్చి ద్విచక్ర వాహనదారులు గాయాల పాలవుతున్నారు. ఇదే రోడ్డులో ఆదివారం మరియు సెలవు దినాల్లో పాకల బీచ్‌కు పర్యాటకులు ఎక్కువగా వస్తుంటారు. వారిలో ఎక్కువగా యువకులే సెలవు దినాల్లో బీచ్‌కు వస్తుంటారు. ఈ రోడ్డులో ప్రమాదఘటికలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యాయి. ఈ రహదారిపై ఈ సంవత్సరంలో పర్యాటకులు మద్యం సేవించి ప్రమాదానికి గురై ముగ్గురు చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. గ్రామ ప్రజలు రాత్రి సమయాల్లో తిరిగి గ్రామానికి వచ్చేటప్పుడు విషజీవాల బారీన పడతామేమోనని భయపడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా మొలిచిన చిల్లచెట్లను తొలగించి వాహనదారులకు మరియు ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఆహార సలహా సంఘ కమిటీ సమావేశం

వెలిగండ్ల : మండల ఆహార సలహా సంఘ కమిటీ సమావేశం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పౌరసరఫరాశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు తెల్లకార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని కోరారు. తహసీల్దార్ చంద్రావతి మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నామని, పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో కమిటీ మెంబర్లు ముత్తిరెడ్డి, చిలకల వెంకటేశ్వరరెడ్డి, రాయళ్ళ మాలకొండయ్య, వీఆర్వోలు, ఎన్జీవో సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

కనిగిరి టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ నాయకుడు యాసిన్ అన్నారు. పట్టణంలోని పాతూరులో జరిగిన సీపీఐ నాయకులు,కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ శక్తులను కాపాడేందుకు ప్రధాని మోదీ నోట్ల మార్పిడి చట్టాన్ని తీసుకొని వచ్చారని విమర్శించారు. మధ్యతరగతి ప్రజలను ఇబ్బంది పెట్టేందుకే జీఎస్‌టీకి తెర లేపారని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక హోదా సాధనలో విఫలమయ్యారని, మోదీ వద్ద ప్రత్యేక హోదా అంశం చర్చించేంత ధైర్యం చేయలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో నాయబ్‌రసూల్, జిలాని, అమరుల్లా, అన్వర్, నాగూర్, సలేహ, షరీఫ్, ఖాదర్‌మస్తాన్ పాల్గొన్నారు.

దర్శి నీటి పథకంపై నీలినీడలు

- ముస్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల మధ్య సమన్వయలోపం
- ఆర్‌డబ్ల్యూఎస్‌కు రూ.70 లక్షల బకాయిలు
- తాగునీటికి ప్రజలకు తప్పని ఇబ్బందులు

కనిగిరి : ఒకవైపు నీటి కోసం అల్లాడుతుండగా ఉన్న నీటి పథకాన్ని వినియోగించుకోవడంలో రెండు శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారింది. నిండు వర్షాకాలంలోనూ నీటి సమస్య కనిగిరి ప్రాంత ప్రజలను పట్టి పీడిస్తుంది. నీటి పథకాల చెంతనే ఉన్నా ఆర్‌డబ్ల్యూఎస్, నగర పంచాయతీ అధికారులు పట్టించుకోక గాలికివదిలేశారు. దీంతో వర్షాల సీజన్‌లోనూ ప్రజలు ట్యాంకర్ల నీటికి పడిగాపులు పడాల్సిన పరిస్థితులు దాపురించాయి.

కనిగిరి పట్టణంతో పాటు 16 గ్రామాలకు సంబంధించి దర్శి నుంచి సాగరునీరు అందించే నీటి పథకం ఆ ప్రాంతంలో ఉంది. ఈ నీటి పథకానికి సంబంధించి దర్శిలో సాగర్ నీటి చెరువు, వాటర్ ట్యాంకులు సంపులు ఉన్నాయి. రామతీర్థం జలాశయం నీటి పథకానికి పూర్వం దర్శి నీటి పథకం నుంచే కనిగిరి పట్టణంతో పాటు చుట్టు పక్కల 16 గ్రామాలకు సాగరు నీరు అందుతుండేది. రామతీర్థం నీటి పథకం మొదటి, రెండవ ఫేస్‌ల అనంతరం నీరు కనిగిరి ముస్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గ్రామాలకు సాగర్ నీటి సరఫరా జరుగుతోంది.

అప్పటి నుంచి దర్శి నీటి పథకాన్ని అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారు. రామతీర్థం నీటిని పూర్తిస్థాయిలో వినియోగిస్తూ దర్శి నీటి పథకాన్ని పట్టించుకోక నిర్లక్ష్యంగా వదిలేశారు. నిర్వహణపై ముస్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు.

నీటి పథకాన్ని అప్పగించడంలో ఆర్‌డబ్ల్యూఎస్ నిర్లక్ష్యం..

దర్శి నీటి పథకం నగర పంచాయతీకి అప్పగించడంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. నీటి సరఫరాకు సంబంధించి కాంట్రాక్ట్ పనులు నిర్వహణ ఆర్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షణలోనే ఉండటంతో నగర పంచాయతీకి అప్పగించడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారనే విమర్శలు ఉన్నాయి. నగరపంచాయతీ అధికారులు సైతం పట్టణానికి తాగు నీటి సరఫరా జరుగుతున్నందున తమకెందుకులే అన్నచందంగా ఉన్నారు. నగరపంచాయతీకి నీటి సరఫరాకు సంబంధించి రూ .70 లక్షలు దాకా బకాయిలు పేరుకపోయాయి. కేవలం నగరపంచాయతీకి, ఆర్‌బ్ల్యూఎస్ అధికారులు మధ్య సమన్వయ లోపంతోనే ఈ పథకం మరుగునపడుందని ప్రజలు విమర్శిస్తున్నారు. కనిగిరి పట్టణంలో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడటంతో పాటు పామూరు, పీసీపల్లి, వెలిగండ్ల మండలాలకు 165 గ్రామాలకు నీరు చాలక సరఫరా చేయలేక పోతున్నారు. నిర్వహణ నిధులు గ్రామ పంచాయతీల నుంచి ఆర్‌డబ్ల్యూఎస్‌కు కేటాయిస్తున్నందున సాగరు నీరు గ్రామాలకు ఇవ్వడం లేదని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు. పూర్తి స్థాయిలో గ్రామాలకు ఇవ్వడానికి రామతీర్థం నుంచి వచ్చే సాగర్ నీరు సరిపోవడం లేదు. పట్టణంలోనే రామతీర్థం నీరు అందిస్తూ గ్రామాలకు కూడా ఇస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.


అరకొరగా ఉన్న కనిగిరి చెరువు



కనిగిరి నీటి పథకం

కౌన్సిల్‌లో తీర్మానం చేశాం..

దర్శి సాగర్ నీటి పథకాన్ని నగరపంచాయతీకి అప్పగించాలని కౌన్సిల్లో తీర్మానించాం. త్వరలో నగర పంచాయతీ స్వాధీనం చేసుకొని పట్టణంలో సాగర్ నీటికి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తాం. కనిగిరి చెరువును సాగరు నీరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా మార్చేందుకు రూ.100 కోట్లు మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే కదిరి కృషి చేస్తున్నారు.

- షేక్ చినమస్తాన్, చైర్మన్, నగరపంచాయతీ, కనిగిరి.

త్వరలో పథకాన్ని స్వాధీనం చేసుకుంటాం..

కనిగిరికి చెందిన దర్శి సాగరు నీటి పథకాన్ని త్వరలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నుంచి స్వాధీనం చేసుకుంటాం. ఇప్పటికే నగర పంచాయతీ కౌన్సిల్‌లో తీర్మానం చేశాం.

- కేవీ పద్మావతి, కమిషనర్, నగరపంచాయతీ, కనిగిరి.

రూ. 70 లక్షల బకాయి..

నీటి పథకానికి సంబంధించి నగరపంచాయతీ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు రూ.70 లక్షల బకాయిలు చెల్లించాలి. పథకాన్ని నగర పంచాయతీకి అప్పగించడానికి సిద్ధంగా ఉన్నాం. తీసుకోవడానికి వారే ముందుకు రావడం లేదు. బకాయిలు చెల్లించి పథకాన్ని స్వాధీనం చేసుకోవచ్చు.

- డీఈ ఆర్‌డబ్ల్యూఎస్, కనిగిరి.

రేపు ఆహార సలహా సంఘ కమిటీ సమావేశం

పీసీపల్లి : ఆహార సలహా సంఘ కమిటీ సమావేశం సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు తహసీల్దార్ షేక్ మౌలాసాహెబ్ తెలిపారు. సమావేశంలో ప్రభుత్వం పౌరసరఫరాశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీపై కమిటీ సభ్యులు సూచనలు, సలహాలు తీసుకుంటామన్నారు. మండలంలోని కమిటీ మెంబర్లంతా తప్పక హాజరుకావాలని కోరారు.

రామయ్యకు మాతృవియోగం

పీసీపల్లి : టీడీపీ సీనియర్ నాయకుడు, మండల మాజీ రైతు సంఘ నాయకుడు వేమూరి రామయ్య తల్లి కొండమ్మ(80) అనారోగ్యకారణంతో శనివారం మృతిచెందింది. ఎమ్మెల్యే కదిరి బాబూరావు రామయ్యకు ఫోన్ చేసి పరామర్శించారు. కొండమ్మ మృతి పట్ల తన ప్రగాడ సానుభూతి తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

డీఆర్వో విక్రమార్క్

పీసీపల్లి : కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఫారెస్ట్ డీఆర్వో ఎ.విక్రమార్క్ అన్నారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని నేరేడుపల్లిలో మొక్కల పెంపకంపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ముందుగా విద్యార్థులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ వృక్షాలను రక్షిచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చెట్లను అక్రమంగా నరికేవారి సమాచారాన్ని తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వృక్షాల సంరక్షణ, వాటి అవస్యకత, ఉపయోగాలపై తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి అవరణలో రెండేసి మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.వెంకటేశ్వర్లు, పీవీ శేషయ్య, ఫారెస్ట్‌బీట్ అధికారులు హనుమంతరావు, రమణ, అసిస్టెంట్ బీట్ అధికారి షేక్ జిలాని పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న డీఆర్వో, సిబ్బంది, విద్యార్థులు

ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ పరిశీలన


రికార్డులు పరిశీలిస్తున్న డీఈవో, డీసీ

కనిగిరి టౌన్ : పట్టణంలోని రత్నం హైస్కూల్‌లో ఉన్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ స్టడీ సెంటర్‌ను డీఈవో బి.విజయభాస్కర్, ఏపీవోఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ బండి గోవిందయ్య శనివారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యను మధ్యలో ఆపేసిన వారు, ఓపెన్ స్కూల్ ద్వారా అడ్మిషన్ పొంది తిరిగి చదువును కొనసాగించవ్చని సూచించారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్లలో మధ్యవర్తుల మాటలు నమ్మి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి నష్టపోవద్దన్నారు. నేరుగా స్టడీ సెంటర్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందాలని సూచించారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఖలీల్‌బాషా, సురేష్‌బాబు, బి.కిరణ్, ఎస్. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

నిర్దేశించిన రూట్లలోనే ఊరేగింపు నిర్వహించాలి

- సీఐ సుబ్బారావు

కనిగిరి టౌన్ : నిర్దేశించిన రూట్లలోనే ఊరేగింపు నిర్వహించి, నిమజ్జనం చేసుకోవాలని సీఐ ఎం.సుబ్బారావు ఆదేశించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శనివారం వినాయ విగ్రహ మండప కమిటీ నిర్వహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాహకులకు ఇచ్చిన తేదీల్లో నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఊరేగింపులో మద్యం సేవించి అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తులను అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు. బాణసంచాలు, డప్పు కార్యక్రమాలు, అన్య మతాల మందిరాల వద్ద నిర్వహించరాదని, ఉల్లఘించిన వారిని అరెస్ట్‌చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు. విగ్రహాల వద్ద నిమజ్జనం జరిగేంత వరకు ప్రతిరోజూ నిరహణ కమిటీ పూర్తి బాధ్యత వహించాలన్నారు. మహిళలకు ఎటువంటి అసౌకర్యం, అగౌరవం కలిగించరాదన్నారు. ఊరేగింపులో విద్యుత్ లైన్లకు అంతరాయం లేకుండా, ప్రమాదాల జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. ఊరేగింపులో పోటీతత్వానికి పోయి అల్లర్లు సృష్టిస్తే భవిష్యత్‌లో సంబంధిత విగ్రహాల ఏర్పాటు ప్రాంతానికి అనుమతులు ఇవ్వమని తెలిపారు. ఎన్.గొల్లపల్లి చెరువు సమీపంలో ఉన్న ఈదర వాగులో నిమజ్జనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై ఉప్పు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ సుబ్బారావు

దళారులను కాపాడుతున్న ప్రభుత్వాలు

పామూరు : ప్రజా సంక్షేమాన్ని వదిలేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళారులను కాపాడుతున్నాయని సీపీఎం నాయకుడు వి.మాలకొండారెడ్డి ఆరోపించారు. సీపీఎం కనిగిరి డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక శారద విద్యానికేతన్‌లో డివిజన్ కార్యదర్శి ఎస్‌డీ హానిఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ అవినీతి, ఉగ్రవాదం, బ్లాక్‌మని నిర్మూలన పేరుతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ వాటిని అడ్డుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. నల్లడబ్బు పేరుతో పెద్దనోట్లను రద్దుచేసి అంతకంటే పెద్దనోట్లు చలామణిలోకి తెచ్చి ఆర్థిక సంక్షోభానికి తెరలేపారని దుయ్యబట్టారు. తొలిరోజు జాతీయ, అంతర్జాతీయ, వర్తమాన రాజకీయాలు, నూతన ఆర్థిక విధానాలు, ప్రజలపై భారాలు అనే అంశాలపై మాలకొండారెడ్డి, ఉసా వెంకటేశ్వర్లు కార్యకర్తలకు బోధించారు. కార్యక్రమంలో షేక్ పాపిరెడ్డిపల్లి మీరావలి, కె.మాల్యాద్రి, మండ్లా వెంకటేశ్వర్లు, కె.ఓబులురెడ్డి, ఎం.మంగమ్మ, ఎస్‌డీ షమ్మీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు మాలకొండారెడ్డి

సినిమాలు •

కనిగిరి

శ్రీనివాస - జయ జానకి నాయక

అక్రమంగా బాణసంచా నిల్వలు

- అనుమతులు లేకుండా వ్యాపారం, రవాణా
- పట్టించుకోని పోలీస్ యంత్రాంగం

కనిగిరి : ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బాణాసంచా నిల్వలు చేస్తున్నారు. కనిగిరి, పామూరు పట్టణాల్లో కొందరు వ్యాపారులు దీపావళి ముందస్తుగానే బాణసంచా అక్రమ రవాణా ద్వారా తరలించి నిల్వలు చేయడం ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో రూ.10 లక్షలు విలువ గల బాణ సంచా పేలడంతో పెద్ద ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సుమారు రూ. 35 లక్షల విలువ గల భవనం శిథిలమైంది. ప్రమాద తీవ్రతకు అగ్నిమాపక సిబ్బంది సైతం మంటలను అర్పలేకపోయారు. ప్రమాదానికి గురైన భవనంలో బాణసంచా భారీగా నిల్వలు చేసినట్లు తెలిసింది. పట్టణానికి సమీపంలో ఇంత భారీగా బాణసంచా ఉన్నా అధికారులు స్పందించకపోవడం విమర్శలకు దారితీస్తుంది. పామూరుకు చెందిన ఒక వ్యాపారి ఈ బాణసంచా నిల్వలు ఉంచినట్లు తెలుస్తుంది.

కనిగిరి, పామూరులో అక్రమ నిల్వలు..

కనిగిరి, పామూరు పట్టణాల్లో పలువురు వ్యాపారులు అనుమతులు లేకుండా బాణసంచాను అక్రమ నిల్వ చేస్తున్నారు. దీపావళి పండుగ రెండు నెలలు ఉండగా ముందే తరలించి నిల్వలు ఉంచుతున్నారు. దీపావళి సమీపంలో బాణా సంచా సరుకులు ధరలు పెరగడంతో పాటు మందుగుండు సామాగ్రిని తరలించడం ఇబ్బందికరంగా మారుతుందని, అధికారుల నిఘా కూడా ఉంటుందని పండుగకి కొద్దినెలల ముందుగానే తరలించి నిల్వలు చేస్తున్నారు. గతంలోనూ కనిగిరి పట్టణంలో దీపావళి సందర్భంగా మందుగుండు సామాగ్రి ప్రమాదం సంభవించి తీవ్ర నష్టం జరిగింది. సాధారణంగా దీపావళి బాణసంచా వ్యాపారులు రెవెన్యూ, పోలీస్, ఫైర్ శాఖల నుంచి అనుమతి తీసుకోవాలి. విధిగా లైసెన్సులు పొంది, ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలి. అయితే ఒకరిద్దరు మినహా మిగిలిన వారు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు సాగిస్తున్నారు.

కనిగిరి పట్టణంలోని రామాలయంవీధి, కొట్ల బజార్, బోడ్డుచావిడివీధి ప్రాంతాల్లో వ్యాపారస్థులు తమ ఇళ్లలోనే బాణసంచా వ్యాపారాలు చేస్తున్నారు. పామూరు పట్టణంలోని పామూరు-నెల్లూరు రోడ్డులోని ప్రధాన సెంటర్‌లో జనావాసాల మధ్య పది మంది దాకా బాణా సంచా వ్యాపారాలు చేస్తూ నివాస గృహాల్లో సరుకు ఉంచుతున్నారు. నిబంధనల ప్రకారం బాణసంచా నిల్వలు జనావాసాలకు దూరంగా ఉంచాలి. ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుంది.

అక్రమ నిల్వలు చేస్తే చర్యలు..

బాణసంచా అక్రమ నిల్వలు చేపడితే వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. బాణా సంచా వ్యాపారులు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలి. జనావాసాలకు దూరంగానే విక్రయించాలి. - శ్రీనివాసులు, ఎస్సై కనిగిరి.

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ఎమ్మెల్యే కదిరి అభినందనలు


వెంకయ్యనాయుడి సన్మాన సభలో పాల్గొన్న కదిరి

కనిగిరి : భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడికి అమరావతిలో ప్రభుత్వం పౌర సన్మానం సందర్భంగా ఎమ్మెల్యే కదిరి బాబూరావు పాల్గొని అభినందనలు తెలిపారు. నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గం ప్రాజెక్టు వేగంగా అమలు జరిపేందుకు వెంకయ్యనాయుడు తీవ్రంగా కృషి చేశారని, ఆయన సహకారంతోనే ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో రైలు మార్గం నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే కదిరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. వెంకయ్యనాయుడు భారత ఉపరాష్ట్రపతి కావడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. అభినందనలు తెలిపిన వారిలో లిడ్‌క్యాప్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు, ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఉన్నారు.

ఆహార సలహా సంఘ కమిటీ సమావేశం

వెలిగండ్ల : మండల ఆహార సలహా సంఘ కమిటీ సమావేశం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పౌరసరఫరాశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు తెల్లకార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని కోరారు. తహసీల్దార్ చంద్రావతి మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నామని, పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో కమిటీ మెంబర్లు ముత్తిరెడ్డి, చిలకల వెంకటేశ్వరరెడ్డి, రాయళ్ళ మాలకొండయ్య, వీఆర్వోలు, ఎన్జీవో సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి


మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

వెలిగండ్ల : మరుగుదొడ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని గుడిపాటిపల్లి, జాళ్ళపాలెం, పీఎన్‌వరం, పందువ, రాళ్ళపల్లి గ్రామాల్లో శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరుగుదొడ్లు వేగంగా పూర్తిచేయాలని, నిర్మించుకున్నవారికి బిల్లులు మంజూరు చేస్తామన్నారు. ఆయన వెంట కోఆర్డినేటర్ సుబ్రమణ్యం ఉన్నారు.

రెండు బైకులు ఢీ

ఇద్దరికి గాయాలు

పామూరు : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్ని ఘటన మండలంలోని లక్ష్మీనర్సాపురం వద్ద శనివారం రాత్రి జరిగింది. నెల్లూరు జిల్లా కొండాపురం మండలం మిట్టపాలెంకు చెందిన ఎన్.కొండలరావు, బండ్లా బాలచంద్రయ్యలు ద్విచక్ర వాహనంపై పామూరుకు వచ్చారు. పనులు చూసుకుని తిరుగు ప్రయాణంలో స్వగ్రామమైన మిట్టపాలెంకు పామూరు నుంచి బయలుదేరారు. మార్గమధ్యలో లక్ష్మీనర్సాపురం వద్దకు రాగా గుర్తుతెలియని మరో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఢీకొంది. బాలచంద్రయ్య, కొండలరావులకు తలపై, కాళ్లకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో పామూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మార్కొండాపురం (కనిగిరి) : మండలంలోని మార్కొండాపురం యూపీ స్కూల్‌లో ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయులుగా పనిచేసి, ఇటీవల బదిలీపై వెళిన టి.శ్రీనివాసులురెడ్డి, వి.రూబేన్‌ను శనివారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమలంలో పాఠశాల హెచ్‌ఎం పచ్చా ప్రసాద్, ఉపాధ్యాయులు ఎన్.నారాయణరెడ్డి, కృష్ణయ్య, జిలానిబాషా, పట్నం శ్రీనివాసులు, మేకల శ్రీను, ఎ.శ్రీనివాసులు, బి.చిరంజీవి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న హెచ్‌ఎం తదితరులు

వైభవంగా ప్రారంభమైన వినాయకచవితి ఉత్సవాలు

- నేడు పలు మండపాల వద్ద అన్నదానాలు

కనిగిరి : కనిగిరి ప్రాంతంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. నియోజకవర్గంలో వేయికి పైగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. కనిగిరి పట్టణంలో 100 వినాయక విగ్రహాలు పైబడి నెలకొల్పారు. పలు గ్రామాల్లో పోటీలు పడి విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. పట్టణంలో సాయిబాబా గుడివీధిసెంటర్, నార్లపాటివారి వీధి, బొడ్డుచావిడి వీధి, జీపుసెంటర్, కూడిపూడిపల్లి వడ్డేర బజార్‌లో, ఎన్జీవో కాలనీ, శివనగర్ కాలనీ, కొత్తపేట, జవహర్‌లాల్ వీధి హనుమాన్ భజన సంఘం, పాతవూరు, బొడ్డచావడి వీధి, శంఖవరం, చింతలపాలెం, గార్లపేటరోడ్డు, మాచవరం వివిధ శివారు కాలనీల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ఆకర్షణగా నిలిచాయి. శనివారం వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని గుడిపాడు, తాళ్ళూరు, బొమ్మిరెడ్డిపల్లి, పొనుగోడు, బడుగులేరు, గానుగపెంట, యడవల్లి, గురువాజీపేట, దిరిశవంచ, వంగపాడు, చాకిరాల, లింగారెడ్డిపల్లి, గొల్లపల్లి తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.


ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ దిల్‌షాద్‌బేగం

పామూరు : మండలంలోని పలుచోట్ల వినాయక మండపాలను నిర్వాహకులు పెద్దసంఖ్యలో ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. సుమారు వందకు పైగా విగ్రహాలను నెలకొల్పగా, పట్టణంలో 25 చోట్ల విగ్రహాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని అంకాలమ్మవీధి, కందుకూరురోడ్డు, నెల్లూరు బస్టాండ్, రవి కళామందిర్ సెంటర్, ఎన్జీవో కాలనీ, పీర్లచావిడి సెంటర్, ఆకులవీధి, తూర్పువీధి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున విగ్రహాలు ఏర్పాటు చేశారు. కాగా ఆదివారం పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

కనిగిరి టౌన్ : పట్టణంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. అకాల వర్షం కారణంగా విగ్రహాల పూజా కార్యక్రమాల ప్రారంభం చాలా ఆలస్యంగా నిర్వహించారు. దీంతో భక్తులు, నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతేకాకుండా విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు పురోహితులు తక్కువ సంఖ్యలో ఉండటంతో నిర్వాహకులు వారి కోసం పడిగాపులు కాసారు. ఉత్సాహంగా ప్రారంభమైన వినాయకచవితి వర్షం కారణంగా నిర్వాహకులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ శనివారం ప్రతి మండపం వద్ద పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాకాలనీలో పోలిచర్ల రహీం, రషీద్‌లు ఏర్పాటు చేసిన వేరువేరు విగ్రహాల వద్ద పోటీ నెలకొంది. దీంతో రహీం ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద శనివారం మహిళలను ఉత్సాహ పరిచేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు కౌన్సిలర్ పోలిచర్ల దిల్‌షాద్‌బేగం బహుమతులు అందజేశారు. రషీద్ ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్, ప్రముఖ న్యాయవాది షేక్ అబ్దుల్‌గఫార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తపేటలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద శుక్రవారం అత్యంత వైభవంగా పాటకచేరి, సంప్రదాయ నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. కూచిపూడి, కథక్, జానపదం, భరతనాట్యంతో చిన్నారులు ఆహుతులను అలరించారు. మాజీమంత్రి ముక్కు కాశిరెడ్డి నృత్యప్రదర్శనలు చేసిన చిన్నారులను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మడతల కస్తూరిరెడ్డి, పులి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. గునుపూటివారివీధిలో, బొడ్డుచావిడి వద్ద, పాతకూచిపూడిపల్లిలో, సాయిబాబా సినిమాహాల్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్‌మండపాల వద్ద ఉట్టికొట్టే కార్యక్రమాలు, చిన్నారులతో నృత్యకార్యక్రమాలు నిర్వహించారు.


కనిగిరిలో విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


పామూరులో పూజలు అందుకుంటున్న గణనాథుడు

పీసీపల్లి : మండలంలోని గ్రామగ్రామన విగ్రహాలను నెలకొల్పారు. మండలపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దాదాపు మండలంలో 50కుపైగా విగ్రహాలను ఏర్పాటుచేశారు.

వెలిగండ్ల : మండలంలోని వివిధ గ్రామాల్లో 37 విగ్రహాలను వినాయక చవితి సందర్భంగా మండపాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వెలిగండ్ల, మొగళ్ళూరు, కంకణంపాడు, నాగిరెడ్డిపల్లి, గుడిపాటిపల్లి, వెదుళ్ళచెరువు, మరపగుంట్ల, కోటాలపల్లి, తమ్మినేనిపల్లి, పూలికుంట్ల, రాళ్ళపల్లి, హుస్సేన్‌పురం తదితర గ్రామాల్లో నిర్వాహకులు వినాయక విగ్రహాలు ఏ ర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చౌడయ్య నిర్వాహకులకు సూచనలు ఇస్తూ కులమతాలకు అతీతంగా నిమజ్జనం, ఊరేగింపు నిర్వహించుకోవాలన్నారు. గొడవలకు దిగితే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ లైన్లకు అంతరాయం కల్గకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా, గులాములు చల్లే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


సాయిబాబా దేవస్థానంలో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మాజీ మంత్రి కాశిరెడ్డి

హనుమంతునిపాడు : మండలంలో వినాయక చవితి వేడుకలు పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. హనుమంతునిపాడు, వేములపాడు, కోటతిప్పల హరిదాసుల కాలనీ, తిమ్మారెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లి, రషీద్‌పురం, దాసరిపల్లి, మహమ్మదాపురం, నందనవనం, లింగంగుట్ల, గొల్లపల్లి, వాలిచర్ల, హాజిపురం, ముప్పళ్ళపాడు,కూటగుండ్ల, రామాయిపల్లి,సీతారామపురం తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

ఇంకొల్లు : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని విద్యాశాఖాధికారి కేజే జయరాజు అన్నారు. మండలంలోని గంగవరం గ్రామశివారు తాటిపర్తివారిపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావుకు సూచించారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు.



ఇంకొల్లులోని ఓ తయారీ కేంద్రంలో నిలిచిపోయిన విగ్రహాలు

ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు తగ్గిన గిరాకీ

నిలిచిన విగ్రహాలు..

ఇంకొల్లు : పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో కొంత చైతన్యం పెరగడంతో వినాయకచవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలకు కొంచెం గిరాకీ తగ్గింది. ఈ సారి ప్రజలు ఎక్కువగా మట్టితో తయారు చేసిన విగ్రహాల వైపు భక్తులు మొగ్గుచూపారు. రంగురంగుల, భారీ గణపతి విగ్రహాలను హాట్‌కేక్‌ల్లా అమ్ముకొని చేతులు తులుపుకొనే తయారీదారులు ఈ సారి విగ్రహాలు మిగిలిపోవడంతో డీలా పడ్డారు. ఎవరు వచ్చి కొనుగోలు చేస్తారో అని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది ఇంకొల్లులో రాజస్థాన్ వారు తయారు చేసిన విగ్రహాలు ఒక్కటి కూడా మిగలకుండా అమ్ముడు పోయేవి. ఈ ఏడాది సుమారు 150 వినాయక విగ్రహాలు వివిధ రూపాల్లో అందంగా తయారీ చేయగా అందులో 15 విగ్రహాలకు పైగా అమ్ముడుపోకుండా ఉండిపోయాయి.

దండాలయ్యా..ఉండ్రాళ్లయ్యా..

ఘనంగా వినాయకచవితి వేడుకలు

పర్చూరు: వినాయక చవితి వేడుకలను మండలంలో భక్తులు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. జోరు వర్షంలో కూడా పత్రి కొనుగోలు



పర్చూరు తూర్పువారి వీధిలో ఏర్పాటు చేసిన నాట్యగణపతి

చేసి వినాయకుడి విగ్రహాల వద్దకు చేర్చి పూజాకార్యక్రమాలు చేపట్టారు. పర్చూరులోని తూర్పువారి వీధిలో నాట్యగణపతి ఆకారంలో ఉన్న విగ్రహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. తూర్పువారి వీధిలోని చౌదరి యూత్ ప్రతినిధులు ఆధ్వర్యంలోనూ, మధ్యబజారులో కాపుయువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద భక్తులు విశేషంగా తరలి వచ్చి పూజల్లో పాల్గొన్నారు. అడుసుమల్లి, చెరుకూరు, వీరన్నపాలెం, పోతుకట్ల, కొమర్నేనివారిపాలెం, కొల్లావారిపాలెం, తిమ్మరాజుపాలెం, ఉప్పుటూరు, నాగులపాలెం, నూతలపాడు, పెద్దవారిపాలెం తదితర గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన వేడుకలను భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు.

ప్రత్యేక ఆకర్షణగా గణనాథులు

చినగంజాం : వినాయకచవితి పర్వదినాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాల్లో పోటాపోటీగా విగ్రహాలను ఏర్పాటు చేసి మండపాలను రకరకాల రంగు రంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించి పూజలు చేశారు. ప్రత్యేక మండపాల్లో కొలువుదీరిన లంభోదరునికి ప్రజలు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లోని విగ్రహాలను శనివారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.

వాడవాడలా వేడుకలు

యద్దనపూడి : వినాయకచవితి సందర్భంగా శుక్రవారం వాడవాడలా వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్షాన్నిసైతం లెక్కచేయకుండా వర్షంలోనే పత్రి, పూజసామాగ్రి తెచ్చి చవితిని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటిలోను మట్టి వినాయకుడితో పూజలు నిర్వహించారు.

కనులపండువగా చవితి

ఇంకొల్లు: మండలంలో శుక్ర, శనివారాల్లో వినాయకచవితి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. బాలభక్త సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేశారు.



కడవకుదురు గ్రామంలో గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

స్థానిక ఆంజనేయస్వామి గుడిలో ,పెద్ద చెరువు,నాగుల చెరువు కట్టలపై చవితి ఉత్సవాలు ఆకర్షణీయంగా నిలిచాయి. భీమవరం, గంగవరం,పావులూరు,కొణికి,ఇడుపులపాడు,దుద్దుకూరు గ్రామాల్లో చవితి ఉత్సవాల్లో యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

మార్టూరు: వినాయక చవితి పండుగను శుక్రవారం మండలంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మూడేళ్ల నుంచి వినాయకుని నిమజ్జనానికి నీటి కొరత ఉండేది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరడంతో శనివారం చాలా మంది యువకులు సమీపంలోని వాగుల్లో, చెక్ డ్యామ్‌లలో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామకోటేశ్వరావు మృతి

ఎమ్మెల్యే ఏలూరి, మాజీ మంత్రి దగ్గుబాటి సంతాపం

పర్చూరు(అడుసుమల్లి): డీసీఎంఎస్ మాజీ చైర్మన్ అరె రామకోటేశ్వరరావు(68) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసి పార్టీ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారు. దశాబ్దకాలం మం డల పార్టీ అధ్యక్షుడిగా, అడుసుమల్లి సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన రామకోటేశ్వరావు ఏడాదికి పైగా ఇన్‌చార్జి చైర్మన్‌గా భాధ్యతలు నిర్వహించి, రైతులకు విశేష సేవలందించారు. మృతదేహాన్ని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరావు, పర్చూ రు ఏఎంసీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్యచౌదరి, పంగులూ రు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కర్రి సుబ్బారావు, స్థానిక నాయకులు కారుమంచి పాపారావు, కృష్ణ, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, వేణుబాబు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.



రామకోటేశ్వరరావు భౌతికకాయం

పార్టీకి తీరని లోటు

ఎమ్మెల్యే ఏలూరి

టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తున్న ఆరె రామకోటేశ్వరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పర్చూరు శాసన సభ్యుడు ఏలూరి సాంబశివరావు అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణంపె అవగాహన

మార్టూరు: మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో శనివారం మరుగుదొడ్ల నిర్మాణంపై ఎంపీడీవో బి. శింగయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గ్రామానికి 280 మరుగుదొడ్లు మంజూరు అయ్యాయి. వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ముద్దన హనుమంతరావు, ఉపాధి ఏపీఎం రమేష్, అరోగ్య కార్యకర్తలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రసూల్, సాక్షర భారత్ కోఆర్డినేటర్ సీతారామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల తర్వాత జలకళ

నిండిన చెక్ డ్యామ్‌లు

రైతులలో ఆనందం

మార్టూరు: మూడేళ్ల తర్వాత మార్టూరు వాగు నీటితో కళకళలాడుతోంది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఎగువ నుంచి మార్టూరు వాగుకు వర్షపు నీరు వచ్చి చేరింది. ఎవాగులో దాదాపుగా 8 అడుగుల దాకా నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాట్లు పడే అవకాశం

ప్రస్తుతం కురిసిన వర్షాలు రైతులకు మేలు చేకూర్చాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. వర్షాల వల్ల పత్తి, జూట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు అంటున్నారు. జొన్నతాళి, ఇసుకదర్శి, వలపర్ల, కోనంకి, కోలలపూడి, బొల్లాపల్లి, ద్రోణాదుల గ్రామాల రైతులు వరి నాట్లు వేయడానికి సిద్ధమవుతున్నారు.



మార్టూరులోని రాజుగారిపాలెం చెక్‌డ్యామ్ నిండి ప్రవహిస్తున్న వర్షపు నీరు

నిండిన చెక్ డ్యామ్‌లు

మార్టూరు వాగు, కోనంకి వాగు, రాజుగారిపాలెం వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్‌లు వాన నీటితో కళకళలాడుతున్నాయి. మార్టూరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్‌లు పూర్తిగా నీటితో నిండింది.

సంపత్‌నగర్‌లో నిలబడిన నీళ్లు

సంపత్‌నగర్‌లో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు నీరు నిలిచిపోయింది. దీంతో నాగరాజుపల్లి సెంటర్ సమీపంలోని పంచాయతీ రాజ్ అతిథిగృహం వద్దకు భారీగా వర్షపు నీరు చేరింది. ఎక్స్‌కవేటర్‌తో నాగరాజుపల్లి సెంటర్‌లో సైడ్ కాల్వలు తవ్వించడంతో వర్షపు నీరు బయటకు పోయింది.

ఇంకొల్లులో భారీ వర్షం

పొంగిన వాగులు.....పొలాలన్నీ జలమయం ..



ఇంకొల్లు ప్రాంతంలో పత్తి చేలల్లో నిలిచిన నీరు

ఇంకొల్లు: ఇంకొల్లు మండలంలో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ భారీ వర్షం కురిసింది. సుమారు ఐదారు గంటల పాటు తెరపి లేకుండా కురిసిన వర్షంతో ఇంకొల్లు వడ్డికాలనీలో కొన్ని ఇళ్లలోకి వర్షపు నీరు చేరుకుంది. సాయంత్రం వరకు ఆ కాలనీవాసులకు ఇబ్బందులు తప్పలేదు. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పంట పొలాలు వర్షపు నీటితో నిండిపోయాయి. వాగులు పొంగి ప్రవహించాయి. ఆలేరు, కొణికి వాగు, నాగండ్లకు ఇరువైపుల ఉన్న వాగుల చప్టాల మీదుగా పొంగి ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి .

రైతుల్లో ఆనందం నిలిపిన వర్షం

యద్దనపూడి : శుక్రవారం కురిసిన భారీ వర్షం రైతుల్లో ఆనందాన్ని నింపింది. పత్తి పంట వేసి నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి ఈ వర్షం ఎంతో మేలు చేసింది. తాగునీటి సమస్య కూడా ఈ వర్షంతో తీరినట్లయింది.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

రొటేరియన్ కోటా శ్రీనివాసరావు

పర్చూరు: క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని రొటేరియన్ కోటా శ్రీనివాసరావు అన్నారు. పర్చూరులోని ప్రగతి పాఠశాలలో విద్యార్థులకు రూ.10వేల విలువ చేసే ఆట వస్తువులను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షుడు పోలిశెట్టి చంద్రశేఖరావు, కార్యదర్శి పాబోలు వెంకటేశ్వర్లు, రావి సత్యనారాయణ, పంబి సదానందరెడ్డి, మువ్వల సుబ్రహ్మణ్యం, పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ బిరుదు నాగేశ్వరావు పాల్గొన్నారు.

రేపు కూరగాయల మార్కెట్‌కు సెలవు

మార్టూరు:వినాయక నిమజ్జనం సందర్భంగా సోమవారం మార్టూరు పచ్చిమిర్చి కూర గాయల మార్కెట్‌కు సెలవు ప్రకటించామని, రైతులు కూరగాయలను మార్కెట్‌కు తీసుకు రావద్దని విఘ్నేశ్వర కూరగాయల వర్తక సంఘం అధ్యక్షుడు దివ్వె సుబ్బారావు శనివారం తెలిపారు.

బైకు నుంచి జారి పడి వ్యక్తికి గాయాలు

మండలంలోని వలపర్ల గ్రామంలో శనివారం షేక్ బుడే అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై నుంచి జారి కింద పడటంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఉపాధ్యాయులకు సత్కారం

ఇంకొల్లు: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8 సం వత్సరాల పాటు విధులు నిర్వర్తించి బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులను శనివారం సత్కరించారు. కె. అంకినీడు,కె.భాస్కర్‌రావు,యు.చెంచయ్య,ఎన్.వెంకటసుబ్బయ్య,బి.విఠలేశ్వరావు,కె.సునీల్‌కుమార్, పి.బాబు,కాలేషా,కె.శ్రీనివాసరావులను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు సన్మానించారు.

11 మంది జూదరుల అరెస్టు

సంతనూతలపాడు : మండలంలోని రెండు చోట్ల పేకాట శిబిరాలపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. 11 మంది జూదరులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 7,930 స్వాధీనం చేసుకున్నారు. ఎండ్లూరు సమీపంలో ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ. 2830, బి. మాచవరంలో ఆరుగురి వద్ద రూ. 5100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు. వారిని కోర్టుకు హాజరు పర్చినట్లు చెప్పారు.

విజృంభించిన విష జ్వరాలు

మంచంపట్టిన బండ్లమూడి దళితవాడ

ఇంటికో జ్వర పీడితుడు

పలువురుకి డెంగ్యూ, గున్యా లక్షణాలు

గ్రామంలో పీహెచ్‌సీ ఉన్నా ఫలితం శూన్యం

మరో చోట క్యాంపులో వైద్యుడు

వేధిస్తోన్న మందుల కొరత

పట్టించుకోని అధికారులు

చీమకుర్తి : మండలంలోని బండ్లమూడి దళితవాడలో విష జ్వరాలు విజృంభించాయి. కుటుంబాలకు కుటుంబాలే మంచం పట్టాయి. కాలనీలోని ప్రతి ఇంట్లోనూ జ్వర పీడితుడు కన్పిస్తున్నాడు. వీరిలో కొందరికి డెంగ్యూ, గున్యా లక్షణాలు కన్పిస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్యం పడకేసింది. పక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ ఫలితం శూన్యమైంది. దీంతో జ్వరపీడితులకు ప్రైవేటు వైద్యమే దిక్కయింది.

బండ్లమూడి దళితవాడలో సుమారు 150 కుటుంబాలు ఉన్నాయి. వారం క్రితం ఇక్కడ కొందరికి విష జ్వరాలు వ్యాపించాయి. సకాలంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించకపోవడంతో జ్వర పీడితుల సంఖ్య ప్రస్తుతం వందకు చేరింది. వీరిలో ఎక్కువ మంది జ్వరంతోపాటు ఒళ్లు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. బండ్లమూడిలో పీహెచ్‌సీ ఉన్నప్పటికీ అక్కడి వైద్యుడిని ఇతర చోట్ల విధులకు నియమించారు. ఆయన వైద్య శాలకు చుట్టపుచూపుగా వచ్చి వెళ్తున్నారు. జ్వరాలకు సంబంధించిన మందులు కూడా అందుబాటులో లేవు. కనీసం రక్త పరీక్ష నిర్వహించే పరికరాలు కూడా కరువయ్యాయి. దీంతో జ్వరపీడితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. గ్రామానికి చెందిన కోటేష్, శ్యాంసన్‌బాబు, ఆదాము, జొన్నలగడ్డ కోటేష్, కోటయ్య, మూగయ్య, సౌందర్య, సుబ్బులతో పాటు పలువురు చీమకుర్తిలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందుతున్నారు. వీరిలో పలువురికి డెంగ్యూ లక్షణాలు ఉండంతో రక్త పరీక్షలు నిర్వహించారు. ఫలితాలు ఇంకా రాలేదు. అనేక మంది ఆర్‌ఎంపీలు, ఇతర వైద్యశాలలో చికిత్స చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతోపాటు, పారిశుధ్య పనులు చేపట్టాలని దళితవాడ ప్రజలు కోరుతున్నారు.



చీమకుర్తిలోని ఓ వైద్యశాల వద్ద ఉన్న బండ్లమూడి దళితవాడకు చెందిన జ్వరపీడితులు



వెంటనే వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. దళిత వాడలో 100మందికిపైగా మంచం పట్టారు. ఇక్కడ పీహెచ్‌సీ ఉన్నప్పటికీ వైద్యుడు, మందులు లేకపోవడంతో జ్వర పీడితులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి.

- శ్రీనివాసరావు, బండ్లమూడి

లింగంగుంట, పెదకొత్తపల్లిలో నేడు ఉచిత వైద్య శిబిరాలు

మద్దిపాడురూరల్ : ఒంగోలులోని నల్లూరి నర్సింగ్ హోం ఆధ్వర్యంలో ఆదివారం లింగంగుంట, పెద్దకొత్తపల్లిల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పీఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. డాక్టర్ రామారావు నేతృత్వంలో వైద్య బృందం రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా వెంకాయమ్మ జన్మదిన వేడుకలు

చీమకుర్తి : మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలను శనివారం ఎస్‌కేఆర్ బధిరుల పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దాసరి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు కిష్టిపాటి శేఖర్‌రెడ్డిలు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భీమని రమేష్, మెగిలిశెట్టి వెంకటేశ్వర్లు, పేరం శ్రీనివాసరావు, పులి శ్రీను, ఉల్లి మల్లిఖార్జున, కోటా రాములు, భీమని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దళిత మోర్చ ఈసీ మెంబర్‌గా బత్తుల

సంతనూతలపాడు : భారతీయ జనతాపార్టీ దళిత మోర్చ కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా బత్తుల ఆనంద్ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు దారా సాంబయ్య ఉత్తర్వులు ఇచ్చారు. ఆనంద్ కుమార్‌ను పలువురు బీజీపీ నాయకులు అభినందించారు.

యువకుడి అదృశ్యం

మద్దిపాడు : మండలంలోని కొలచనకోట బీసీ కాలనీకి చెందిన ఈమని సురేంద్ర శుక్రవారం సాయంత్రం నుంచి ఆదృశ్యమయ్యాడు. తల్లిదండ్రులు గాలించినా అతని అచూకూ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూగవాడైన సురేంద్ర తాము ఇంట్లో లేని సమయంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

చీమకుర్తి : వినాయక చవితిని మండల ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా గణనాథుని విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. గతానికి భిన్నంగా ఈసారి మట్టి విగ్రహాల కొనుగోలుకు భక్తులు ఎక్కువ ఆసక్తి చూపారు. వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి లక్ష్మీపద్మావతి పాల్గొని పూజలు చేశారు. వాసవీ గ్రానైట్స్‌లో జరిగిన పూజల్లో మంత్రి శిద్దా, రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షుడు శిద్దా సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు, శిద్దా సుధాకర్, ఆర్యవైశ, వాసవీ మహిళలు పాల్గొన్నారు. వాసవీ యూత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి, శివుడులను సైకత రూపంలో ఏర్పాటు చేశారు.



ఘడియపూడి కాలనీలో విగ్రహం వద్ద భక్తులు

పట్టణంలోని తూర్పుబజార్, కంచుకోట బజారు, ఇసుకవాగు సెంటర్, గాంధీనగర్, రెడ్డిబజార్ తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రచ్చమిట్ట సెంటర్‌లోని సాయిబాబా మందిరంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి విశేష పూజలు చేశారు. ఎంఎన్‌ఆర్, క్రిష్ణప్రియ రెసిడెన్సీలో జరిగిన వేడుకల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఫ్రెండ్స్ యూత్, రెడ్‌డ్రాప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మటి విగ్రహాలను పంపిణీ చేశారు. జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి. జవహర్, చలువాది రమేష్, ఆర్‌డీఎఫ్ అధ్యక్షుడు ఇస్తర్ల శంకర్, అనిల్, రవితేజ , వెంకటేశ్వర్లు, వినయ్, శివ, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీ పాడు మండలంలో..

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. ఉప్పుగుండూరులో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పార్కులో ఉన్న వినాయక ఆలయంలో శనివారం హోమం నిర్వహించారు. డెకరేషన్, లైటింగ్ ఆసోసియేషన్ ఉత్తరపు బజారుకు చెందిన రెండు విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.

మద్దిపాడులో..

మద్దిపాడు/మద్దిపాడు రూరల్ : మద్దిపాడులోని వేంకటేశ్వరస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు పూజలు నిర్వహించారు. ఘడియపూడి కాలనీలో మండపం వద్ద గ్రామస్థులంతా చేరి వినాయకుడి సేవలో తరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ ఫోర్స్ కమిటీ సభ్యులు కనపర్తి సునీల్, అప్పల రమేష్, కురిచేటి పవన్, బొల్లా భరత్, కిట్టు, అప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. గుండ్లాపల్లిలో సర్పంచి వీరగంధం రఘురామయ్య ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రులు ప్రారంభించారు. మల్లవరంలో మార్నేని హరిబాబు ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. లింగంగుంట, పెదకొత్తపల్లి, ఇనమనమెళ్లూరు, దొడ్డవరం, వెల్లంపల్లి, బూరేపల్లి, రాచవారిపాలెం, అన్నంగిల్లో నవరాత్రులు ప్రారంభమయ్యాయి.



వాసవీ గ్రానైట్స్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద మంత్రి శిద్దా

గుండ్లకమ్మ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు

0.76 టీఎంసీలకు చేరిన నీటి మట్టం

మద్దిపాడురూరల్ : మండలంలోని గుండ్లకమ్మ రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు చేరుతోంది. రెండు రోజులుగా వినుకొండ, అద్దంకితో పాటు ఎగువ మండలాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఇన్‌ఫ్లో మొదలైనట్లు ప్రాజెక్టు ఏఈ కిరణ్ తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి భారీగా వరద నీరు వచ్చి చేరగా, శనివారం సాయంత్రానికి అది కొంత తగ్గుముఖం పట్టింది. శనివారం ఉదయం ప్రాజెక్టులోకి 5800 క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో మధ్యాహ్నానికి 4900 క్యూసెక్కులు, సాయంత్రానికి 3300 క్యూసెక్కులుగా నమోదైంది. నిన్నటి వరకు రిజర్వాయర్‌లో 0.5 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం 0.76 టీఎంసీలకు చేరింది. గత రెండేళ్లుగా ఇంత ఇన్‌ఫ్లో లేదని, ఇదే స్థాయిలో కొనసాగితే ప్రాజెక్టు త్వరలో నిండుతుందని అధికారులు, సిబ్బంది అంటున్నారు.



గుండ్లకమ్మలో చేరిన నీరు

నేడు ఇళ్లస్థలాల సాధన కమిటీ సదస్సు

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు నగరంలో ఇళ్ల స్థలాలు, పట్టాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక సుందరయ్య భవన్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ కన్వీనర్ జి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి స్థలాలతో పాటు రెండు, మూడు విడతలలో ఇందిరమ్మ పథకం కింద ఇచ్చిన పట్టాలపై ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందని తెలిపారు.

నేడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఒంగోలు కలెక్టరేట్ : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఎంఎస్ కల్యాణ మండపంలో జరుగుతాయని జన సేన సేవా దళ్ జిల్లా సమన్వయ కమిటిసభ్యుడు రావూరి బుజ్జి ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరంలో ఈ సేవా వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఆదివారం నుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు ఈ వేడుకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు నగరంలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ ఒంగోలు నగర సమితి కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశరావు డిమాండ్ చేశారు. సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం 16వ డివిజన్‌లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ బత్తులవారి కుంటలను బాగు చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు ఎస్‌ఎస్ ట్యాంకులు ఉన్నా వాటిని పూర్తిస్థాయిలో నీటిని నింపని కారణంగానే నీటి కొరత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి లక్ష్మయ్య, సిద్దయ్య, శ్రీను, సుబ్బాయమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు తెలుగుభాషా దినోత్సవ సభ

ఒంగోలు కల్చరల్: తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28న ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో ముందస్తుగా ఉదయం పది గంటలకు ఒంగోలులోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవ సభ ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, బాషాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా


సత్యం --- అర్జున్‌రెడ్డి
రత్నమహల్---ఆనందోబ్రహ్మ
గోపి ---జయజానకి నాయక
సాయిసరోజ్ -- లై
తులసీరాం --- ఫిదా
జయరాం ---నక్షత్రం
గోరంట్ల సినిమాస్ స్క్రీన్సలలో----
గౌతమ్‌నంద, ఆన్‌బెలి, నేనే రాజు
నేనేమంత్రి, ఆనందోబ్రహ్మ, అర్జున్‌రెడ్డి

ఘనంగా వినాయక చవితి వేడుకలు

ఒంగోలు కలెక్టరేట్ : నగరంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీగిరి హిల్ టాప్ కాలనీలో ఆరో వార్షిక లక్ష్మీగణపతి మహోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గణేశుని విగ్రహం అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు బహుకరించారు. ముఖ్యఅతిథి గా చీఫ్ ఇంజనీర్ వి.వీర్రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాసర్ మస్తాన్‌వలి, కృష్ణారెడ్డి, తోట శ్రీనివాస్, బి.కృష్ణ కిషోర్ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పి.సుదర్శనపాణి, పి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ కార్యాలయంలో దామచర్ల పూజలు


సీతారాంపురంలో...


నెల్లూరు బస్టాండ్ దగ్గర...


రంగుతోటలో మట్టి విగ్రహాలతో గణపతి...


కుమ్మరి వీధిలో...


ఇందిరమ్మ కాలనీలో...

శ్రీనివాస కాలనీలో..

కర్నూలు రోడ్డులోని శ్రీనివాస కాలనీలో ఎస్‌వీఎల్ రైస్ స్టోర్స్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టోర్స్ చైర్మన్ బెజవాడ పూర్ణచంద్రరావు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుప్తాస్ టెంపుల్ వ్యూలో..

లాయర్ పేటలోని గుప్తాస్ టెంపుల్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు పమిడి వెంకట్రావు, కార్యదర్శి చలువాది హనుమంతరావు, జడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు వేమూరి సూర్యనారాయణ, బియ్యపు శ్రీనివాసులు, పిచ్చయ్య, వెల్లంపల్లి శ్రీనివాసులు, రమణయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ కాలనీలో..

దత్తాత్రేయ కాలనీలో ఓబీసీ మోర్చా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినాయక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.పవన్‌రాజ్, కొమ్ము శ్రీనివాసరావు, కొమ్ము యశ్వంత్, గుడి నిర్వాహకులు కె.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో...

ఒంగోలు కార్పొరేషన్ : టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, దాయినేని ధర్మ, కొల్లిపల్లి సురేష్, దాసరి వెంటకేశ్వర్లు, పలువురు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో...

ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో విఘ్నేశ్వర స్వామి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మట్టి విగ్రహం అందరినీ ఆకర్షించింది. కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ పాల్గొని పూజలు చేశారు.

ఒంగోలు రూరల్‌లో...

మండలంలోని గ్రామ పంచాయతీలు, నగర విలీన గ్రామాలలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. కొప్పోలులో పాలకేంద్రం అధ్యక్షుడు కాట్రగడ్డ నాగేశ్వరరావు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలను చేపట్టారు.

గణేష్ పూజలో పాల్గొన్న అదనపు ఎస్పీ

ఒంగోలు క్రైం : సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేష్ పూజలో అదనపు ఎస్పీ ఉదయరాణి తన కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు.


మండువవారిపాలెంలో ఏర్పాటు చేసిన విగ్రహం

ఎస్‌ఎస్ ట్యాంకుల వద్ద బోర్లు ఏర్పాటు

ఒంగోలు కార్పొరేషన్ : నగరంలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు నగరపాలక సంస్థ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. మామిడిపాలెంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద నూతనంగా రెండు బోర్లను ఏర్పాటు చేసింది. కాగా ఇప్పటికే నగర పరిధిలోని పలు బావులను వినియోగంలోకి తీసుకువచ్చిన అధికారులు, తాజాగా వేసిన బోర్ల ద్వారా నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంది. ఈ బోర్ల ద్వారా వచ్చే నీటిని ట్యాంకర్ల ద్వారా నగర ప్రజలకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు కమిషనరు ఎస్.వెంకటకృష్ణ, ఎంఈ డి.సుందరరామిరెడ్డి తెలిపారు.


ఎస్‌ఎస్ ట్యాంకు వద్ద వేస్తున్న బోర్లు

దోపిడీ దొంగ పరార్

ఒంగోలు క్రైం : పోలీసుల అదుపులో ఉన్న దోపిడీ దొంగ పరారయ్యాడు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. అనూక్ అనే పేరుమోసిన దోపిడీ దొంగ ఇటీవల వేటపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో దారిన వెళ్లేవారిని కొట్టి దోపిడీకి పాల్పడ్డాడు. అతనిపై అక్కడ కేసు నమోదైంది. గతంలో కూడా గిద్దలూరు పోలీసులకు అనూక్ దొరికినట్లే దొరికి ఇదేవిధంగా పరారయ్యాడు. అంత నేర చరిత్ర కలిగిన దొంగకు సీసీఎస్ పోలీసులు ప్రత్యేకమైన గార్డును కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దొంగ చాకచక్యంగా సీసీఎస్ పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

వైసీపీ నేతల ధ్వజం

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని వైసీపీ నాయకులు ఆరోపించారు. వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నగర కమిటీ అధ్యక్షుడు సింగరాజు వెంకట్రావు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వైసీపీ నాయకుడు చెరుకూరి నారాయణరెడ్డిని దారుణంగా హత్య చేసినా ఇంతవరకు నిందితులను పట్టుకోకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆరోపించారు. ఇటీవల జరిగిన నంద్యాల ఉపఎన్నికల్లో అధికార పార్టీ నేతలంతా అక్కడే ఉన్నా ఓటమి భయంతో వైసీపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు .అందులో భాగంగానే రౌడీషీటర్ మధు వైసీపీ నేత శిల్పా చక్రపాణిరెడ్డిపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. నంద్యాల పట్టణంలో కత్తి పట్టుకుని వీరంగం చేసినా ఇంతవరకు ఆ రౌడీషీటర్‌ను అరెస్టు చేయకపోవడం దారుణంగా ఉందన్నారు. ఈ సమావేశంలో వైసీపీ బీసీ విభాగం అధ్యక్షుడు కటారి శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జెజ్జర ఆనందరావు, వైసీపీ సేవాదళ్ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, వైసీపీ నాయకులు బడుగు ఇందిర, రమణమ్మ, వల్లెపు మురళి, చాంద్‌బాష, మీరావలి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బి.పి.మండల్‌కు ఘన నివాళి

ఒంగోలు కలెక్టరేట్ : బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో స్థానిక బీసీ ఆరామక్షేత్రంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి బి.పి. మండల్‌కు ఘన నివాళులర్పించారు. బీసీ జేఏసీ కన్వీనర్ మిరియం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. పదవీ కోల్పోయినా మొక్కవోని దీక్ష పూని స్వాతంత్ర్య పోరాటమైన జయప్రకాష్ నారాయణ నడిపిన సంపూర్ణ విప్లవంలో పాల్గొని మండల్ కమీషన్ ద్వారా బీసీల అభివృద్ధికి పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపోతు ఏడుకొండలు, మిరియం అంజిబాబు, పిన్నిక శ్రీనివాస్, మద్దులూరి శ్రీనివాసులు, కె.ఈశ్వరయ్య, పిన్నిక దొర, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిక్షణకు మొక్కలు నాటాలి

కొత్తపట్నం(ఒంగోలు నగరం): పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలను విస్తృతంగా నాటాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి దయానందం అన్నారు. కొత్తపట్నంలోని అటవీశాఖ నర్సరీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, అటవీశాఖ అధికారి ఆర్.హనుమంతరావు, తదితరులు పాల్గోన్నారు.

క్విస్ పార్మసీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

ఒంగోలు విద్య : క్విస్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న సిహెచ్.ప్రసాదరావుకు కాకినాడ జేఎన్‌టీయూ డాక్టర్ డిగ్రీని ప్రదానం చేసింది. నిర్మల కాలేజి ఆఫ్ ఫార్మసీ ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్.కె. అబ్దుల్ రహమాన్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ మార్గదర్శకత్వంలో "సింథసిస్ బయోలజికల్ అండ్ కంప్యూటేషనల్ ఎవల్యూషన్ న్యూ చాల్ కోన్స్ బెంజోతియోజిప్ ఇండోల్ క్యాన్సర్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఈ పరిశోధనా గ్రంథాన్ని విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్‌కు ఎంపిక చేశారు. శనివారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో డాక్టరేట్ సాధించిన ప్రసాదరావును క్విస్‌విద్యా సంస్థల అధ్యక్షుడు నిడమానూరి నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నిడమానూరి సూర్యకళ్యాణ చక్రవర్తి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దక్షిణామూర్తి తదితరులు అభినందించారు.